
4th ANNIVERSARY
సూర్య జాతీయ తెలుగు దినపత్రిక తెలుగు

# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు



వీరరాఘవ రెడ్డి రిమాండ్ రిపోర్ట్‌లో కీలక అంశాలు..

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | బుధవారం 12 ఫిబ్రవరి, 2025 | సంపుటి : 04 / సంచిక : 11/ పేజీలు : 8 / వెల : రూ.5/-



## ఏఐతో జాగ్రత్త..!!

ఉద్యోగాలు పోతాయనడం సరికాదు


- కృత్రిమ మేధ (ఏఐ) విషయంలో దేశాలన్నీ ఐక్యంగా ముందుకెళ్లాలి
- ఏఐ పరిజ్ఞానంతో వచ్చే మార్పుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి
- పలు దేశాల అధినేతలు, టెక్ రంగ నిపుణులను ఉద్దేశించి ప్రసంగం
- ఏఐ వల్ల మనం చేసే అన్ని పనుల్లో మార్పులు వస్తాయి
- సాంకేతికత వల్ల ఉద్యోగాలు పోతాయనేది సరికాదు
- ఉద్యోగాల్లో నైపుణ్యం పెంచుకునే వారికే ఉన్నతావకాశాలు
- డిజిటల్ మార్కెట్, వాణిజ్యం దిశగా భారత్ ముందకెళ్తోంది
- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

2 లో

**పారిస్:** కృత్రిమ మేధ (ఏఐ) విషయంలో దేశాలన్నీ ఐక్యంగా ముందుకెళ్లాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఏఐ పరిజ్ఞానంతో వచ్చే మార్పుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ప్రస్తుతం ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ఆయన.. పారిస్ వేదికగా జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీకి సమావేశానికి సహ అధ్యక్షుడిగా వ్యవహరించారు. పలు దేశాల అధినేతలు, టెక్ రంగ నిపుణులను ఉద్దేశించి ప్రసంగించారు. "ఏఐ వల్ల మనం చేసే అన్ని పనుల్లో మార్పులు వస్తాయి. సాంకేతికత వల్ల ఉద్యోగాలు

## ఎస్సీలను ఏ,బీ,సీ,డీలుగా...
## వర్గీకరించాలి





- ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలుపుతున్నాం
- సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేశారు
- రేవంత్‌రెడ్డి భాగస్వామ్యం అయ్యారు.. అందుకే వారికి ధన్యవాదాలు తెలిపాం
- జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికలో కొన్ని లోపాలున్నాయి
- ఎస్సీలను 1,2,3 గ్రూపులుగా కాకుండా ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించాలి
- నివేదికలో ఉన్న లోటుపాట్లను సరిచేస్తారని ఆశిస్తున్నాం : మందకృష్ణ మాదిగ

2 లో

## తప్పుడు ప్రచారంతో గిరిజనులు...
# ఆందోళన చెందవద్దు..!!



గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడమంటే భారతీయ సంస్కృతిని కాపాడటమే..

- గిరిజనుల జీవన ప్రమాణాల పెంపునకు నిరంతరం కృషి చేస్తాం
- గిరిజన ప్రాంతాల్లో 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశం లేదని స్పష్టం
- గిరిజనుల విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు నిరంతరం పనిచేస్తున్నాం
- వారి సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాం
- అరకు కాఫీ సహా ఇతర గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపుకు కృషి చేస్తున్నాం
- ఉమ్మడి రాష్ట్రంలో జీవో నంబర్ 3 తీసుకురావడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకే దక్కేలా కృషి చేశాం
- గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వులు రద్దయ్యాయి
- సమాజంలో అట్టడుగున ఉన్న మీ అభివృద్ధికి సదా కట్టుబడి ఉన్నాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**అమరావతి:** గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడమంటే భారతీయ సంస్కృతిని కాపాడటమే అని సీఎం చంద్రబాబు అన్నారు. గిరిజనుల జీవన ప్రమాణాల పెంపునకు నిరంతరం కృషి చేస్తామన్నారు. గిరిజన ప్రాంతాల్లో 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. వారి హక్కులను కాపాడతామన్నారు. పాడేరులో గిరిజనుల నిరసన నేపథ్యంలో 'ఎక్స్' వేదికగా సీఎం స్పందించారు. "గిరిజనుల విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు నిరంతరం పనిచేస్తున్నాం. వారి సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాం. అరకు కాఫీ సహా ఇతర గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో జీవో నంబర్ 3 తీసుకురావడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకే దక్కేలా కృషి చేశాం. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వులు రద్దయ్యాయి. దాని పునరుద్ధరణకు మేం కృషి చేస్తాం. గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై వారికే హక్కు ఉండాలనే ఆలోచనతో వచ్చిన 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం మాకు ఏమాత్రం లేదు. అలాంటి తప్పుడు ప్రచారాలు, అనవసరమైన అపోహలతో ఆందోళన చెందొద్దని గిరిజన సోదరులను కోరుతున్నా. సమాజంలో అట్టడుగున ఉన్న మీ అభివృద్ధికి సదా కట్టుబడి ఉన్నాం" అని చంద్రబాబు అన్నారు.

## ఘోర..'రోడ్డు'..'ప్రమాదం'..!!

మినీ బస్సును లారీ ఢీ.. కుంభమేళా నుంచి తిరిగొస్తూ.. 8 మంది హైదరాబాద్ వాసులు మృతి

ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతి..మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి

మృతులను హైదరాబాద్‌లోని నాచారం వాసులుగా గుర్తింపు..

- సిమెంట్ లోడ్‌తో వెళ్తోన్న లారీ హైవే పైకి రాంగ్ రూట్‌లో రావడంతో ప్రమాదం చోటుచేసుకుంది
- మినీ బస్సులో చిక్కుకున్న మరికొందరు యాత్రికులను స్థానికులు కాపాడారు..
- సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు
- ప్రమాద సమయంలో మినీ బస్సులో 14 మంది ఉన్నారు..క్షతగాత్రులను సిహోరా ఆసుపత్రికి తరలింపు
- రోడ్డు ప్రమాదంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం
- మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు
- గాయపడిన వ్యక్తి కుటుంబానికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశం

2 లో

**జబల్‌పూర్:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో కుంభమేళాకు వెళ్లిన కొందరు



తెలుగు యాత్రికులు తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును లారీ ఢీకొట్టింది. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జరిగిన ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. మృతులను హైదరాబాద్‌లోని నాచారం వాసులుగా గుర్తించారు. జబల్‌పూర్‌లోని సిహోరా సమీపంలో మంగళవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది.



## పీజీ మెడికల్ సీట్లలో
# స్థానిక కోటా..

సుప్రీంను ఆశ్రయించిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్:** పీజీ మెడికల్‌సీట్లలో స్థానికత కోటాపై తెలంగాణ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తెలంగాణ పిటిషన్‌పై పూర్తిస్థాయి విచారణకు అనుమతించింది. అదే సందర్భంలో పీజీ మెడికల్ సీట్లలో స్థానికత కోటా చెల్లదంటూ ఇటీవల జస్టిస్ సుధాంశు దులియా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం తీర్పును తెలంగాణ ప్రభుత్వం ప్రస్తావించింది. త్రిసభ్య ధర్మాసనం తీర్పును దృష్టిలో ఉంచుకొని తమ పిటిషన్‌ను విస్తృత దర్మాసనానికి బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలంటే ముందు తాము విచారణ చేపడాతమని జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఏప్రిల్ 4వ తేదీకి వాయిదా వేసింది. ఆర్టికల్ 371(డి) ప్రకారం ఏపీలో ఎంబీబీఎస్ చేసిన విద్యార్థులకు పిజీలో స్థానికత కోటాలో

..2వ పేజీలో

## ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం...
# ఇదే తొలిసారి..!!

సంపద సృష్టించి పేదలకు పంచాలి | సమర్థ నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యం

### పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం

- గత ఐదేళ్ల విధ్వంసంతో చాలా వెనుకబడిపోయాం
- నెమ్మదిగా ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకెళ్తున్నాం
- ఆరు నెలల పాలనలో 12.94 శాతం వృద్ధి రేటు కనపడింది
- ఫైళ్ల పరిశీలనలో వేగం పెంచాలి
- వచ్చిన సమస్యలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలి
- సమస్యలను పరిష్కరించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయి
- రేపటికి మన ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతోంది
- గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనను ప్రజలు అంగీకరించలేదు
- మనపై విశ్వాసం పెట్టుకుని భారీ మద్దతు ఇచ్చారు
- ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం
- పాలనా వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేశాం
- స్వర్ణాంధ్ర-2047 ద్వారా లక్ష్యాలను నిర్దేశించుకున్నాం
- 15 శాతం వృద్ధిరేటుతో మన ఆర్థిక వ్యవస్థ సుస్థిరం కావాలి
- వృద్ధిలో వ్యత్యాసం రావాలంటే కార్యదక్షత కావాలి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



**అమరావతి:** సంపద సృష్టించి పేదలకు పంచాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సమర్థ నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. "గత ఐదేళ్ల విధ్వంసంతో చాలా వెనుకబడిపోయాం. నెమ్మదిగా ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకెళ్తున్నాం. ఆరు నెలల పాలనలో 12.94 శాతం వృద్ధి రేటు కనపడింది. ఫైళ్ల పరిశీలనలో వేగం పెంచాలి. వచ్చిన సమస్యలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలి. సమస్యలను పరిష్కరించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయి. ఇదేదో కొంతమందిని ఎత్తిచూపడం కాదు.. వ్యవస్థ మెరుగుపడాలి. రేపటికి మన ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతోంది. గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనను ప్రజలు అంగీకరించలేదు. మనపై విశ్వాసం పెట్టుకుని భారీ మద్దతు ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడల్లా ఏదో ఒక సవాల్ ఉండేది. ఒకట్రెండు కాదు.. ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి. ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకే ప్రజలు అధికారమిచ్చారు. పాలనా వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేశాం. స్వర్ణాంధ్ర-2047 ద్వారా లక్ష్యాలను నిర్దేశించుకున్నాం. 15 శాతం వృద్ధిరేటుతో మన ఆర్థిక వ్యవస్థ సుస్థిరం కావాలి. అప్పులు కూడా తీర్చాల్సిన అవసరముంది. వనరులవే.. అధికారులూ వాళ్లే.. కానీ వృద్ధిలో వ్యత్యాసం రావాలంటే కార్యదక్షత కావాలి" అని చంద్రబాబు అన్నారు.

సూర్య

బుధవారం 12 ఫిబ్రవరి, 2025

# ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం..!!

## ఆ ఇళ్లు, ఇళ్ల స్థలాలపై ఎంక్వయిరీ..!

**కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వ హయాంలో కేటాయించిన ఇళ్లు, ఇళ్ల స్థలాలపై పునర్విచారణకు ఆదేశించింది. ఐదు రోజుల్లో సర్వే చేసి.. అనర్హులను గుర్తించాలని కలెక్టర్లకు ఆర్డర్స్ ఇవ్వడం ఆసక్తి రేపుతోంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి..**

గత వైసీపీ ప్రభుత్వంలో పేదల పేరుతో ఇచ్చిన ఇళ్లు, ఇళ్ల స్థలాలపై కూటమి సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. అందరికీ ఇళ్లు కార్యక్రమంలో కేటాయించిన ఇళ్లు, ఇళ్ల స్థలాల్లో అనర్హులను గుర్తించే పనిలో పడింది. దానిలో భాగంగా.. ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసింది. గత ప్రభుత్వ హయాంలో అందరికీ ఇళ్లపై పునర్విచారణకు ఆదేశాలు ఇచ్చింది. ఐదు రోజుల పాటు రెవెన్యూ శాఖతో సర్వే చేయించాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 15లోగా నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. ఇక.. అందరికీ ఇళ్ల కార్యక్రమంలో ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో ఎంతమంది ఇళ్లు కట్టుకున్నారనే విషయంపై సర్వే చేయనున్నారు అధికారులు. ఇచ్చిన స్థలాల్లో ఎంతమందికి పట్టాలున్నాయనేది



తేల్చనున్నారు. ప్రధానంగా అనర్హులను గుర్తించనున్నారు. సర్వేకు సంబంధించిన ఓ చెక్ లిస్ట్ ఫార్మాట్‌ను కూడా జిల్లాల కలెక్టర్లకు పంపింది. దాంతో.. ఆయా అంశాల వారీగా సర్వే చేయనున్నారు రెవిన్యూ శాఖ అధికారులు. గతంలో అనర్హులు ఇళ్ల పట్టాలు పొందారని, కొంతమంది ఇంట్లో ఇద్దరు, ముగ్గురికి కూడా ఇళ్ల పట్టాలు ఉన్నాయని పెద్దయెత్తున ఆరోపణలు వ్యక్తం అయ్యాయి. చాలా మంది పట్టాలు పొంది స్థలాల్ని ఇతరులకు అమ్మేశారని కూడా విమర్శలు ఉన్నాయి. దాంతో.. అప్పట్లో ఇచ్చిన ఇంటి స్థలాన్ని అమ్మినా, కొన్నా వెనక్కి తీసుకునే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఏపీ ప్రభుత్వం నిర్ణయంతో ఇళ్ల పట్టాలు పొందేందుకు తమకు అన్ని అర్హతలూ ఉన్నాయని లబ్ధిదారులు నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. లబ్ధిదారులు సరైన ఆధారాలు చూపించకపోతే ఇళ్ల పట్టాలు రద్దయ్యే అవకాశాలు ఉన్నాయి. మొత్తంగా గత ప్రభుత్వంలో కేటాయించిన ఇళ్ల స్థలాలపై అధికారులు ఇచ్చే సర్వే రిపోర్ట్ ఆధారంగా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుంది.

# ఘోర..'రోడ్డు'..'ప్రమాదం'..!!

**(మొదటిపేజి తరువాయి)** సిమెంట్ లోడ్‌తో వెళ్తోన్న లారీ హైవే పైకి రాంగ్ రూట్‌లో రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలి పారు. మినీ బస్సులో చిక్కుకున్న మరి కొందరు యాత్రికులను స్థానికులు కాపాడి బయటకు తీశారు. సమాచారం అందు కున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొ ని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో మినీ బస్సులో 14 మంది ఉన్నారు. క్షతగాత్రులను సిహోరా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి గురైన వాహనం నంబరు AP29 W 1525గా గుర్తించారు. మినీ బస్సు రిజిస్ట్రేషన్ ఆధారంగా ప్రమాదానికి గురైన వారు ఏపీ వాసులు అయి ఉంటారని తొలుత పోలీసులు భావించారు. తర్వాత మృతదేహాల వద్ద దొరికిన ఆధారాలతో మృతులను నాచారం వాసులుగా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. రోడ్డు ప్రమాదంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని.. గాయపడిన వ్యక్తి కుటుంబానికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# ఏఐతో జాగ్రత్త..!!

**(మొదటిపేజి తరువాయి)** పోతాయనేది సరికాదు. ఉద్యోగాల్లో నైపుణ్యం పెంచుకునే వారికే ఉన్నతావకాశాలుంటాయి. డిజిటల్ మార్కెట్, వాణిజ్యం దిశగా భారత్ ముందకెళ్తోంది" అని అన్నారు. "పాలించడం అంటే ప్రత్యర్థులను ఎదుర్కోవడం, ప్రమాదాలు రాకుండా చూసుకోవడం మాత్రమే కాదు. ఆవిష్కరణలు ప్రోత్సహించాలి. వాటిని ప్రపంచ ప్రయోజనాల కోసం అమలు చేయాలి" అని హితవు పలికారు. అలాగే సైబర్ సెక్యూరిటీ, డీప్‌ఫేక్స్, తప్పుడు సమాచారం గురించి ఈ సందర్భంగా ప్రస్తావించారు. సాంకేతికతను అందరికీ అందుబాటులో ఉంచేలా, ప్రజలు కేంద్రంగా అప్లికేషన్లు రూపొందించాలని పిలుపునిచ్చారు.

# ఎస్సీలను ఏ,బీ,సీ,డీలుగా వర్గీకరించాలి

**ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు**

**సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలుపుతున్నాం**

**సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేశారు**

**రేవంత్‌రెడ్డి భాగస్వామ్యం అయ్యారు.. అందుకే వారికి ధన్యవాదాలు తెలిపాం**

**జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికలో కొన్ని లోపాలున్నాయి**

**ఎస్సీలను 1,2,3 గ్రూపులుగా కాకుండా ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించాలి**

**నివేదికలో ఉన్న లోటుపాట్లను సరిచేస్తారని ఆశిస్తున్నాం : మందకృష్ణ మాదిగ**

**ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ తెలిపారు. మంగళవారం సీఎం రేవంత్‌తో మందకృష్ణ భేటీ అయ్యారు.**

హైదరాబాద్ : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు




మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సీఎం రేవంత్‌తో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికపై ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. "సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేశారు. ఇందులో రేవంత్‌రెడ్డి భాగస్వామ్యం అయ్యారు. అందుకే వారికి ధన్యవాదాలు తెలిపాం. అయితే, జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికలో కొన్ని లోపాలున్నాయి. ఎస్సీలను 1,2,3 గ్రూపులుగా కాకుండా ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించాలి. నివేదికలో ఉన్న లోటుపాట్లను సరిచేస్తారని ఆశిస్తున్నాం"అని మందకృష్ణ అన్నారు.

## వీరరాఘవ రెడ్డి రిమాండ్ రిపోర్ట్‌లో

# కీలక అంశాలు..

**దేవుడి పేరు చెప్పి దందాలు చేసే బ్యాచ్‌లు ఎక్కడపడితే అక్కడే కనిపిస్తున్నాయ్.. ఇలాంటి వాళ్లలో వీరరాఘవరెడ్డి తీరు వేరే లెవెల్..! ఇతని రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు సంచలన విషయాలను బయటపెట్టారు. దాడి కేసులో ప్రధాన నిందితుడు వీర రాఘవరెడ్డితో పాటు మరో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు.**

మ్యూజిక్ టీచర్‌గా కెరీర్ మొదలుపెట్టిన వీరరాఘవ రెడ్డి ఒక పద్ధతి ప్రకారం తన ప్లాన్ అమలు చేసేందుకు ప్రైవేట్ ఆర్మీని రెడీ చేసుకున్నాడు.. కోసలేంద్ర ట్రస్ట్ పేరుతో రామరాజ్యం ఆర్మీ ఏర్పాటు చేసి మొదటి స్లాట్‌లో 5 వేల మందిని రిక్రూట్ చేసుకోవాలని



టార్గెట్‌గా పెట్టుకున్నాడు. 20 నుంచి 50 ఏళ్ల లోపు వయస్సు ఉన్నవాళ్లను రిక్రూట్ చేసుకుంటున్నాడు. కనీసం 5 కిలోమీటర్లు నడిచే శక్తి ఉండి తాను చెప్పించి చెప్పినట్టు చెస్తే చాలు.. అలాంటి వాళ్లకు జీతాలిచ్చి తన వెంట తిప్పుకుంటున్నాడు. రామరాజ్యంలో చేరిన వారికి ప్రతి నెల 20 వేల జీతంతో పాటు వసతి కల్పిస్తామని హామీ ఇస్తున్నాడు ఈ వీర రాఘవరెడ్డి. 350 రూపాయల రుసుముతో గత ఏడాది సెప్టెంబర్ 1నుంచి డిసెంబర్ 31వరకు కొన్ని రిజిస్ట్రేషన్లు కూడా చేశారు.. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఇప్పటి వరకు రామరాజ్యం ఆర్మీకి 1 లక్ష 20వేల 599 రూపాయలు విరాళంగా వచ్చాయి. ఐతే.. అంతకు కొన్ని రెట్లు మొత్తం దందాలతో లాక్కున్నట్టుగా అనుమానిస్తున్నారు. అందుకు పూర్తి ఆధారాలు సేకరించే పనిలో ఉన్నారు పోలీసులు. %జ్రాజ% సెక్షన్ 340ని న్యాయ వ్యవస్థలోని కొందరు నిర్లక్ష్యం చేశారని.. దీని ద్వారా ఆలయాలకు చెందిన లక్షల ఎకరాల భూములు కబ్జాకు గురవుతున్నాయని రామరాజ్యం ఆర్మీ ఏర్పాటు చేసిన వీర రాఘవరెడ్డి వాదనగా ఉంది. తానేదో హిందూధర్మం ఉద్ధరణకు పనిచేస్తున్నట్టు బిల్డప్ ఇస్తూ.. కొన్ని ఆలయాలకు వెళ్లి అక్కడి అర్చకుల్ని బెదిరించడం వాళ్ల నుంచి డబ్బులు లాక్కునే ప్లాన్‌లు వేయడం రాఘవరెడ్డికి పరిపాటిగా మారింది.- చిలుకూరు ఆలయ ప్రధానార్చకులు రంగరాజన్‌పై దాడితో ఒక్కసారిగా వీర రాఘవరెడ్డి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఆయన ఇచ్చిన ఫిర్యాదుతో దాడి చేసిన బ్యాచ్‌ను గుర్తించి ఒక్కొకరినీ అరెస్టు చేస్తున్నారు. చిలుకూరు ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి కేసులో ప్రధాన నిందితుడు వీర రాఘవరెడ్డితో పాటు మరో ఐదుగురిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కి తరలించారు. వీర రాఘవరెడ్డిని 5 రోజులు కస్టడీ కోరుతూ ఉప్పరపల్లి కోర్టులో మొయినాబాద్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. దాడి చేసిన మొత్తం 25 మందిని గుర్తించారు.. వాళ్ల కోసం ఏపీలో తెలంగాణ పోలీసులు గాలిస్తున్నారు. రంగరాజన్‌పై దాడి కేసులో A1 వీర రాఘవరెడ్డి ఉన్నాడు.. ఇతను మ్యూజిక్ టీచర్.. A2 సాయన్న.. ఇతను ఓ మెడికల్ షాప్ ఓనర్. A3గా ఉన్న భూక్య గోపాలరావు డైలీ లేబర్‌గా చెప్తున్నారు.. ఈ కేసులో A4గా భూక్య శ్రీను ఉన్నాడు. అతను టైలర్.. మిగిలిన వారి వివరాలు తెలియాల్సి ఉంది.

## తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన

# మద్యం ధరలు..!

**ఏపీ, తెలంగాణ మందుబాబులకు భారీ షాక్ తగిలింది. మద్యం ధరలు పెంచుతూ ప్రభుత్వాలు నిర్ణయం తీసుకున్నాయి. రూ.99కు అమ్మే బ్రాండ్ , బీర్ మినహా మిగిలిన అన్ని కేటగిరీల మద్యం ధరలు సవరిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటు తెలంగాణలో బీరు ధరలు పెరిగాయి. రాష్ట్రంలో బీరు ధరలు 15 శాతం పెంచుతూ ప్రభుత్వం ఉత్వర్వులు వచ్చాయి.**



రాష్ట్రంలో బీర్ల ధరలు పెరిగాయి. ప్రాథమిక ధర (బేసిక్ ప్రైస్)ను పెంచుతూ ఎక్సైజ్ శాఖ కొత్త ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో అన్ని బ్రాండ్ల బీర్ల గరిష్ట చిల్లర ధర (ఎమ్మార్పీ)లో సుమారు 15% పెరుగుదల కనిపించనుంది.

**ఎమ్మార్పీ పెంపు – లైట్, స్ట్రాంగ్ బీర్ల కొత్త ధరలు....** విశ్వసనీయ సమాచారం ప్రకారం, లైట్ బీరు ధర రూ.150 నుంచి రూ.180కి, స్ట్రాంగ్ బీరు ధర రూ.160 నుంచి రూ.190కి పెరిగే అవకాశముంది. రౌండింగ్ ఆఫ్ విధానాన్ని అనుసరించే ప్రభుత్వ ధోరణి కారణంగా ఖచ్చితమైన పెంపు వివరాలు నేడు స్పష్టతకు వస్తాయి.

**కొత్త స్టాక్‌కు కొత్త ధరలు – పాత స్టాక్‌కు మార్పుల్లేవు...** నేటి నుంచి వైన్ షాపులు, బార్ & రెస్టారెంట్లకు డిపోల్లో చేరే కొత్త స్టాక్ కొత్త ధరలకు విక్రయించబడుతుంది. అయితే, సోమవారం నాటికి డిపోల నుంచి పంపిణీ చేసిన బీర్లను పాత రేటుకే అమ్మాల్సి ఉంటుంది.

**బీర్ల కంపెనీల డిమాండ్‌కు ప్రభుత్వం స్పందన..** బేసిక్ ధర పెంపు, బకాయిల చెల్లింపుల విషయంలో గతంలో బీర్ల తయారీ కంపెనీలు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చాయి. ముఖ్యంగా కింగ్‌ఫిషర్ బ్రాండ్ కొంతకాలం సరఫరా నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రభుత్వం ధరల నిర్ణాయక కమిటీ సిఫారసుల మేరకు ఎట్టకేలకు ప్రాథమిక ధర పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

**మద్యం వినియోగదారులకు కొత్త భారం..** ఈ పెంపుతో మద్యం వినియోగదారులపై అదనపు భారం పడనుంది. కొత్త ధరలు మంగళవారం నుంచి అమల్లోకి రానుండగా, వినియోగదారులు ముందు రోజుల్లో బీర్లను పెద్ద మొత్తంలో కొనుగోలు చేసే అవకాశముంది.

**ఏపీలో సైతం పెరిగిన మద్యం ధరలు..** ఇక ఏపీ సర్కార్ సైతం మద్యం ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. రూ.99 లిక్కర్, బీరు మినహా అన్ని కేటగిరీల్లో రేట్లు పెంచుతూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా లిక్కర్ రేటు బాటిల్‌పై రూ.10 మాత్రమే పెరిగిందని ఏపీ ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్ చెప్పారు. బ్రాండ్, సైజ్‌తో సంబంధం లేకుండా బాటిల్‌పై రూ.10 మాత్రమే పెంచినట్లు వెల్లడించారు. రూ.99 లిక్కర్, బీరు ధరల్లో ఎలాంటి పెరుగుదల లేదన్నారు. ధరలను మద్యం షాపులన్నీ డిస్ ప్లే చేయాలని సూచించారు.

## గంజాయి బ్యాచ్‌ను వెంబడించి పట్టుకుని,

# పోలీసులకు అప్పజెప్పిన శ్రీకాకుళం ఎమ్మెల్యే

**సాధారణంగా గంజాయి బ్యాచ్ జోలికి వెళ్లాలంటే సామాన్యులు ఎవరు సాహసించరు. వాళ్ల గుట్టు రట్టు చేసిన, వాళ్ళను పట్టుకోవాలని ప్రయత్నించిన వెంటనే చేతిలో ఉన్న ఆయుధాలతోను, బ్లేడులతోను దాడులకు దిగటం, భయభ్రాంతులకు గురిచేస్తుంది గంజాయి బ్యాచ్. పోలీసులు కూడా అటువంటి ప్రతిఘటనలను ఫేస్ చేసేందుకు సిద్ధపడే వాళ్ళను పట్టుకుంటారు.**

ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో గంజాయి అక్రమ రవాణా, గంజాయి వాడకం ఎక్కువ అవుతుంది. పోలీసులు దీనిపై ఉక్కు పాదం మోపాలన్న ఉద్దేశంతో ఓ పక్క చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నారు. డాగ్ స్క్వాడ్, ఈగల్ టీమ్ వంటి ప్రత్యేక



బృందాలలను రంగంలోకి దించుతున్నారు. అయినా గంజాయి మాఫీయా ఆగడాలను పూర్తిగా అరికట్టలేకపోతున్నారు. ముఖ్యంగా పొరుగున ఉన్న ఒరిస్సా నుండి ఉత్తరాంధ్ర జిల్లాల మీదుగా వీటి రవాణా ఎక్కువగా సాగుతోంది. అయితే మనం ఇంతవరకు గంజాయి బ్యాచ్ నీ పట్టుకున్న పోలీసుల గురించి, ఎక్సైజ్ అధికారుల గురించి విన్నాం.. కానీ ఓ ప్రజాప్రతినిధిగా ఉన్న ఎమ్మెల్యే స్వయంగా రంగంలోకి దిగారు. గంజాయి తాగుతున్న వాళ్ళని వెంబడించి పట్టుకుని పోలీసులకు అప్పజెప్పారు. శ్రీకాకుళం నడిబొడ్డున ఉన్న పొట్టి శ్రీరాములు మున్సిపల్ మార్కెట్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. మంగళవారం(ఫిబ్రవరి 11) ఉదయం మార్కెట్ సందర్శనకు వెళ్ళిన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శ%శీ%కర్‌కు ఒళ్ళు గగుర్పొడిచే అనుభూతి ఎదురైంది. ఎమ్మెల్యేకు గంజాయి బ్యాచ్ తారసపడింది. మార్కెట్‌లో ఖాళీగా ఉన్న ఓ బిల్డింగ్ బ్లాకుపైకి వెళుతుండగా మొదటి అంతస్తులో ఖాళీ మద్యం బాటిల్స్ కనిపించాయి. 2వ ఫ్లోర్‌లో కి వెళ్ళేసరికి బిల్డింగ్‌పై గంజాయి తాగుతూ ఇద్దరు యువకులు కనిపించారు. ఎమ్మెల్యేను చూడగానే ఆ ఇద్దరు యువకులు చేతిలో ఉన్న గంజాయి పొట్లాలను ఎవరికంట పడకుండా విసిరేసి పారిపోయేందుకు ప్రయత్నించారు. అయితే వెంటనే ఎమ్మెల్యే గన్‌మెన్లు, అనుచరులు వారిని వెంబడించి పట్టుకున్నారు. యువకులు విసిరేసిన గంజాయి పొట్లాలను ఎమ్మెల్యే గొండు శంకర్ తెప్పించి వన్ టౌన్ పోలీసులకు ఆ ఇద్దరు యువకులను అప్పజెప్పారు. పట్టపగలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే ఘటన చోటుచేసుకోవడంపై ఎమ్మెల్యే శంకర్ సీరియస్ అయ్యారు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పొట్టి శ్రీరాములు మున్సిపల్ మార్కెట్‌లోని నిరుపయోగంగా ఉన్న బ్లాకులను ఎమ్మెల్యే గొండు శంకర్ పరిశీలించారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఉన్నాయని, అస్తవ్యస్తంగా బిల్డింగ్స్ ఉండటం వల్ల ట్రాఫిక్ కి అంతరాయం ఏర్పడుతుందని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని చక్కబెట్టేందుకు కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదని ఎమ్మెల్యే తెలిపారు. మార్కెట్‌లోని బిల్డింగ్స్‌ను కూల్చివేసి అందరికీ సౌలభ్యంగా ఉండేలా అధునాతన బిల్డింగ్స్ నిర్మాణం చేపడతామన్నారు. దానికి వర్తకులు, తోపుడు బళ్ల వ్యాపారులు, కళాసీలు, నగర వాసులు సహకరించాలని ఎమ్మెల్యే శంకర్ కోరారు. సాధారణంగా గంజాయి బ్యాచ్ జోలికి వెళ్లాలంటే సామాన్యులు ఎవరు సాహసించరు. వాళ్ల గుట్టు రట్టు చేసిన, వాళ్ళను పట్టుకోవాలని ప్రయత్నించిన వెంటనే చేతిలో ఉన్న ఆయుధాలతోను, బ్లేడులతోను దాడులకు దిగటం, భయభ్రాంతులకు గురిచేస్తుంది గంజాయి బ్యాచ్. పోలీసులు కూడా అటువంటి ప్రతిఘటనలను ఫేస్ చేసేందుకు సిద్ధపడే వాళ్ళను పట్టుకుంటూ ఉంటారు. అలాంటిది ఒక ప్రజాప్రతినిధిగా తన నియోజకవర్గ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగకూడదనే గంజాయి తాగే వాళ్ళను పోలీసులకు పట్టించారు. ఎమ్మెల్యే గొండు శంకర్. ఈ క్రమంలో గంజాయి బ్యాచ్ నుండి తనకు ఏమి జరిగినా దానిని ఫేస్ చేయడానికి సిద్ధమని తెలిపారు. మార్కెట్ లో గంజాయి దొరికింది అంటే ఏదో బ్యాచ్ ఇక్కడ పనిచేస్తుందని, ఇక్కడికి గంజాయి ఎక్కడ నుండి వస్తుంది. ఎవరు అమ్ముతున్నారు అన్నవి తెలియాలని అన్నారు. పోలీసుల మార్కెట్ ను విరివిగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.

# పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా..

## సుప్రీంను ఆశ్రయించిన తెలంగాణ ప్రభుత్వం

సీట్లు కేటాయించాలని సుమారు 100 మంది విద్యార్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఆర్టికల్ 371(డి) ప్రకారం ఏపీ, తెలంగాణలో పిజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా వర్తిస్తుందని తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. విభజన తరువాత ఆర్టికల్ 371(డి) పదేళ్ల పాటు మాత్రమే వర్తింపజేయాలనే నిబంధన ఉందన్న తెలంగాణ వాదనను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు. 9వ తరగతి నుంచి 12వరకు తెలంగాణలో చదివిన విద్యార్థులకు మాత్రమే స్థానిక కోటా వర్తిస్తుందని తెలంగాణ ప్రభుత్వం వాదించింది. తెలంగాణ ప్రాంతంలో చదివిన వారికి మాత్రమే ఈ స్థానికత వర్తిస్తుందని తెలిపింది. ఆర్టికల్ 371(డి) ప్రకారం రాయలసీమ, ఆంధ్ర రీజియన్ లో ఎంబీబీఎస్ చదివిన




వారు కూడా తెలంగాణలో పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా కింద అర్హులేనంటూ తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఆర్టికల్ 371(డి) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి వర్తిస్తున్నందు వల్ల అందులో సవరణలు చేసేంత వరకూ ఆంధ్రా, రాయలసీమల్లో ఎంబీబీఎస్ చదివిన విద్యార్థులూ తెలంగాణలో స్థానిక కోటాకు అర్హులేనని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు మేరకు తెలంగాణలో పిజీ మెడికల్ సీట్లలో సుమారు 200 మంది విద్యార్థులు అడ్మిషన్లకు అర్హత పొందారు. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పును తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాలు చేసింది.

# అత్యవసర సమయంలో ఆపద్బాంధవుడు

**: సోషల్ సర్వీస్ నజీర్**

**ధర్మవరం ఫిబ్రవరి 10 సూర్య న్యూస్** ధర్మవరం చెందిన ప్రశాంత్ అనంతపురం వరుణ్ హాస్పిటల్లో రక్త కణాలు తక్కువ ఉన్నాయని సోషల్ మీడియా ద్వారా నజీర్ కి తెలిసిన వెంటనే అనంతపురం శ్రీనిధి బ్లడ్ బ్యాంక్ కు వెళ్లి తన రక్తకణాలు ఇవ్వడం జరిగింది నజీర్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో మన రక్తదానం మరొకరి ప్రాణదానం అనే నినాదంతో ఈ యొక్క కార్యక్రమం చేయడం జరిగింది భవిష్యత్తులో ప్రతి మూడు నెలలు ఒక్కసారి రక్తదానం 15 రోజులకు ఒకసారి రక్త కణాలు ఇస్తానని ఇప్పటివరకు రక్తదానం 13 సార్లు రక్తకణాలు మొదటిసారి రక్త కణాలు ఇవ్వడం జరిగింది మొత్తం 14 సార్లు ఇప్పటివరకు ఇవ్వడం జరిగింది భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు చిన్నారి ప్రశాంత్ కాపాడినందుకు కుటుంబ సభ్యులు నజీర్ కు ధన్యవాదములు తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో నజీరు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది మణికంఠ, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.



## 11గంటలో.. ఖురాన్ గ్రంధాన్ని చూడకుండా

# చదివిన పదేళ్ల బాలుడు

**అభినందించిన మత పెద్దలు గ్రామ పెద్దలు**

**ప్రతి ఒక్కరూ వయస్సు తారతమ్యం లేకుండా దివ్య ఖురాన్ నేర్చుకోవాలి: మౌలానా ముఫ్తీ అబ్దుల్లా లతీఫ్**

**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 11 సూర్య న్యూస్** పట్టణంలో గోనెగండ్ల బైపాస్ దగ్గర నూరని మజీద్ లో మదరసా-ఇస్లామీయ సుల్తానుల ఉలూమ్ ట్రస్ట్ అధ్వర్యంలో నూర నీ మజీద్ నందు పవిత్ర ఖురాన్ గ్రంధాన్ని హాఫీజ్ సలీం (తండ్రి హాజీబాబ్) గోనె గండ్ల మండల పరిధిలోని పెద్ద మరి వీడు గ్రామానికి చెందిన పది సంవత్సరాల బాలుడు.. 11 గంట ల్లో దివ్య ఖురాన్ పవిత్ర గ్రంధాన్ని పఠించాడు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఫ్తీ మనసూర్ సాబ్ , కారిహాఫీజ్ ఇనాయతుల్లా సాబ్ పాల్గొన్నారు.11 గంటల్లో 30 అధ్యాయల్లో ఉన్న పవిత్ర ఖురాను గ్రంధాన్ని చూడకుండగా చేతుండడం వలువరిని ఆశ్చర్యానికి గురి చేసింది..సంవత్సరాల కొద్ది చదివిన కొందరికి గుర్తుండని నేటి రోజుల్లో.. ఎంతో సులభంగా తక్కువ రోజుల్లో చదివి రికార్డు సృష్టించిన హాఫీజ్ సలీం కు, అభినందించారు. అనంతరం మత పెద్దలు ,మౌలానా ముఫ్తీ అబ్దుల్ లతీఫ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వయసు తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు దివ్య ఖురాన్ గ్రంధాన్ని నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మదరస ట్రస్ట్ సభ్యులుబి%ఉ% టీచర్స్, హాఫీజ్ మునీర్, ఖలీల్, ఖాసిం, హాజీ ఇస్మాయిల్ సాబ్ ముఫ్తీ సర్వాత్ సాబ్ , తదితరులు హాఫీజ్ సలీం కు అభినందించారు.





## ఘనంగా ప్రారంభమైన...

# శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

**వేడుకగా అంకురార్పణ మహోత్సవం**

**పులివెందుల ఫిబ్రవరి 11 సూర్య న్యూస్:** భారతదేశంలో మధ్యరంగ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన పులివెందుల పట్టణంలో వెలసిన శ్రీరంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు నేడు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ నేతృత్వంలో అర్చక బృందం శశిధర్, నాగసుబేంద్ర, రాజసింహ శర్మల ఆధ్వర్యంలో ఉదయం స్వామి వారికి అభిషే కాలు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అలాగే హోమా లను నిర్వహించి కలశాలను ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో కొట్టే వెంకటరమణ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల ధ్వజా రోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవమూర్తులను శ్రీ రంగనాథ స్వామి ఆలయం నుంచి బ్రహ్మోత్సవాలు నిర్వహించే పూలంగళ్ల సర్కిల్ వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. పులివెందులలో శ్రీ రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్స వాలను ఫిబ్రవరి 11వ తేదీ నుంచి 19వ తేదీ వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఈవో వెంకట రమణలు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలలో ప్రధానంగా ఫిబ్రవరి 14వ తేదీన హనుమద్ వాహన సేవ,15వ తేదీన గరుడ వాహన సేవ,16వ తేదీన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి కళ్యాణం, 17వ తేదీన బ్రహ్మరథోత్సవ (తేరు) కార్యక్రమాలు ఉంటాయని వారు వెల్లడించారు. ఉత్సవాలకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవస్థానం ఆధ్వర్యంలో 11వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ప్రతిరోజూ రాత్రి 8 గంటలకు పులివెందుల పట్టణంలోని పూలంగళ్ల సర్కిల్లో ప్రతిరోజు నాటకాలు, డ్రామాలు, దేవతా మూర్తుల వేషధారణలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు రాయల్, పాలకమండలి సభ్యులు దశరథ రామిరెడ్డి, కాంపోజ్ మల్లికార్జున ,మేడం దినేష్ కుమార్, పట్నాభి రామయ్య బత్తిన శంకర్, ఆలయ సిబ్బంది పురుషోత్తం ,విజయ్, రవి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.సూర్యప్రభ చంద్రప్రభ వాహనాలపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీరంగడు పులివెందుల శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయం సూర్యప్రభ వాహనంపై సాయంత్రం చంద్రప్రభ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీరంగనాథ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సూర్యప్రభ వాహనంపై పులివెందుల పురవీధుల్లో శ్రీ రంగనాథస్వామి ఊరేగింపు కొనసాగింది. సాయంత్రం చంద్రప్రభ వాహనంపై స్వామివారు పట్టణంలో విహరించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.





## పిడిఎస్యు విలీన సభను జయప్రదం చేయాలని పోస్టర్ల విడుదల

**ఆలూరు (రూరల్) ఫిబ్రవరి 11 సూర్య న్యూస్:** పిడిఎస్యు విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ తాలూకా కార్యదర్శి ముని స్వామి మంగళవారం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడిఎస్యు సంఘం చరిత్రలో చారిత్రక మైనదిగా, విద్యార్థుల సమస్యలను లేవనెత్తుతూ పోరాటాల ద్వారా సమస్యల పరిష్కారానికి పిడిఎస్యు ఎనలేని కృషి చేస్తుందని అన్నారు. కావున నెల్లూరు నగరంలో ఈనెల 14వ తేదీన జరగబోయే పిడిఎస్యు విలీన సభను జయప్రదం చేయాలని విద్యార్థులకు కోరారు. విద్యార్థుల ఐక్యతతో ఉండి తమ సమస్యలను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిరణ్ రాకేష్ అబ్దుల్ కార్తీక్ చరణ్ హనుమేష్ పిడిఎస్యు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలందరూ కలిసికట్టుగా పని చేద్దాం

**మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డికి ఘన స్వాగతం పలుకుదాం ...భారీగా తరలి రండి కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి**

**పామిడి ఫిబ్రవరి 11 సూర్య న్యూస్** గుంతకల్లు నియోజక వర్గం మాజీ శాసనసభ్యులు వై.వెంకటరామిరెడ్డి హైదరాబాదు మైరుగైన ఆరోగ్యం కోసం వెళ్లిన సంగతి అందరికీ తెలిసిందే ఈ నెల 14వ తారీకు మన నాయకుడు మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి గుంతకల్లు నియోజకవర్గం మనమందరం కలిసికట్టుగా కార్యకర్తలు అందరూ వెలిసి ఘన స్వాగతం పలకడానికి భారీగా తరలిరావాలని పామిడి పట్టణ కన్వీనర్ కొంతమంది నాయకుల దగ్గరికి వెళ్లి కలిసికట్టుగా ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటూ సుడిగాలి పర్యటన చాలామంది నాయకులు దగ్గరికి వెళ్లినప్పుడల్లా నాయకులను ఆప్యాయంగా పలకరిస్తూ గతంలో మనమందరం చిన్న చిన్న పొరపాట్లు చేసుకుని ఇప్పుడు తగిన గుణపాఠం నేర్చుకుంటున్నాము మరల ఓటమి చెందకుండా ప్రతి ఒక్క కార్యకర్త మనకోసం మన వెంట ఉండడానికి రాష్ట్రం తో పాటు పామిడి పట్టణంలో కూడా వేలాదిమంది మన వెనుక ఉన్నారు కార్యకర్తల కోసం మనం అండగా ఉండటానికి జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ చెన్నకేశవరెడ్డి తో పాటు చాలామంది నాయకులు పామిడి మండలంలో కూడా మనకు అండగా ఉన్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను భరోసా కల్పించే నాయకుడు లేనందున మన ముందు ఇబ్బందులు పడ్డాం ఇప్పుడు మనందరి కోసం గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు వెంకటరామిరెడ్డి మళ్లీ నియోజక వర్గంలోకి అడిగు పెడుతున్నందున మనమందరం ఘన స్వాగతం పలుకుదామని భారీగా తరలి రావాలని నాయకులకు పట్టణ కన్వీనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎర్ర గౌస్, నాగ శివ యాదవ్, చుక్కల సూరి మీసాల రామచంద్ర, ఎర్రగుడి సుధాకర్, రమణ బాలకృష్ణ,రాజు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## తుంగభద్ర నదిపై మేలగనూరు దగ్గర

# వరద కాలువ నిర్మించాలి

**రైతు సంఘం డిమాండ్**

**కౌతాళం ఫిబ్రవరి 11 సూర్య న్యూస్:** ప్రతి సంవత్సరం అతివృష్టి, అనావృష్టి ,కరువు కాటకాలకు గురి అవుతూ మండలంలో వలసలు ,ప్రతి సంవత్సరం పెరిగిపోతున్నాయి. వలసల నివారణ కొరకు తుంగ భద్ర నదిపై బ్రిడ్జికం బ్యారేజ్ నిర్మిస్తున్నారు. మన ప్రభుత్వము కర్నాటక ప్రభు త్వంతో చర్చలు జరిపి ఇరు వర్గాల రైతులకు న్యాయం జరిగేటట్లు ప్రయత్నం చేసి రైతులకు సాగునీరు అందిం చాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు రైతు సంఘం బృందం ఈరోజు ఆ ప్రాంతాన్ని సందర్శించి రైతులతో ముఖాముఖిగా మాట్లాడి రైతుల బాధలు తెలుసుకోవడం అయినది.తుంగభద్ర నదిపై బ్రిడ్జి నిర్మించడం వల్ల రెండు రాష్ట్రాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని ఆయన అన్నారు.బ్యారేజీ నిర్మిస్తే రెండు రాష్ట్రాల రైతులకు మేలు కలిగే రీతిలో నిర్మించాలని ,అదే రకంగా కర్నూలు జిల్లాలో కింద భాగంలో ఉన్న రైతులకు కూడా ఇబ్బంది కలిగించే రీతిలో ఉండరాదని ఆయన అన్నారు. మేం రైతు సంఘం గా గత 20 సంవత్సరాలుగా తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మిస్తే మంత్రాలయం నియోజకవర్గం ,ఆదోని నియోజకవర్గం ,ఎమ్మిగనూరు, పత్తికొండ, కోడుమూరు ప్రాంతాల వరకు త్రాగునీరు, సాగునీరు అందించవచ్చని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ సుబ్బారాయుడు ప్రభుత్వాలకు విన్నవించినారు. మేము రైతు సంగం గా కూడా దపదపాలుగా కార్యక్రమాలు నిర్వహించడం ,పాదయాత్రలు చేయడం ,ఇరిగేషన్ అధికారులకు ,మంత్రులకు, ముఖ్యమంత్రులకు విన్నవించిన ఈ ప్రభుత్వాలకు రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని ఆయన విమర్శించినాడు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు నాయకులు మంత్రులు వెంటనే స్పందించి కర్నూలు పశ్చిమ ప్రాంతంలో వలసల నివారణ కొరకు సాగునీరు అందించి రైతులను రక్షించాలని రైతు సంఘం గా డిమాండ్ చేస్తున్నాం.ఈ బృందంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య మండల కార్యదర్శి బి ఈరన్న రైతు సంఘం నాయకులు హనుమంతు, రామాంజనేయులు గ్రామ ప్రజలు నాగేష్, మా దేవా, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కొండమీద రాయుడు బ్రహ్మోత్సవాలకు...

# భారీ బందోబస్తు ఏర్పాటు : సీఐ కరుణాకర్

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 11 సూర్య న్యూస్ :** మండలంలోని శ్రీ కొండమీద రాయుడు బ్రహ్మోత్సవ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా 150 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు బుక్కరాయసముద్రం సీఐ కరుణాకర్ తెలిపారు మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో ముఖ్య మైన స్వామివారి కల్యాణోత్సవం, రథోత్సవం రోజున గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. చిన్నపిల్లలను విలువైన వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలని భారీ వాహనాలను దారి మళ్లిస్తు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలకుండా అన్ని రకాల చర్యలు చేపట్టామని నిత్యం డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంటుందని భక్తుల కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.



# డిగ్రీ కళాశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

**గోరంట్ల ఫిబ్రవరి 11 సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలో గల ఎస్ పి వి ఎం డిగ్రీ కళాశాలలో మంగళవారం పుట్టపర్తి అల్లా విజన్ ఐ హాస్పిటల్ మరియు పీస్ వెల్ఫేర్ సొసైటీ పుట్టపర్తి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కళా శాలలోని 100 మంది విద్యా ర్థులకు మరియు 30 మంది సిబ్బందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన టాబ్లెట్స్, ఐ డ్రాప్స్ ఇవ్వడం జరిగింది. అందులో 19 మంది విద్యార్థులకు కళ్ళ అద్దాలు అవసరమని గుర్తించి కళ్లద్దాల కోసం పుట్టపర్తి అల్లా విజన్ ఐ హాస్పిటల్ నందు సంప్రదించాలని తెలియజేసారు . అనంతరం కంటి కి సంబంధిన విషయాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి, భక్తవత్సలం, కళాశాల ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు ఆజాద్, రఘునాథ రెడ్డి, బాల మోహన్, కళాశాల అధ్యాపకులు కవిత, ఆర్షియా, సుహాసిని ఐ హాస్పిటల్ నుండి ఆప్తోమెట్రిక్స్ ప్రవంతి, సుధాకర్, సాయి మనోహర్, యస్మీన్, లిఖిత, స్పందన, నందిని, హౌనిక తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి రైతు తప్పకుండా...

# రైతు రిజిస్ట్రీ చేసుకోవాలి

**: మండల వ్యవసాయ అధికారి**

**సి.బెళగల్ ఫిబ్రవరి 11 సూర్య న్యూస్ :** మండలంలోని చింతామనుపల్లె మరియు మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్ పొలం పిలుస్తుందని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ఒక ముఖ్యమైన కార్యక్రమం ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు వ్యవసాయ శాఖ శ్రీకారం చుట్టిందని తెలియజేశారు .వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని కావున .ప్రతి రైతు గ్రామంలో సొంత భూమి కలిగి ఉన్న రైతులు యజమానులు రైతు రిజిస్ట్రీ చేసుకోవాలని ప్రతి రైతుకు ఈ జారీ చేసే యూనిట్ ఐడి 11 అంకెలతో కూడిన ఒక యూనిట్ ఐడి వస్తుంది. ఈ ఐడి పొందిన రైతులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలు ,రుణాలు ,పంట బీమా , నష్టపరిహారం వంటి పథకాలను అనుసంధానం చేస్తారు. కావున ప్రతి ఒక్క రైతు ఈ యొక్క రైతు రిజిస్ట్రీ చేయించుకోవాలని తమ గ్రామంలోని రైతు సేవ కేంద్రం ఇన్చార్జి సంప్రదించి పూర్తి చేసుకోవాలని వ్యవసాయ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి హిమబిందు, వివిఏలు, ఆసిఫ్, ప్రవీణ్ ఎంపీఈఓ వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# మన్యం బంద్ సంపూర్ణంగా విజయవంతం

**కుక్కునూరు ఫిబ్రవరి 11 సూర్య న్యూస్:** రాజ్యాంగ పదవిలో ఉన్న రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ 1/70 చట్ట సవరణ వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ 1/70 చట్టం పరిరక్షణకు ఫిబ్రవరి 11, 12 తేదీలలో 48 గంటల పాటు జరిగే రాష్ట్ర ఏజెన్సీ బంద్ మొదటి రోజు వర్తక,వ్యాపార సంస్థలు, ప్రభుత్వ,ప్రైవేట్ విద్యాసంస్థలు, కార్యాలయం స్వచ్ఛందంగా మూసివేసి బంద్ కి మద్దతు తెలియజేసారు.ఈ సందర్భంగా అఖిలపక్ష గిరిజన సంఘం,ప్రజా సంఘాలు నాయకులు పాల్గొని మాట్లాడుతూ, విశాఖలో పారిశ్రామిక వేత్తల సమావేశంలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు టూరిజం అభివృద్ధికి 1/70 చట్టం ఆటంకంగా ఉందని సవరించడానికి అధికారులు లోతైన అధ్యాయం చెయ్యాలని పిలుపు నివ్వడం పై రాష్ట్ర ఆదివాసీ గిరిజన సంఘాలు రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేసి రెండు రోజులు బంద్ కి పిలుపునిచ్చింది. ఆదివాసీ ప్రాంతంలో టూరిజం అభివృద్ధి కోసం హోటళ్లు, రెస్టారెంట్లు, పార్కులకు పెట్టుబడులు పెట్టాలంటే 1/70 చట్ట సవరణ చేయాలని ప్రకటించడం ఆదివాసీలకు తీవ్ర ద్రోహం చేయడమేనని షెడ్యూల్ ఏరియాలో టూరిజం అభివృద్ధికి 1/70 చట్టం అడ్డంగా ఉందని, చట్టం సవరించాలని అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యలు వ్యక్తిగతమా? ప్రభుత్వ విధానామా? వైఖరి స్పష్టం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేస్తుందని అన్నారు. కేంద్ర బిజెపి, రాష్ట్ర తెలుగుదేశం కూటమి ప్రభుత్వం షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీలకు రక్షణగా ఉన్న చట్టాలను తొలగించేందుకు చేస్తున్న కుట్రలను ఆదివాసీలు తిప్పి కొట్టాల్సిన సమయం వచ్చిందని. గతంలో పాలించిన వైసిపి పార్టీ 1/70చట్టం, జి. ఓ నెం. 3పై అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, ప్రతిపక్షంలో ఒక మాట మాట్లాడుతున్నదని. అరకు ఎన్నికల సభలో చంద్రబాబు నాయుడు జీవో నంబర్ 3 చట్టబద్ధత హామీనిచ్చి ఏడు నెలలు గడిచిన ఏజెన్సీ షెడ్యూల్ ఏరియాలో 100 శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదలకు చెయ్యలేదు. ఆదివాసీ భూములకు రక్షణ కవచంగా ఉన్న 1/70 చట్టాన్ని సవరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నన్ని అడ్డుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ బంద్ సీపీఎం,సిఐటియు తమ మద్దతు తెలియజేసింది. ఈ బంద్ లో ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షులు,కార్యదర్శి శ్యామల లక్ష్మణరావు,పట్ల లక్ష్మయ్య, గిరిజన సమాఖ్య అధ్యక్షులు వర్స పాపారావు, గిరిజన సంఘం నాయకులు వర్స నాగేశ్వరరావు, సీపీఎం జిల్లా నాయకులు యర్రంశెట్టి నాగేంద్రరావు, సిఐటియు మండల కార్యదర్శి యర్రం సాయికిరణ్, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల నాయకులు గూదేళ్ల వెంకట్రావు, గిరిజన నాయకులు కంగాల కల్లయ్య,సోడే లక్ష్మయ్య, పీసా కమిటీ చైర్మన్ వర్స వెంకటేష్, కార్యదర్శి కంగాల రామారావు తదితరులు పాల్గొన్నారు.



## మానవాళిని హరిస్తున్న
# రాంకో కాలుష్యం..!

**రోగాలు తీవ్రతరం - విస్తరిస్తున్న ఆసుపత్రులు..!**

**రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ప్రజాభిప్రాయ సేకరణకు బ్రేక్ వేయండి**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 11 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట మండలంలో ఉన్న రామ్కో సిమెంట్స్ కర్మాగారం నిర్వహిస్తున్న అతి బ్లాస్టింగ్, వెదజల్లుతున్న కాలుష్యం వలన



ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. జగ్గయ్యపేట,చిల్లకల్లు, ధర్మవరప్పాడు తండా, జయంతిపురం గ్రామాల మధ్యలో కలిసిపోయిన రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ప్రజాప్రకారం కొనసాగిస్తే ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడటం ఖాయమని, పశుపక్షాదులు కనుమరుగు వ్యవసాయ పంటలు ఏసే పరిస్థితి కూడా ఉండదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిశ్రమ ఏర్పడి దాదాపు 40 సంవత్సరాలలో ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన పరిస్థితులు నివేదికలలోనే తప్ప వాస్తవ పరిస్థితులలో కనిపించడం లేదు. అనేకసార్లు మైనింగ్ కోసం సదస్సులను ప్రభుత్వం నిర్వహించటం ఆయా సందర్భాలలో హామీ ఇవ్వటం పరిపాటిగా మారింది. ఇప్పటికే రామ్ కో సమస్త కు ఉన్న సిమెంట్ మైనింగ్ మరో వెయ్యి సంవత్సరాల వరకు సరిపోతుందని తిరిగి మరల మైనింగ్ కోసం రాయిరాల వద్ద భూముల సేకరణ కోసం ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు సరైన కాదని పేర్కొన్నారు. ఇక్కడి నుండి అనుమతులు లేకుండా ఇతర రాష్ట్రాలకు సున్నపురాయిని నేరుగా విక్రయిస్తున్నారని ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉందని. ఇలాంటి అక్రమ మైనింగ్ వలన ప్రజలకు మరిన్ని సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొంటున్నారు. కాలుష్యం వలన ఉష్ణోగ్రతల్లో మార్పులు జరిగి ముఖ్యంగా ప్రజలలో సెక్స్ కోరికలు తగ్గటం, వీర్యకణాల్లో సామర్థ్యం లేకపోవడం వలన సంతాన లోప సమస్యలు ఏర్పడుతున్నాయని. అలాగే చర్మ , శ్వాస కోశ , కిడ్నీ , రక్తనాళాలలో ఆక్సిజన్ శాతం తగ్గి వెరికోసిస్ బారిన పడి నరాల సమస్యలతో డయాలసిస్ రోగాలకు గురై ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. అన్ని గ్రామాల మధ్య ప్రజాసంచార ప్రాంతంగా విస్తరించిన సంబంధిత నాయకులు మాత్రం వారి స్వలాభం కోసం చూసి చూడనట్లుగానేవ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఈ నెల 28న రాంకో ఫ్యాక్టరీ విస్తరణ కొరకు ప్రజాప్రాయ సేకరణ జరుగుతున్నట్లుగా కాలుష్య నియంత్రణ మండలి వారు ప్రకటన చేసిన విషయం విధితమే. ఈ ప్రజాభిప్రాయ సేకరణ పూర్తిగా ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా ఉందని కాలుష్య నియంత్రణ అధికారులు ఫ్యాక్టరీ యాజమాన్యంతో కుమ్మక్కై ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ఈ ప్రాంతం కాలుష్యానికి కారణం అవుతున్నారని వారు వాపోతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ అధికారులపై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రజాభిప్రాయ సేకరణను వెంటనే నిలిపివేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు గెలుపు కోసం....
# ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రచారం

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 11 సూర్య న్యూస్ :** కృష్ణ,గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టబభద్రుల నియోజకవర్గ, ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక, పెన్షనర్లు, నిరుద్యోగ, కాంట్రాక్ట్



అవుట్సోర్సింగ్ ఉద్యోగులు, వివిధ ప్రజా సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావ గెలిపించాలని కోరుతూ మండలంలోని మల్కా పురం, గండ్రాయి, గౌరవరం, రామచంద్రుని పేట గ్రామాలలో మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కోటా కృష్ణ మాట్లాడుతూ నిరంతరం కార్మికులకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండే వ్యక్తి ప్రజల కోసం పోరాటం చేసే వ్యక్తి అధికారం ఉన్న లేకపోయినా కార్మికుల కోసం ఉద్యోగుల కాంట్రాక్ట్ ఉద్యోగుల కోసం నిత్యం పోరాడే ఎమ్మెల్సీ అభ్యర్థి కే ఎస్ లక్ష్మణరావు కు మొదటి ప్రాధాన్యత ఓటు వెసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు షేక్ గౌస్ మియా, కోటా రవికుమార్, జె వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను రైతులు
# సద్వినియోగం చేసుకోవాలి

**ఏవో ఆనంద్ లోకదళ్**

**హొలగుంద ఫిబ్రవరి 11 సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రత్యేకంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ అన్నారు.





ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల రైతు సేవ కేంద్రాలలోని సిబ్బందితో కలిసి ఆయన రివ్యూ మీటింగ్ ను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు ఐడి సంఖ్యను భారత ప్రభుత్వం వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ ఏపీ వ్యవసాయ శాఖ సమన్వయంతో ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించిందని రైతులు ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పక చేయించుకోనెలా రైతులకు సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం రైతులు పట్టాదారు పాస్ పుస్తకాల జిరాక్స్, అడంగల్ వన్ బి, ఆధార్ కార్డు జిరాక్స్ ఆధార్ నంబర్ కు లింకైన ఫోన్ నంబరును సదరు అధికారులకు ఇవ్వాలన్నారు. అలాగే మార్లమడికి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కజొన్న పొలంను సందర్శించి రైతుకు తగు సూచనలు సలహాలను అందించారు. ఇందులో భాగంగానే కత్తెర పురుగు నివారణ కోసం రైతులు పిచికారి చేయాల్సిన మందుల వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విరుపాక్షి, ఎంపీఈఓ నరసింహులు ,వివిఏ మహేష్, ఆత్మ - ఏటిఎం సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మండల వైసిపి యువనేత గడిగె బసవ మృతి

**నివాళులర్పించిన పలువురు నేతలు**

**హొళగుంద ఫిబ్రవరి 11 సూర్య న్యూస్:** మండలంలోని వైసీపీ నాయకుడు గడిగ బసవ కొన్ని రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విరుపాక్షి సోదరుడు బుసినే శ్రీరాములు కడిగి బసవ పార్తివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గడిగె బసవ కుటుంబానికి వైకాపా పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట వైకాపా నాయకులు కోకన్వీనర్ లక్ష్మప్ప,కోగిలతోట సర్పంచ్ తనయుడు నాగప్ప నాయుడు, పులిమరి స్వామి, ముదటమాగి వెంకటేష్, కుంటనహాల్ గాదిలింగ, శేఖర్, కోనేరు సిద్ధప్ప, తదితరులు పాల్గొన్నారు.

**గడిగే బసవ మృతి పై సంతాపం - వైకుంఠం శివప్రసాద్**

మండలంలోని ప్రజా రక్షణ వేదిక అధ్యక్షుడు యువ నాయకుడు గడిగే బసవన గౌడ్ మృతి చెందిన విషయాన్ని



తెలుసుకున్న వెంటనే రాష్ట్ర తెదేపా కార్య నిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ గడిగే బసవన్న గౌడ్ పార్తివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి



కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్
# గెలుపు ఖాయం

**గొట్టుముక్కల రఘురామరాజు**

**కృష్ణా /పెడన బ్యూరో ఫిబ్రవరి 11సూర్య న్యూస్ :** కృష్ణా గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి అభ్యర్థి ఆల పాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ఖాయమని





బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ అడ్వైజ్డ్ బోర్డు కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు అన్నారు. పెడన మండలం చోడవరం ఎస్ వి పల్లి గ్రామాల్లో మంగళవారం నాడు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ తో కలిసి ఆయన శాసనమండలి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రులు అయిన ఓటర్లను ఆయన స్వయంగా కలుసుకొని శాసనమండలి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు పని చేస్తున్న విషయాన్ని గుర్తించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ నీటి సంఘం అధ్యక్షుడు గూడవల్లి భద్రాచలం స్థానిక పాల సంఘం అధ్యక్షుడు ఊసా జ్వాలా బాబు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాపై
# అభ్యంతరాలు ఉంటే తెలపండి

**ఎంపీడీఓ శ్రీనివాసరావు**



**మణుగూరు ఫిబ్రవరి 11 సూర్య న్యూస్:** డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 7న విడుదలైన జీవో నెం.128 ప్రకారం డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితా మండల పరిషత్ కార్యాలయంతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,14 గ్రామ పంచాయితీలలో ప్రదర్శించబడినదని తెలిపారు. ప్రజలు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాలు దీనిని పరిశీలించుకొని ఈ నెల11 నుండి 13వ తేదీ వరకు ఏమైనా అభ్యంతరాలు, సవరణలు ఉన్నట్లయితే, మండల పరిషత్ కార్యాలయంలో వ్రాతపూర్వకంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను భారీ మెజార్టీతో గ్రాడ్యుయేట్స్
# అందరూ గెలిపించాలి

**మచిలీపట్నం ఫిబ్రవరి 11సూర్య న్యూస్ :** విద్యావేత్త, సహనశీలి, త్యాగమూర్తి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను చట్టసభలకు పంపించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. చదువుకుని



ఇబ్బందులు పడుతున్న వారి బాధలు తెలిసిన వ్యక్తిగా ఆల పాటి రాజేంద్రప్రసాద్ వారి సమస్యల పరిష్కారానికి చట్ట సభలలో వత్తిడి తెచ్చి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్,మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ లు మంగళవారం మచిలీపట్నంలోని ఆదిత్య డిగ్రీ కాలేజీ లో గ్రాడ్యుయేట్ ఓటర్స్ తో సమావేశం నిర్వహించి, ఉమ్మడి కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గ్రాడ్యుయేట్స్ అందరూ గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేసి గొర్రెపాటి గోపీచంద్ మీడియాతో మాట్లాడుతూ. స్టూడెంట్ లీడర్ గా కష్టపడి చదివి పైకి వచ్చిన ఉమ్మడి కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు గ్రాడ్యుయేట్స్ సమస్యలు తెలుసునని, ఆ సమస్యలను పరిష్కరించే విధంగా చట్టసభలలో ఎంతో పట్టుదలతో కృషి చేస్తారు అన్నారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ మంత్రిగా పనిచేసినప్పుడు సులువు గా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేయుటకు గాను ఎంసెట్ పేపర్ ను ఆన్లైన్ ఎగ్జామ్ ద్వారా మంచి ఆలోచన విధానంతో సులభతరం చేసిన మేధావి అన్నారు. విద్యావేత్త, సహనశీలి, త్యాగమూర్తి, మాజీ మంత్రి అందరి కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా మన ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను చట్టసభలకు పంపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అన్నారు. ఈనెల 27వ తేదీన జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ప్రథమ ప్రాధాన్యత ఓటు 1 అంకె వేసి భారీ మెజార్టీతో మన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను పట్టభద్రులు అందరూ గెలిపించాలని కోరుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్, సిహెచ్ రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బర్డ్స్ ఫ్లూ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

**వ్యాధి మానవులకు వచ్చే ప్రమాదం ఉంది...సరిహద్దు జిల్లాల నుండి వచ్చే కోళ్లు, మాంసం, గుడ్ల పై గట్టి నిఘా ఉంచండి**

**అన్ని చెక్ పోస్ట్ ల వద్ద కోళ్లు, గుడ్ల రవాణా వాహనాల తనిఖీలు నిర్వహించండి..గ్రామ పంచాయతీలు, మున్సి పాలిటీలో అనుమానిత చికెన్ షాపులలో తనిఖీలు నిర్వహించండి**

**ఫ్లూ లక్షణాలు ఉన్నవారి శాంపిల్స్ సేకరించి ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచన...జిల్లా కలెక్టర్- డీకే బాలాజీ**

**కృష్ణా /మచిలీపట్నం బ్యూరో ఫిబ్రవరి 11సూర్య న్యూస్** బర్డ్స్ ఫ్లూ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, వ్యాధి జిల్లాలో ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సరిహద్దు జిల్లాలలో బర్డ్స్ ఫ్లూ వ్యాధి ప్రబలుతున్న నేపథ్యంలో జిల్లాలో ఈ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రెవెన్యూ, పోలీస్, పశుసంవర్ధక, రవాణా, వైద్య ఆరోగ్యశాఖల అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బర్డ్ ఫ్లూ వ్యాధి వైరస్ వల్ల వస్తుంద ని తొలుత కోళ్ల కు, అనంతరం మనుషులకు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఇటీవల ఉభయ తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలలో బర్డ్ ఫ్లూ వ్యాధి శాంపిల్స్ నిర్ధారణలో పాజిటివ్ లక్షణాలు వచ్చాయని తక్షణమే ఆయా జిల్లాల యంత్రాంగం అన్ని రక్షణ చర్యలు తీసుకుందన్నారు. ఇతర జిల్లాల నుండి వాహనాల రాకపోకలు లేకుండా చేశారన్నారు. పది కిలోమీటర్ల వరకు సర్వే లెన్స్ చేశారన్నారు .మన పొరుగు జిల్లా లలో బర్డ్ ఫ్లూ వ్యాధి ఉంది కాబట్టి ఆ జిల్లాల నుండి కోళ్ళు, గుడ్లు రాకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. వ్యాపారస్తులు కూడా తక్కువ ధరకు పక్క జిల్లాలల నుండి తీసుకువచ్చి అమ్మకాలు నిర్వహిస్తారని, ఆ జిల్లాల నుండీ వచ్చే గుడ్లు, కోళ్లు, మాంసం ఉత్పత్తులను పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రస్తుతం మన దగ్గర ఉన్న కోళ్ల కి ఎటువంటి ఇబ్బందిలేదని, అయితే వాటిని ఎక్కువ బాయిల్ చేసి తినడం మంచిదన్నారు. ఇతర జిల్లాల నుండి వాటిని మన జిల్లాలోకి రాకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. జిల్లాలోని పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది జిల్లాలోని అన్ని కోళ్ల ఫామ్స్ లను పరిశీలించి అక్కడ శానిటేషన్ , తీసుకుంటున్న రక్షణ చర్యలు, వ్యాక్సినేషన్ ను



పరిశీలిస్తున్నారన్నారు. జిల్లాలోని అన్ని కోళ్లకు వాక్సినేషన్ చేసి ప్రొటెక్షన్ లోనే ఉంచామన్నారు. ఎన్ని రక్షణ చర్యలు తీసుకున్నప్పటికీ వైరస్ లోడ్ అయితే ఇబ్బంది ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఇతర జిల్లాల నుండి రాకుండా చూడాలన్నారు. ఇందుకు రాపిడ్ రెస్పాన్స్ టీమ్ లవలె సర్వేలెన్స్ టీమ్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి మండలంలో రెండు నుండి మూడు టీములు ఏర్పాటు చేసి గట్టి నిఘా ఉంచామని,ఎక్కడైనా కోళ్లు చనిపోయి నట్లయితే ఆ రైతులను అప్రమత్తం చేస్తున్నామన్నారు. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీల చెక్ పోస్ట్ ల వద్ద పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బందిని విధుల్లో ఉంచడం జరిగిందన్నారు. ఇతర జిల్లా నుండి వచ్చే వాటిని పరిశీలించి చెక్ చేసి ఇబ్బంది లేకపోతే వాటిని జిల్లాలో అనుమతిస్తున్నామన్నారు. పశుసంవర్ధక, పోలీస్, రవాణా శాఖ అధికారులు సమన్వయంతో అన్ని చెక్ పోస్ట్ ల వద్ద గట్టి నిఘా ఉంచామని అనుమానం ఉండి సమాచారం అందిస్తే అరగంట లోపే పశుసంవర్ధక శాఖ అధికారులు అక్కడకు వచ్చి జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో చికెన్ షాపుల వారు ఎక్కడ నుంచి కొనుగోలు చేస్తున్నారే దానిని పరిశీలించాలన్నారు. గ్రామపంచాయతీ, మున్సిపల్ అధికారులు వారి పరిధిలోని చికెన్ షాపులను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి అక్కడి శానిటేషన్ ప్రక్రియను పరిశీలించి రక్షణ చర్యలు తీసుకోవడం వల్ల మన జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి రాకుండా అదుపులో ఉంచుకోవచ్చు నన్నారు. వారం పది రోజుల్లో బర్డ్ ఫ్లూ వ్యాధి పూర్తిస్థాయిలో అదుపులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని ఎందుకంటే వాతావరణంలో ఉష్ణోగ్రత స్థాయి పెరగడంతో వైరస్ చనిపోయే అవకాశం ఉందని అన్నారు . మనుషులకు కూడా వచ్చే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ చికెన్, గుడ్లను బాగా ఉడికించి తీసుకోవాలని సూచించారు. హొటల్స్, రెస్టారెంట్ లో కూడా పూర్తిగా బాయిల్ చేసిన వాటిని తీసుకోవాలన్నారు. గ్రామాలలో ఫ్లూ లక్షణాలు ఎవరికైనా ఉంటే వారి శాంపిల్స్ తీసి పరీక్షించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను, ఎక్కడైనా పక్షులు చనిపోతే వాటిని పూర్తిగా శానిటేషన్ చేయాలని, చనిపోయిన వాటి సమాచారాన్ని స్థానికంగా ఉండే పశు సంవర్ధక శాఖ అధికారులకు అందించాలని ఆదేశించారు. బర్డ్స్ ఫ్లూ వ్యాధిని ప్రతి ఒక్కరూ సీరియస్ గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వ్యాధి ప్రబలకుండా తీసుకుంటున్న జాగ్రత్త చర్యలపై పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ నరసింహులు వివరించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# రైతులు రసాయనాల వాడకాన్ని తగ్గించాలి

### ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

### విశిష్ట సంఖ్య కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి:జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ

**మహానంది జనవరి 11 సూర్య న్యూస్ :** రైతులు రసాయనిక పురుగు మందుల వాడకాన్ని తగ్గించుకోవాలని, ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు వరి పంటకు అవసరమైన మేరకే యూరియా ఎరువులు వాడాలని, విచక్షణారహితంగా ఎరువులు వాడితే పంటను పురుగులు , తెగుళ్లు అధిక స్థాయిలో ఆశించే అవకాశం ఉందన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని, దేశవాళీ వరి రకాలైన కుజు పటాలియా, శివన్ సాంబ, చిట్టి ముత్యాలు లాంటి తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ ఉన్న వరి రకాలను సాగు చేసి ఆహారంగా తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చునని తెలియజేశారు. రబీలో పంట నమోదు కార్యక్రమం దాదాపు పూర్తి అయిందని, నమోదు చేయించుకున్న రైతులు వెంటనే ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. సొంత పొలం కలిగి ఉన్న ప్రతి రైతుకు 11 అంకెల రైతు విశిష్ట సంఖ్యను ఇస్తున్నామని , దీని కొరకు రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాలకు, పొలం పాస్ బుక్కు, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుతో లింక్ అయిన మొబైల్ నెంబర్ కలిగిన ఫోన్ తో వెళ్లి, వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులకు మాత్రమే కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అయిన పీఎం కిసాన్ , పంట బీమా, పంట నష్టపరిహారం వంటి మొదలగు పథకాలు అందుతాయని, కావున రైతులు ఆలస్యం చేయకుండా తక్షణమే రైతు సేవ కేంద్రాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నరేంద్రా రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి, గాజులపల్లి పశువైద్యులు డాక్టర్ శివానంద్, వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనివాసరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు కృష్ణకాంత్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.





## 60 మంది హెూంగార్డ్స్ కు స్టడీ మెటీరియల్

# 13 పుస్తకాల సెట్ అందజేత

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 11సూర్య న్యూస్** 60 మంది హెూంగార్డ్స్ కు జరగబోయే కానిస్టేబుల్ పరీక్ష కు సంబందించిన స్టడీ-మెటీరియల్ 13 పుస్తకాలు సెట్ అందించిన కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ కాకినాడ జిల్లాలో ఈ జనవరి నెలలో జరిగిన పోలీస్ కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలలో (పి ఈ టి మరియు పి ఎం టి ) 60 మంది హెూంగార్డ్స్ ఉత్తీర్ణత సాధించారు. ఇది చాలా సంతోషకరం -జిల్లా ఎస్పీ,హెూం గార్డ్స్ కూడా పోలీస్ డిపార్ట్మెంట్లో కానిస్టేబుల్స్ వలే పని చేయుచున్నారు. ఈ 60 మంది హెూంగార్డ్స్ కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలన్న ఆశాభావం వ్యక్తం చేశారు. 60 మంది హెూంగార్డ్స్ కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్షకు కావలసిన13 పుస్తకములు కలిగిన స్టడీ- మెటీరియల్ ను కాకినాడ శ్యాం ఇన్స్టిట్యూట్ అధినేత శ్యాం ఉచితంగా అందజేశారు. జిల్లా ఎస్పీ ఈ స్టడీ- మెటీరియల్ అందించిన పోలీస్ ఎస్పై, కానిస్టేబుల్స్ రిక్రూట్మెంట్ శిక్షణ సంస్థ అయిన కాకినాడ శ్యామ్ ఇన్స్టిట్యూట్, అధినేత శ్యాం కి కృతజ్ఞతలు తెలియజేశారు. తమకు ఉచితంగా పి సి ఎగ్జామ్స్ మెయిన్స్ బుక్స్ కిట్ అందచేసినందుకు హెూంగార్డ్స్ జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎస్డీపీవో,ఎ ఎస్ పి మనీష్ దేవరాజ్ పాటిల్, ఎ ఆర్ డి ఎస్ పి శ్రీహరి మరియు ఆర్ ఐ హెూం గార్డ్స్ నరసింహమూర్తి పాల్గొన్నారు.






## తహశీల్దార్ కార్యాలయంలో అపేస్సా డైరీ ఆవిష్కరణ

**తాళ్ళపూడి ఫిబ్రవరి 11 సూర్య న్యూస్ :** తాళ్ళపూడి లోని తహశీల్దార్ కార్యాలయంలోఅపేస్సా డైరీ ఆవిష్కరణ ఇన్చార్జి తహసీల్దార్ శ్రీమతి భారతి చేతుల మీదుగా జరిగినది ఈ సందర్భంగా జిల్లా సహాయ గణాంక మరియు ఉప గణాంక అధికారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జోడాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సహాయ గణాంక అధికారుల సమస్యల పట్ల పోరాటం చేస్తూనే ఉంటామని అంటూ ప్రస్తుతం ఈ డైరీలో రాష్ట్ర మరియు జిల్లా ,గ్రామస్థాయి సమాచారం మొత్తం ఉంటుందని నిరుద్యోగ యువతీ యువకులకు అవసరమైన రాష్ట్ర సమాచారం మొత్తం అందుబాటులో ఉంటుందని సహాయ గణాంక అధికారులు పూర్తి స్థాయిలో చేయవలసిన పనులు కాలానుగుణ పట్టికలు, వర్షపాత వివరాలు, పంటకోత ప్రయోగాలకు సంబంధించి మొత్తం యావత్ డేటా అంతా ఈ డైరీలో నిక్షిప్తమై ఉన్నందున ప్రతి ఒక్కరికి ఉపయోగపడే డైరీ రూపకల్పన చేసిన రాష్ట్ర అపెస్సా వారికి ధన్యవాదములు తెలియ చేస్తున్నట్లు ఏ.ఏస్. ఓ జో డాల వెంకట్ ఒక ప్రకటన లో తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు సంజీవరావు ఇబ్రహీం సంతోష్, గ్రామ సర్వేయర్లు ప్రియా ప్రసాద్, ఇందు, గ్రామ రెవెన్యూ సహాయకులు నాగరాజు, అటెండర్ నాగేంద్ర పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డుకు మోక్షం

**కాకినాడ బ్యూరో/ పెద్దాపురం ఫిబ్రవరి 11 సూర్య న్యూస్** కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణ పనులను మంగళవారం చురుకుగా చేపట్టారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కృషితో రూ. 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రభుత్వ ఆసుపత్రి నుండి పోలీస్ స్టేషన్, వారపు సంత రహదారుల జంక్షన్ వరకు నిర్మాణ పనులను చురుకుగా కొనసాగిస్తున్నారు. ఈ పనులను పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప ఆదేశాల మేరకు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు బలుసు వాసు, అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, తొమ్మిదవ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంజుమల్ల బాలకృష్ణ లు పర్యవేక్షించారు. ఈ రహదారి గోతులు ఆయనతో ఉండి గర్భిణీ స్త్రీల ఆసుపత్రికి చేరుకోవాలంటే ఎంతో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ప్రజల కోరిక మేరకు రహదారి నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే చినరాజప్పకు వార్డు ప్రజలు, ఆసుపత్రి వైద్య సిబ్బంది అభినందనలు తెలిపారు.



## పదవ తరగతి విద్యార్థినిలకు రాత్రి తరగతులు...

# ప్రారంభించిన ఎంఈఓ సత్యనారాయణ

**పెదపూడి ఫిబ్రవరి 11సూర్య న్యూస్:** పెదపూడి మండలం గొల్లల మామిడాడ డీ కే ఆర్ బాలిక ఉన్నత పాఠశాలలో సోమవారం నుండి పదవ తరగతి పదవ తరగతి విద్యార్థినులు రాత్రిపూట చదువుకోవడం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని పెదపూడి మండల విద్యాశాఖాధికారి సి.వి.వి.సత్యనారాయణ ప్రారంభించడం జరిగిందని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్.వెంకట్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల లో చాలా పేద విద్యార్థినిలు చదువుతున్నారని, వారి ఇంటి వద్ద ప్రశాంతం గా చదువుకొనే పరిస్థితులు లేవని, విద్యార్థినిలకు సందేహాలు వస్తే ఇబ్బంది పడుతున్నారని అందుకే పాఠశాల ఆవరణలో విద్యార్థినిలను చదివించే ఏర్పాటు చేయాలన్న తల్లిదండ్రులు కోరిక మేరకు రాత్రి పూట చదివించే విధముగా ఏర్పాటు చేశామని తెలియజేసారు. ఇందుకు సహకరించి రాత్రిపూట విద్యార్థినిలను చదివించే బాధ్యత పాఠశాల సైన్స్ టీచర్ డి.దుర్గాకళ తీసుకోవడం చాలా గొప్ప విషయం అని ఆయన కొనియాడారు. అంతేకాకుండా ఈ పాఠశాల లో చదువుకున్న పూర్వ విద్యార్థుల సహకారం తో పాఠశాల అభివృద్ధి కి కృషి చేస్తున్నాము అనీ మధ్యాహ్న భోజనం లో ప్రతీ రోజు పెరుగును దాతల సహకారం తో ఏర్పాటు చేశామని పదవ తరగతి విద్యార్థుల కు ప్రతీ రోజు సాయంత్రం స్నాక్స్ ఏర్పాటు చేసామని ప్రధానోపాధ్యాయులు ఎస్. వెంకట రెడ్డి తెలియజేసారు. మండల విద్యా శాఖాధికారి సి.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థినిలకు రాత్రిపూట చదివించే అవకాశం ఏర్పాటు చేయడం పెదపూడి మండలం లోనే మొదటి ప్రభుత్వ పాఠశాల ఇదే నని బహుశా జిల్లా లో కూడా గొల్లల మామిడాడ కాశీ రత్నం బాలిక ఉన్నత ప్రభుత్వ పాఠశాలే మొదటి పాఠశాల అనీ, ఈ పాఠశాల ను తనకు దత్తత ఇవ్వడం చాలా ఆనందం గా ఉన్నదని తెలియజేసారు.



### సీతారామచంద్రస్వామి ఆలయమునకు విగ్రహాల ప్రతిష్టకు

## విరాళం అందించిన మొగిళ్ళ చిన్న వీరారెడ్డి

**అశ్వాపురం ఫిబ్రవరి 11 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో మార్చి 9వ తేదీన విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం కలదు ఈ కార్యక్రమానికి వివరాళంగా రామచంద్రపురం గ్రామ వాస్తవ్యులు మొగిళ్ళ చిన్న వీరారెడ్డి దంపతులు 20,116/- రూపాయలు విరాళంగా అందించి నారు. వారికి వారి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మర్రి మల్లారెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



### మాకు న్యాయం చేయాలంటూ

## బోరున విలపిస్తున్న గ్రామస్తులు

**విడవలూరు ఫిబ్రవరి 11 సూర్య న్యూస్** మండల పరిధిలో ని విడవలూరు గ్రామంలో సినిమా హాల్ సెంటర్ వద్ద రోడ్డు విస్తరణ పనులను అడ్డుకున్న గ్రామస్తులు. విస్తరణలో భాగంగా మా ఇల్లు పోతాయని మాకు కొన్ని రోజులు వ్యవధి ఇవ్వాలని రోడ్డు మీద బైఠాయించిన గ్రామస్తులు అధికారులు బతికేది ప్రజల మీదపేదోళ్లకి ఆపద వస్తే అధికారులు స్పందించరా ఎన్నికలప్పుడు వచ్చి ఓట్లు అడుగుతారు. ఇప్పుడు మేము బాధల్లో ఉంటే ఎక్కడున్నారు నాయకులు. మేము ఓట్లు వేస్తేనే కదా మీరు అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు ఎక్కడికి వెళ్లారు నాయకులు. మా సమస్యలు తీర్చమంటూ మండిపడ్డ గ్రామస్తులు. మాకు సమస్య వస్తే అధికారులు స్పందించరా ఆవేదన వ్యక్తం చేసిన గ్రామస్తులు. గ్రామ ప్రజలు రోడ్డుమీద బైఠాయించడంతో స్తంభించిన ట్రాఫిక్ సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులకు సర్దిచెప్పి ట్రాఫిక్ క్లియర్ చేసిన పోలీసులు మాకు రోడ్డు విస్తరణ అవసరం లేదు జరిగితే మేము ఇల్లు కోల్పోయి రోడ్డున పడతామంటూ ఆవేదన వ్యక్తపరుస్తున్న గ్రామస్తులు.



### సకాలంలో శిస్తు చెల్లించకపోతే...

## సివిల్ అండ్ క్రిమినల్ చర్యలు తీసుకుంటాం

### ఆలయ ఈవో సత్యనారాయణ

**పెదపూడి ఫిబ్రవరి 11సూర్య న్యూస్:** మండలం లో పుట్టకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మరియు దోమాడ వేణుగోపాల సమి వారి దేవస్థానం, సంపర శ్రీ జనార్ధన మరియు శ్రీముక్తేశ్వర స్వామి దేవస్థానం, చింతపల్లి శ్రీ వీరేశ్వర స్వామి దేవస్థానం కి సంబంధించిన కవుల రైతులు అందరూ దేవాలయాలకు కట్టవలసిన శిస్తు బకాయిలను వెంటనే చెల్లించవలెనని అలా చెల్లించని యెడల కవులు రైతులపై సివిల్ అండ్ క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని దేవాలయాలకు రావలసిన ఆదాయాన్ని ఇవ్వకపోవడం పై ఉన్నతాధికారులు ఇచ్చిన సూచనల మేరకు ఈ ప్రకటన చేయడం జరుగుతుందని కనుక దేవాలయానికి చెందిన కవుల రైతులందరూ బకాయిలు వెంటనే తప్పక చెల్లించవలెనని ఆలయ కార్య నిర్వహణ అధికారి వడ్డాది సత్యనారాయణ తెలిపారు.



### శివ స్వాముల ఆధ్వర్యంలో

## బిచ్చటన కార్యక్రమం

**దేవనకొండ ఫిబ్రవరి 11సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని శివాలయం శివ స్వాములు ఆధ్వర్యంలో బిచ్చటన మంగళవారం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి శివ స్వాములు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో దేవనకొండ టర్నింగ్ నందు శివ స్వామీ బిక్షాటన చేసి వచ్చిన కానుకలతో శ్రీశైల పాదయాత్రకులకు మరియు శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శివ స్వాములు తెలియజేశారు. ఈ సంవత్సరం కూడా ఐదు రోజులపాటు అనగా 16/02/25 నుండి 20/02/25 వరకు దేవనకొండ టర్నింగ్ ఆభయం ఆంజనేయ స్వామీ ఆలయం దగ్గర అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారు అన్నారు. ఎవరైనా దాతలు ఉంటే దేవనకొండ శివాలయ గురు స్వాములు, శివ స్వాములను సంప్రదించాలని వారు అన్నారు.



# యువతా..దేశ భవిష్యత్తు మీ చేతుల్లోనే...

### రహదారి భద్రత అందరి బాధ్యతగా గుర్తించి ముందడుగు వేయాలి..ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### భద్రమైన సమాజానికి సురక్షిత రహదారులు కీలకం...రహదారి భద్రత మాసోత్సవాల్లో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ ఫిబ్రవరి 11 సూర్య న్యూస్ :** దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తు.చ. తప్పకుండా పాటిస్తూ భద్రమైన సమాజం దిశగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు (జనవరి 16-ఫిబ్రవరి 15) సందర్భంగా ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానం-ఈట్ స్ట్రీట్ వద్ద జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర,, డీటీసీ ఎ మోహన్ అధికారులు తదితరులతో కలిసి రహదారి భద్రత వాకథాన్ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాకథాన్ బెంజ్ సర్కిల్ వరకు సాగింది. కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సాకారానికి రహదారి భద్రత కూడా అత్యంత ముఖ్యమని, యువతతో పాటు ప్రతిఒక్కరూ రహదారులను బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాల్సిన అవసరముందన్నారు. గతేడాది ఒక్క ఎన్టీఆర్ జిల్లాలోనే రోడ్డు ప్రమాదాల వల్ల 400 మందికి పైగా మరణించారంటే మన రహదారుల భద్రతపై ప్రతిఒక్కరూ ఆలోచించాల్సిన అవసరముందన్నారు. కేవలం వాహనాలను నడిపే వారు మాత్రమే కాకుండా దాదాపు 50 శాతం మరణాలు పాదచారులకు సంబంధించినవేనని వివరించారు. మనం రహదారులను సురక్షితంగా ఉపయోగించుకుంటే మనల్ని చూసి మిగిలినవారూ అదే దారిలో పయనిస్తారన్నారు. లైసెన్సు లేకుండా, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం సరికాదని.. మన భద్రత కోసమే వాటిని తప్పనిసరిగా ఉపయోగించాలనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఇంతగా అవగాహన కల్పిస్తున్నా బాధ్యత మరిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్ఫోర్స్మెంట్ కార్యకలాపాలను కూడా పకడ్బందీ అమలుచేస్తున్నామని.. రహదారి భద్రత దిశగా చేపడుతున్న కార్యక్రమాల్లో భాగమవుతున్న వివిధ శాఖల అధికారులు, ఎన్జీవోలు, ప్రైవేటు సంస్థలకు అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. అంతే భద్రంగా ఇంటికెళ్లాలి: వీఎంసీ ధ్యానచంద్ర హెచ్ఎంఇంటి నుంచి ఎంత భద్రంగా బయటికి వచ్చామో అంతే భద్రంగా ఇంటికి వెళ్లి, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలంటే ప్రతిఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర అన్నారు. రహదారి భద్రతకు ఇంజనీరింగ్ పరంగా వివిధ చర్యలు తీసుకుంటున్నామని.. వీటికి తోడు ప్రజలు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ధ్యానచంద్ర కోరారు. డీటీసీ ఎ.మోహన్ మాట్లాడుతూ ప్రమాదం జరిగాక బాధపడేకంటే, జరక్కుండా జాగ్రత్తపడటం అత్తుత్తమమని, రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రవాణా, రహదారులు- భవనాలు, పోలీస్, ట్రాఫిక్ తదితర విభాగాల అధికారులతో ఎప్పటికప్పుడు రహదారి భద్రతా కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాదచారులు కూడా ఎక్కడపడితే అక్కడ రోడ్డును దాటకుంటా ట్రాఫిక్ సూచనలు పాటించాలని సూచిం చారు. ఇప్పుడు నేర్చుకున్న విషయాలను జీవితాంతం గుర్తుపెట్టుకోవాలని డీటీసీ మోహన్ అన్నారు. కార్యక్రమంలో ఏపీఎన్జీజీవో నేతలు కేవీ శివారెడ్డి, ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు రహదారి భద్రత నియ మాలను తప్పనిసరిగా పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. సరైన అవగాహన ఏర్పరచుకొని రహదారి భద్రత ప్రాధాన్యాన్ని గుర్తించి, ఆచరించాలని సూచించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో కీలక భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో డీఎంహెచ్వో డా. ఎం.సుహాసిని, జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, ఆర్టీవోలు ఆర్.ప్రవీణ్, కె.వెంకటేశ్వరరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎ.ఉదయ శివప్రసాద్, వై.నాగేశ్వరరావు, కె.శివరామగౌడ్, రవాణా శాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షులు ఎం.రాజుబాబు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పీబీ సిద్ధార్థ, కేబీఎన్, శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల, ఎస్ఆర్ఆర్-సీవీఆర్ డిగ్రీ కళాశాల తదితర విద్యాసంస్థల విద్యార్థులు, రవాణాశాఖ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# సైబర్ మోసాల పై యువత... అప్రమత్తంగా ఉండాలి

**సైబర్ క్రైమ్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి**

**సైబర్ ఫిర్యాదుల కోసం 1930 కి కాల్ చేయండి: జిల్లా కలెక్టర్ -డీకే బాలాజీ**

**కృష్ణా/ మచిలీపట్నం ఫిబ్రవరి 11సూర్య న్యూస్ :** సైబర్ మోసాల పై యువత అవగాహనతో పాటు అప్రమత్తత అవసరమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



అన్నారు.ప్రపంచ సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ చాంబర్ లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైబర్ మోసాలపై ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెల రెండవ మంగళవారం ప్రపంచ వ్యాప్తంగా సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.ముఖ్యంగా .డిజిటల్ అరెస్ట్, కేవైసి & ఓ.టి.పి, నెట్ బ్యాంకింగ్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ స్కామ్,లాటరి స్కామ్స్, క్రెడిట్ & డెబిట్ స్కామ్స్, ఫిషింగ్, ఫేక్ యాప్స్, లోన్ స్కామ్స్, వర్క్ ఫ్రం హెూం స్కామ్స్, జాబ్ స్కామ్స్, యు.పి.ఐ. స్కామ్స్, లోన్ స్కామ్ వంటి వాటికి సంబంధించి ఎక్కువ సైబర్ మోసాలు జరుగుతుంటాయని తెలిపారు. స్కైబర్ మోసాలకు సంబంధించి ఇంటర్నెట్ భద్రతా సూచనలను ప్రతీ ఒక్కరూ పాటించాలని అన్నారు. ముఖ్యంగా ఓటిపి ఆధార్, పాన్ లేదా బ్యాంకు వివరాలను కాల్స్ ద్వారా ఎప్పుడూ వెల్లడించ కూడదన్నారు. అనధికారిక ఆధార్ చెల్లింపు నోటిఫికేషన్లపై జాగ్రత్త వహించాలని, కెవైసికేవైసి నవీకరణల పేరుతో పాన్, ఆధార్ లేదా బ్యాంకు వివరాలు అడిగే అనధికార సంఖ్యల నుంచి లింకులను ఎప్పుడూ క్లిక్ చేయరాదన్నారు.వ్యక్తిగత సమాచారం లేదా డబ్బు అడిగే అనధికార కాల్స్ కు ఎప్పుడూ స్పందించకూడదని తెలిపారు. పేమెంట్స్ స్వీకరించడానికి క్యూఆర్ కోడ్స్ స్కాన్ చేయడం లేదా ఓటిపి/ పిన్ (ఓటీపీ /పిన్ ) లను పంపడం చేయరాదని, ఇవి మోసగాళ్లు స్కామ్ కోసం ఉపయోగించుకుంటారని తెలిపారు. టెలికాం శాఖ లేదా ట్రాయ్ (ట్రై ) నుండి వచ్చే వాయిస్ కాల్స్ ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోకూడదని అన్నారు. ఆన్ లైన్ లో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని, డిజిటల్ ఐడెంటిటీ రక్షించుకోవాలని,అసలైన కొరియర్ సేవలు, బుక్ చేయని పార్సెల్ కోసం ఫీజు చెల్లించమని అడగడం, అధిక రాబడులు కలిగిన ఆన్ లైన్ పెట్టుబడుల ఆఫర్లను నమ్మవద్దన్నారు.మీ మొబైల్లోని యాప్స్ క్రమం తప్పకుండా సమీక్షించుకోవాలన్నారు. ఉపయోగం కాని యాప్స్ ను తక్షణమే తొలగించుకోవలన్నారు.ఎటువంటి ప్రభుత్వ సంస్థలు (పోలీస్,సి.బి.ఐ, ఈడి) వీడియో లేదా వాయిస్ కాల్స్ ద్వారా ఎటువంటి దర్యాప్తు చర్యలు కానీ లేదా అరెస్టు కానీ చేయలేవని, సున్నితమైన లావాదేవీల కోసం పబ్లిక్ వైఫై ని ఉపయోగించుకోకూడదని తెలిపారు. సైబర్ ఫిర్యాదుల కోసం 1930 కి కాల్ చేయటం కాని లేదా (%ఃఃఃఃఎఎవతీఎతీఅఎవ. స్త్రశీజ.ఱఅ%) ఉపయోగించుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు.అనంతరం సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించేలా అవగాహన పోస్టర్లను కలెక్టర్ విడుదల చేశారు.సమావేశంలో డిఆర్ఓ కె. చంద్రశేఖరరావు, ఎన్ఐసి ఏడిఐఓ సెల్వినా, సైబర్ క్రైమ్ సిఐ వెంకటేష్ ,కలెక్టరేట్ ఏవో, సెక్షన్ సూపరిండెంట్లు ,సిబ్బంది పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికులు అందరూ ఈ - శ్రామ్ పోర్టల్‌లో నమోదు చేసుకోండి

**ఎంపీడీవో అల్లా బకాష్, ఇవోఆర్డి బాలన్న**

**చిప్పగిరి ఫిబ్రవరి 11 సూర్య న్యూస్** మండలంలో ఉన్న అసంఘటిత కార్మికులందరికీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీమా వర్తించే విధంగా ఈ శ్రామ్ పోర్టల్ యాప్ తీసుకొచ్చిందని



ఎంపీడీవో అల్లా బకాష్, ఈఓఆర్డి బాలన్న తెలిపారు. మంగళవారం మండల కార్యాలయంలో ఆలూరు కార్మికుల(లేబర్) కార్యాలయ అధికారినీ కనకలక్ష్మీ ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్క అసంఘటిత కార్మికులందరూ కూడా ఈ శ్రమ పోర్టల్ లో ఉచితంగా నమోదు చేసుకోవచ్చని, ఈ శ్రామ్ పోర్టల్ లో నమోదు చేసుకుంటే వచ్చే భీమా ప్రయోజనాలను వివరించారు. ఈ శ్రామ్ నందు నమోదు చేసుకున్న వారికి యూనివర్సల్ ఐడెంటిఫికేషన్ నెంబరు ఇవ్వబడుతుందన్నారు.ఈ కార్డు ఉంటేనే ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక భద్రతా పథకాలు, వివిధ సంక్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద ఏదైనా ప్రమాదం జరిగితే రెండు లక్షల ప్రమాద బీమా లేక అంగవైకల్యం కలిగినప్పుడు వర్తిస్తుందన్నారు. 16 సంవత్సరాలు నుండి 59 సంవత్సరాలు వయసు కలిగిన వారు నమోదు చేసుకోవచ్చన్నారు. వ్యవసాయ కూలీలు, చిన్న కారు,రైతులు, చిరు వ్యాపారులు, రిక్షా కార్మికులు, బీడీ కార్మికులు, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, హమాలీలు, కిరాణా దుకాణాల్లో పనిచేసేవారు వీరందరికీ కూడా అర్హత ఉందన్నారు.నమోదు చేసుకోవడానికి కేవైసీ కలిగిన ఆధార్ కార్డు, ఆధార్ తో ఆసంధానమైన మొబైల్ ఫోన్ నెంబరు, ఇవ్వాలన్నారు. సచివాలయాలు, సిఎస్సి సెంటర్లలో వివరాలు తెలుసుకొని నమోదు చేసుకోవచ్చన్నారు. నమోదు చేసుకున్నటకు ఎలాంటి రుసుము అవసరం లేదన్నారు. పంచాయతీ కార్యదర్శి ప్రమీల, ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ రాంప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ రఘు పాల్గొన్నారు

# పోర్టు వెనక్కిచ్చేసినా కేసులు కేసులే

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 11సూర్య న్యూస్ :** కాకినాడ పోర్టును కబ్జా చేసి మళ్లీ తిరిగి ఇచ్చేశారన్న ప్రచారం జరుగుతోంది అయితే కేసులు మాత్రం అంత తేలికగా వదిలి పెట్టే అవకాశాలు లేవు కేసును కొనసాగించేందుకే సీఐడీ నిర్ణయించుకుంది. వైవీ సుబ్బారెడ్డి



కుమారుడు విక్రాంత్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై సీఐడీ చాలా కఠినంగా వ్యవహరిస్తోంది. వాటాలను అరబిందో రియాలిటీ అండ్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్‌కు బదిలీ చేయించేందుకు బెదిరింపులకు పాల్పడింది విక్రాంత్ రెడ్డేనని సీఐడీ హైకోర్టుకు తెలిపింది.2020లో కాకినాడ సీ పోర్టుతో పాటు కాకినాడ సెజ్‌కు సంబంధించిన వాటాలపై హక్కులను వదులుకోవాలని పోర్ట్ ప్రమోటర్ కేర్ రావును తన ఇంటికి పిలిచి మరీ విక్రాంత్ బెదిరించారని సీఐడీ హైకోర్టుకు తెలిపింది. కాకినాడ సీ పోర్టుకు రూ.3,666 కోట్లు, కాకినాడ సెజ్‌కు కూడా నష్టం చేకూర్చేలా చేశారని సీఐడీ స్పష్టంచేసింది. అంతే కాదు ఎడిటింగ్ సంస్థతో కుమ్మక్కు అయి తప్పుడు నివేదికలు రెడీ చేయించడం వాటితో నోటీసులు ఇప్పించడం లాంటివన్నీ ఆయన కనుసన్నల్లోనే జరిగాయన్నారు.ఈ వ్యవహారంలో పోర్టును తిరిగి కేవీరావు ఔరో రియాలిటీ ఇచ్చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. అయితే కేసును మాత్రం సీఐడీ వదిలి పెట్టే అవకాశం లేదు ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. చాలా మంది ముందస్తు బెయిల్స్ కోసం ప్రయత్నిస్తున్నారు. న్యాయపరమైన అవకాశాలు ముగించిన తర్వాతనే పోలీసులు చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# అంగన్వాడి పిల్లలకు మంచి పోషకాహారం అందించాలి

**వారి పొడవు , బరువు కొలతలు పోషణ ట్రాకర్ లో పొందుపరిచే చర్యలు తీసుకోవాలి**

**గ్రోత్ మానిటరింగ్ అవగాహన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య**

**కర్నూలు ఫిబ్రవరి 11సూర్య న్యూస్ :** అంగన్వాడి పిల్లలకు సక్రమమైన పోషకాహారాన్ని అందించాలని, వారి వారి







వయసుకు తగ్గ పొడవు ,బరువు కొలతలు సక్రమముగా తీసుకొని పోషణ ట్రాకర్ లో ఎక్కించాలని , వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య అంగన్వాడి సిబ్బందిని ఆదేశించారు.మంగళవారం ఉదయం వెల్దుర్తి , కోడుమూరు , కర్నూలు ప్రాజెక్టుల అంగన్వాడి కార్యకర్తలు ,సూపర్వైజర్లు ,సిడిపివోల శిక్షణ కార్యక్రమం ను జాయింట్ కలెక్టర్ బి .నవ్య జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. పిల్లల వయసుకు తగ్గ బరువు , పొడవు లను కొలిచి జిల్లా జాయింట్ కలెక్టర్ కు చూపించారు .ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అంగన్వాడి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ మన రాష్ట్రం దేశంలోని అన్ని రాష్ట్రాలతో పోల్చినప్పుడు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, గర్భిణులకు, బాలింత లకు మంచి పోషకా హారాలను అందిస్తోందని కావున మన రాష్ట్ర పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉండాలని ఆ విధంగా అంగన్వాడి సిబ్బంది మొత్తం కృషి చేయాలని ఇందులో ఎటువంటి తప్పులు పొరపాట్లు జరగరాదని ఆదేశించారు. అంగన్వాడి పిల్లల వయసుకు తగిన పొడవు , బరువు సక్రమంగా రికార్డు చేసి పోషణ ట్రాకర్ లో పొందుపరచాలని ఆదేశించారు.ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ నిర్మల... మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడి సిబ్బంది అందరూ పిల్లల కొలతలు తీసుకొని అవి వారి వయసుకు తగ్గ విధంగా ఉన్నవా లేవా పరీక్షించుకోవాలని ఏమైనా అనారోగ్య సమస్యలు ఉంటే స్థానికంగా ఉన్న ఆరోగ్య కేంద్రాల తెలియజేయాలని, వారి సూచనలు మేరకు వారికి ఆరోగ్యపరమైన తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యాలు బాగుగా ఉండే విధంగా ప్రతిరోజు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలకు ప్రతిరోజు ఆరోగ్య సూత్రాలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లల బరువు , పొడవులు కొలిచే సాధనాలైన ఇన్ఫెంటో మీటర్ , స్టిడో మీటర్ ద్వారా ప్రత్యక్షంగా పిల్లల బరువు పొడవు కొలుచు విధానాన్ని చూపించారు. పోషణ ట్రాక్టర్ పిల్లల పొడవు బరువు నమోదు చేసే విధానాన్ని వివరించారు.ఈ అవగాహన కార్యక్రమానికి కోడుమూరు, వెల్దుర్తి, కర్నూలు ప్రాజెక్టు లకు చెందిన సిడిపిఓ లు వరలక్ష్మమ్మ, అనురాధమ్మ ,మద్దమ్మ ,బాలమ్మ , నరసమ్మ మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 17వ తేదీ వరకు రంగనాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 11 సూర్య న్యూస్ :** పట్టణంలోని చారిత్రక ప్రాశస్త్యం గల శ్రీ భూ గోదా సమేత శ్రీ రంగనాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 11వ తేదీ



నుంచి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ వంశపారం ధర్మకర్త శ్రీరాం బదరీ నారాయణ, ఆలయ కార్య నిర్వహణ అధికారి సి జయప్రకాష్ బాబులు తెలిపారు. 11వ తేదీ మంగళవారం ఉదయంస్వామి వారిని పెళ్లి కుమారుని చేయుట సాయంత్రం విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, ధ్వజారోహణ తదితర కార్యక్రమాలు, 12వ తేదీ బుధవారంసాయంత్రం ఐదు గంటలకు దేవేరులతో స్వామి వారి ఎదురుకోల ఉత్సవం, ఏడు గంటలకు శ్రీ స్వామివారి కళ్యాణ మహెూత్సవం నిర్వహించబడును 13వ తేదీగురువారం ఉదయం నిత్య హెూమం బలిహరణ సాయంత్రం స్వామివారి గరుడసేవ, 14వ తేదీ శుక్రవారం రాత్రి స్వామివారి రథోత్సవం,15వ తేదీ శనివారం ఉదయం కొట్నాలు, చక్ర తీర్థం, తిరువంజోత్సవం సాయంత్రం మహా పూర్ణాహుతి ధ్వజా అవరోహణం, 16వ తేదీ ఆదివారం సాయంత్రం ద్వాదశ ప్రదక్షిణాలు, ద్వాదశనైవేద్యాలు,17వ తేదీ సోమవారం రాత్రికి స్వామివారి పవళింపు సేవ కార్యక్రమాలతో స్వామివారి వార్షిక కళ్యాణ మహెూత్సవాలు ముగుస్తాయని తెలియజేశారు.ఈ కార్యక్రమాల్లో యావన్మంది భక్తులు పాల్గొని శ్రీ రంగనాథుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

# రొటీన్ వాక్సిన్ పై సమీక్ష సమావేశం

**కావలి ఫిబ్రవరి 11 సూర్య న్యూస్** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వాక్సినేషన్ అధికారి అయినటువంటి డాక్టర్ ఏ .ఉమామహేశ్వరి కావలి డివిజన్ విసిట్ లో భాగంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ కావలి



ఆఫీస్ ప్రాంగణంలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ ఏ ఉమామహేశ్వరి మాట్లాడుతూ రొటీన్ వ్యాక్సిన్ హౌస్ టు హౌస్ సర్వే చేసి గర్భవతులు అయినటువంటి మహిళలకు మరియు పురిటి బిడ్డలకు గుర్తించి తగు సమయంలో వేయవలసినటువంటి వ్యాక్సిన్లు తప్పనిసరిగా వారికి వెయ్యవలసిన సందర్భంగా ఏఎన్ఎం లకు మరియు ఆశలను చెప్పడం జరిగినది. సరైన టైంలో వ్యాక్సిన్లు వేసుకోవడం వలన అనేక వైకల్యాలు నుండి బైట పాడుతారు అని తెలియచెప్పటం జరిగింది.ఈ కార్యక్రమం లో డిప్యూటీ డిఎంహెచ్వో. డాక్టర్ పి.బ్రిజిత, అర్బన్ మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీశ్రీశ్రీ రాజయోగానంద గీతామందిర ద్వాదశ వార్షికోత్సవం

**పత్తికొండ ఫిబ్రవరి 11సూర్య న్యూస్** అశాంతికి కారణం అజ్ఞానమని ఆత్మ జ్ఞానమే మోక్ష కారకమని ఉరవకొండ గవిమఠం పీఠాధిపతులు డాక్టర్ శ్రీశ్రీశ్రీ కరిబసవ రాజేంద్ర మహా స్వామీజీ ఉద్బోధించారు. పత్తికొండ మండలం, పెద్ద హుల్తి గ్రామంలో వెలసిన శ్రీరాజయోగానంద గీతామందిరం ద్వాదశ వార్షికోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పీఠాధిపతులు, మఠాధిపతులచే వేదాం త మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీలు ప్రవచిస్తూ ఈనాడు సమాజానికి ఎదురవుతున్న అనేక సవాళ్ళను అధిగమించాలంటే సనాతన ధర్మ వ్యాప్తియే మార్గమని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో లత్తవరం శ్రీ ఉమామహేశ్వర పీఠాధ్యక్షులు ప్రణవానందగిరి స్వామి, ఉరవకొండ గవిమఠము పీఠాధిపతులు కరిబసవ రాజేంద్ర మహాస్వామి, శంకరానందగిరి సేవాశ్రమము కొక్కెరచేడు శ్రీ గురు చరణానందగిరి మాతాజీ, శ్రీ కాశినాయన అన్నదానఆశ్రమం








నిత్యానంద భారతి స్వామి, చాగలమర్రి వేదాంత ఫౌండేషన్ శివరామానంద ఆశ్రమం శ్రీ అభినవ శంకరానందగిరి స్వామి, రాయదుర్గం శ్రీ రాజవిధ్యానందాశ్రమం పీఠాధిపతులు శ్రీ వాసుదేవానంద స్వామి, విశాఖపట్నం అనాధీశ్వర పీఠాధిపతులు శ్రీ శివానంద మాతాజీ, శ్రీ చిన్మయ మిషన్ కర్నూలు బాధ్యులు స్వామిని సుప్రేమానంద, ఉమామహేశ్వర పీఠం మఠాధిపతి మహేశ్వరానందగిరి స్వామి, తిరుపతి తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆశ్రమ అధ్యక్షులు ఎస్. శ్రీనివాసానంద స్వామి , కార్యదర్శి భీమలింగారెడ్డి, కోశాధికారి కారుమంచెప్ప, వెంకటేశ్వర్లు, హుల్తెన్న , శేఖర్, నాగరాజు తోపాటు వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ముందుగా గోమాతకు విశేషపూజలు నిర్వహించి, స్వామీజీలను అందరినీ రెండు వాహనాలలో పురవీధులగుండా ఊరేగింపు నిర్వహించారు

# శ్రీశైల మహా క్షేత్రానికి కాలినడకన వచ్చే భక్తులకు విస్తృత ఏర్పాట్లు

**అటవీ మార్గంలో గుర్తించిన 12 ప్రదేశాల్లో మౌలిక వసతులు**

**నంద్యాల /శ్రీశైలం బ్యూరో ఫిబ్రవరి 11సూర్య న్యూస్**

మహాశివరాత్రి పర్వదిన సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీశైల మహాక్షేత్రానికి లక్షలాది భక్తులు కాలినడకన వస్తున్న నేపథ్యంలో అటవీ మార్గంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు







తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం శ్రీశైలంలోని కైలాస ద్వారం నుండి అటవీ మార్గంలోని తుమ్మల బైలు, పెచ్చేరువు, నాగులూటి గూడెం, వెంకటాపురం వరకు ప్రయాణిస్తూ ఏఏ ప్రదేశాల్లో ఎలాంటి ఏర్పాట్లు చేయాలన్న అంశాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కె. శ్రీనివాసరావు, డీఎఫ్ఓ అబ్దుల్ రవూఫ్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు. తుమ్మలబైలు నుండి పెచ్చేరువుకు వెళ్ళే అటవీ మార్గంలో పెద్ద పులి పాద ముద్రలను కలెక్టర్ పరిశీలించి సంబంధిత వివరాలను అటవీ సిబ్బంది నుండి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ వెంకటాపురం నుండి కైలాస ద్వారం వరకు 46 కిలోమీటర్ల మార్గంలో భక్తులు కాలినడకన ప్రయాణించాల్సి ఉంటుందని ఈ మేరకు గుర్తించిన 12 ప్రదేశాల్లో భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, షెడ్, భోజన వసతి, వైద్య సదుపాయం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రధానంగా భక్తులు కాలినడకన ప్రయాణించే అటవీ మార్గమంతా కోర్ కోర్ టైగర్ రిజర్వ్ ప్రాజెక్ట్ క్రిందకు వస్తున్న నేపథ్యంలో పర్యావరణాన్ని పరిరక్షించుకునే బాధ్యత కూడా మనందరిపై ఉందన్నారు. కాలినడకన వచ్చే భక్తులకు ప్రధానంగా నీటి అవసరం ఉంటుందని 2 లీటర్లు, 5 లీటర్ల క్యాన్లలో నీటిని తీసుకువెళ్లేందుకు అటవీ సిబ్బంది అనుమతి ఇస్తున్నారని... తీసుకెళ్లిన పదార్థాలను ఎక్కడంటే అక్కడ పారేయకుండా ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలోనే వేసేలా భక్తులకు సూచనలు ఇస్తున్నామన్నారు. అటవీ మార్గంలో భక్తులు అస్వస్థతకు గురైతే వారిని ఏ విధంగా బయటికి తీసుకువచ్చి వైద్యం అందించేందుకు అవసరమైన అంబులెన్సులు, ఇతర వైద్య పరికరాలను సిద్ధంగా ఉంచుకునేలా వైద్య సిబ్బందికి ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం మహా క్షేత్రానికి వచ్చే భక్తులు శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్లను సంతృప్తికరంగా దర్శించుకునేలా పటిష్టమైన ఏర్పాట్లు చేసేందుకు సోమవారమే మంత్రుల బృందం సమీక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేసిందని కలెక్టర్ తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు దాదాపు 8 నుండి 10 లక్షల మంది భక్తులు నేపథ్యంలో ఎలాంటి తొక్కిసలాటలు లేకుండా పటిష్ట ప్రణాళిక రూపొందించుకుని ఆ మేరకు వసతులు కల్పిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో జరుగుచున్న అవినీతి..!

**ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం**

**ప్రభుత్వ మార్చరీలో డెడ్ బాడీ కుటుంబీకులకు అందజేయడానికి డబ్బులు డిమాండ్**

**తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి**

**రాజమహేంద్రవరం (సిటీ ) ఫిబ్రవరి 11సూర్య న్యూస్:** సెంట్రల్ జైలు రోడ్డులో గల ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి లో జరుగుచున్న అవినీతి, డాక్టర్ల నిర్లక్ష్యం, అవినీతి లేని





నాణ్యమైన వైద్యం ప్రజలందరికీ అందించాలని ప్రజల తరఫున తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ముందుగా మహాత్మా గాంధీ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన చేసినారు అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్నెంట్ సూర్యప్రభ ని కలిసి హాస్పిటల్లో జరుగుతున్న అవినీతి ఆరోపణలు, అవకతవకలపై కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ మార్చరీలో డెడ్ బాడీ కుటుంబీకులకు అందజేయడానికి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని అంబులెన్స్ యజమానులు రింగుగా ఏర్పడి ప్రజలను దోపిడీ చేస్తున్నారని వీల్ చైర్ లో పేషెంట్ ని హాస్పిటల్ లోపలికి తీసుకు వెళ్లడానికి డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే పేషెంట్లకు మందులు సరిగా ఇవ్వడం లేదనిడాక్టర్లు సరిగా సమయపాలన చేస్తూ డ్యూటీ చేయడం లేదని పేషంట్లను డాక్టర్లు ప్రైవేట్ హాస్పిటల్ లేదా సొంత క్లినిక్స్ కి రిఫర్ చేస్తున్నారని డయాలసిస్, ఎంఆర్ఐ స్కానింగ్, వెంటిలేటర్స్ వంటి ఎక్విప్మెంట్ సరిగా పనిచేయడం లేదనీ డబ్బులు ఇచ్చిన వారికి మాత్రమే టెస్టులు చేసి రిపోర్ట్ లు ఇస్తున్నారని హాస్పిటల్ లో రేడియాలజిస్ట్ ల కొరత ఎక్కువగా ఉందనిహాస్పిటల్లో మెడికల్ షాప్ కోసం రాజమండ్రి సిటీ మరియు రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యేలు దెబ్బలాడుకోవడం హాస్యాస్పదంగా ఉందని రాజమండ్రి సిటీ మరియు రూరల్ ఎమ్మెల్యేలు పోగొట్టిన మెడికల్ కాలేజీ పీజీ సెంటర్ ని తక్షణం వచ్చేటట్టు ఎమ్మెల్యేలు చూడాలనిప్రైవేట్ కార్పొరేట్ కాలేజీ, హాస్పిటల్స్ కి తొత్తులుగా మారవద్దని కోరినారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లా షరీఫ్, పట్నాల శ్రీనివాస్, మోతా శారద, బెజవాడ రంగారావు, దేశి రెడ్డి బలరాం నాయుడు, బి. చంద్ర రావు, బిల్డర్ బాబి, దొంతుమళ్ల రామ్ కుమార్, డాక్టర్ వడయార్, డాక్టర్ వడయార్ శ్రీనివాస్, కిషోర్ జైన్, నిడదవోలు ఎం.వి భద్రం, మురళి, కొవ్వూరు బుచ్చిబాబు, సక పుల్లారావు, బర్రె సుబ్రహ్మణ్యం, ఉమాదేవి తోపాటు తూర్పుగోదావరి జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి నీటి ఫిర్యాదులు వస్తే సహించే ప్రసక్తే లేదు...

**కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి**

**డోన్ ఫిబ్రవరి 11 సూర్య న్యూస్** పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్లో నియోజకవర్గ అధికారులతో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి శనివారం వివిధ





శాఖలకు సంబంధించిన ప్రభుత్వ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఆయన అధికారులతో వేసవి కాలంలో తాగునీటి సమస్యపై చర్చించారు. నీటి కొరతకు సంబంధించి ఫిర్యాదులు వస్తే సహించేది లేదని అధికారులకు స్పష్టంగా తెలిపారు. అలాగే ఫారెస్ట్, రెవెన్యూ, హైవే అథారిటీస్,మెగా ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పైప్లైన్ పనులను వేగంగా పూర్తిచేసి, మార్చి మొదటి వారంలో నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పనుల్లో జాప్యం జరిగితే అంగీకరించబోమని,ఎవరూ దానికి కారణాలు చెప్పరాదని హెచ్చరిస్తూ పనులపై ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు తాగునీరు అందించడంలో సమన్వయ లోపం పేరుతో సమర్థనలు చెప్పినా అంగీకరించమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, మెగా ఇంజినీరింగ్, ఎన్హెచ్ 340బీ, అటవీ మరియు రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి వచ్చే వేసవికాలంలో నీటి సమస్యలు లేకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

# అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న హీరో సాయి ధరమ్ తేజ్

**ప్రతి అనుభవమూ జీవితంలో ఒక గుణపాఠమే: సాయి ధరమ్ తేజ్**

**నంద్యాల ఫిబ్రవరి 11సూర్య న్యూస్:** ప్రతి వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలి అని సినీ హీరో సాయి ధర్మతేజ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం సినీ హీరో సాయి



దుర్గతేజ్ అహోబిలం లక్ష్మి నరసింహ స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. సాయిధర్మతేజ్ మాట్లాడుతూ ఆలయ పూజారులకు, సిబ్బందికి, పోలీస్ శాఖ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. దేవస్థానం అధికారులు హీరో సాయి ధరమ్ తేజ్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన పలు పూజల్లో పాల్గొన్నారు. ఆయనను కలిసిన ఆళ్లగడ్డ నియోజవర్గ జనసేన సమన్వయకర్త మైలేరి మల్లయ్య అనంతరం విలేకరులతో మాట్లాడారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించడంవల్ల ప్రతిఒక్కరు క్షేమంగా గమ్యస్థానాలు చేరుకోవచ్చని చెప్పారన్నారు. సినీ హీరో సాయి ధర్మతేజ్ గత 2021 సంవత్సరంలో మోటార్ సైకిల్ స్కిడ్ కావడంతో రోడ్డు ప్రమాదంలో గాయపడినప్పుడు హెల్మెంట్ కాపాడిందని అన్నారన్నారు. హెల్మెంట్ పెట్టుకుని డ్రైవ్ చేయకుంటే సాయి ధర్మ తేజ్ నేడు మన మధ్యన ఉండేవారు కాదని, ఆ భగవంతుడి ఆశీస్సులతో హెల్మెంట్ వాడడంతో క్షేమంగా భయటపడ్డానని తెలిపారు. ఆయన అనుభవాలను తెలియజేసి ప్రజలకు హెల్మెంట్ వాడకంపై అవగాహన కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి అనుభవమూ జీవితంలో ఒక గుణపాఠమే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు అంజి, జనసేన నాయకులు రాము, ప్రేమ్ కుమార్, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, దేవా ఆంజనేయులు, నరేంద్ర యాదవ్, మాబుహుస్సేన్, రామ్ చరణ్ యువత కర్నూలు జిల్లా అధ్యక్షులు రవి, పిడతతల సుధాకర్, మైలారు శ్రీరాములు, దేవా ఆంజనేయులు, జనసేన, టిడిపి తదితర నాయకులు పాల్గొన్నారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుంది

**ఆర్టీసీ డిఎం సత్యనారాయణ**

**ధర్మవరం ఫిబ్రవరి 11 సూర్య న్యూస్** ధర్మవరం రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందని ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ, జిల్లా రెడ్క్రాస్ ఉపాధ్యక్షులు పోలా ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఆధ్వర్యంలో డిపో ఆవరణములో రక్తదాన శిబిరమును నిర్వహించారు. ఈ శిబిరానికి ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ, స్థానిక యువర్స్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ సహాయ సహకారాలతో సమన్వయంతో నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లకు కన్ను అతి ముఖ్యమైన భాగము అని, ప్రయాణికులను సుఖవంతంగా చేర్చడానికి, కన్ను అతి ప్రధానమైనదని తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాల భాగంగా ఈ రక్తదాన శిబిరమును నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా డ్రైవర్లకు రక్తదానము పై అవగాహన కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి డ్రైవరు కంటి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కూడా తెలపడం



జరిగిందని తెలిపారు. తదుపరి శ్రీ సత్యసాయి జిల్లా రెడ్ క్రాస్ సంస్థ జిల్లా ఉపాధ్యక్షులు పోలా ప్రభాకర్, జిల్లా కార్యదర్శి విశ్వనాథ్, జిల్లా కోఆర్డినేటర్ రమేష్, రిటైర్డ్ కంటి వైద్యాధికారి డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థలు రక్త సేకరణ అనే కార్యక్రమం అతి ముఖ్యమైనదని, రక్తదానంపై తాము ఇప్పటికే పలుచోట్ల ప్రజలకు యువతి యువకులకు అవగాహన సదస్సును కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో 22 మంది ఆర్టీసీ సిబ్బంది రక్తదానం చేయడం నిజంగా గర్వించదగ్గ విషయమని తెలిపారు. ప్రతి శిబిరంలో రెడ్ క్రాస్ సంస్థతో పాటు స్థానికంగా ఉన్న యువర్స్ ఫౌండేషన్ వారితో కూడా సమన్వయంతో తాము సేవా కార్యక్రమాలను నిర్వహించడం పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. కంటి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను డాక్టర్. నరసింహులు వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్చార్జ్ శ్రీరాములు, గ్యారేజీ ఇంచార్జ్ సికిందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా రవాణా నడుపుతున్న ప్రముఖ కంపెనీలు..!

**నిబంధనలకు నీళ్లు వదిలేసిన అధికారులు..?**

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 11 సూర్య న్యూస్:** యావత్ రాష్ట్రానికి ఆదాయాన్ని చేకూర్చే పెడుతున్న వనరుల్లో ఒకటైన మంగంపేట ముగ్గురాయి గనుల్లోని ముగ్గురాయి ముడికనిజం సరఫరాలో గతంలో ఎన్నో ఆరోపణలతో వివాదాస్పదంగా ఉన్న ముగ్గురై



ఎగుమతి వ్యవహారం చూస్తూ ఉంటే మరొకసారి ప్రజల్లో వివాదాస్పదంగా చర్చలకు వేదిక మారింది గోవిందం పల్లి క్రాస్ రోడ్డు మొదలుకొని మంగంపేట అగ్రహారం వరకు విస్తరించి ఉన్న చెన్నైకి చెందిన ప్రముఖ కంపెనీలు లారీల ద్వారా ముగ్గురాయి ముడకనిజం ఎగుమతి నిబంధనలు పాటించకుండా ముగ్గురాయిని లారీల ద్వారా తరలిస్తుండడంతో రాజంపేట నుండి కోడూరు కి వెళ్లే ప్రజానీకానికి కళ్ళు మండిపోతున్నాయి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు అధికారులు మౌనం దేనికి సంకేతం అన్న పలు విమర్శలకు తావు రేకెత్తిస్తుండడం గమనార్హం ఒకవైపు ప్రవేటు గుత్తేదారులు ఎన్ని ట్రిప్పులు ముగ్గురాయి ముడిఖనిజం దిగుమతి చేస్తే అంత డబ్బులు వస్తుందని లారీ కంపెనీల ఓనర్లతో ఒప్పందాలకు కుదుర్చుకోవడంతో మితిమీరిన వేగంతో లారీలకు డోర్లు లేకుండా ప్రముఖ కంపెనీలు రోడ్లపై ట్యాంకర్లతో నీరు కొట్టించకుండా రోడ్డుమీద ముగ్గురాయి మట్టి తో కడప చెన్నై రోడ్డు చెన్నకేశవ గుడి నుండి మంగంపేట అగ్రహారం వరకు రోడ్డుపై మట్టి పడి రోడ్డు మార్చిన్లు లేకుండా పోవడం పట్ల అధికారులు వైఖరి కంపెనీలు నిర్లక్ష్య ఆదాయమే పరమ అవధిగా భావించి నిత్య ప్రమాద కారకాలుగా ప్రముఖ కంపెనీలు ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు ఖనిజాభివృద్ధి సంస్థ అధికారులు మంగంపేట ద్వారా నిత్యం కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్న ప్రముఖ కంపెనీల యాజమాన్యాలు బాధ్యత వహించి డైనింగ్ నిబంధనలను పాటించి నిబంధనతో కూడిన వేగంతో లారీలను అదుపు చేయాలని రోడ్డుపై నిండి ఉన్న మట్టిని తొలగించాలని నిత్యం రోడ్డుపై నీళ్లు చల్లించాలని మంగంపేట పరివాహక ప్రజలు ప్రజలు కోరుతున్నారు.

# దుష్ప్రచారాలు మానుకోండి

**గిరిజనులకు న్యాయం చేసే జీవోలు రద్దు చేయట్లేదు: రాజేష్ నాయక్**

**పామిడి ఫిబ్రవరి 11 సూర్య న్యూస్** రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మక మీకు కేవలం 11 సీట్లు అప్పగించారు రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాయమాటలు



చెబుతూ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని రాజేష్ నాయక్ మంగళవారం పాత్రికేయులు సమావేశ నిర్వహించారు రాజేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో 1/70 చట్టాన్ని పటిష్టంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లేని పోనీ ఆరోపణలు చేస్తున్నందున గిరిజన ప్రాంతంలో వైసీపీ చేస్తున్నా దొంగా ప్రచారాలను గిరిజన ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరని 1/70 చట్టాన్ని తొలగిస్తున్నారు. మాటలు నిజం కాదని ఇది కేవలం రాజకీయ పరమైన విమర్శ మాత్రమే అని ప్రజలు గుర్తుపెట్టుకోవాలని. 1/70 చట్టాన్ని పటిష్టానికి కూటమి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. గిరిజన అభివృద్ధి కేవలం తెలుగుదేశం హయంలోనే అభివృద్ధి చెందిందని గత 5 సంవత్సరాలు వైసీపీ ప్రభుత్వం 1/70 చట్టాన్ని తుంగలో తొక్కి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ చింతపల్లి, అనంతగిరి మండలాలలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేసిందని గుర్తు చేశారు. అప్పుడు ప్రతి పక్షంలో ఉన్నపుడు ధర్నాలు, రాస్తారోకోలకు అనుమతి చేసిందని కానీ నేడు కూటమి ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవించి ధర్నాలు, ర్యాలీలు, బంద్,లకు అనుమతి ఇస్తుందని గుర్తుచేశారు. గిరిజనుల విద్య,వైద్యం, రహదారులు, మంచినీటి, గిరిజన జీవన ప్రామాణిక పట్ల చిత్తశుద్ధితో పని చేస్తుందని అలాగే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అరకు కాఫీతో పాటు గిరిజన ఉత్పత్తులను మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అయ్యేవిధంగా ప్రభుత్వం చొరవ తీసుకుతుందని రాజేష్ నాయక్ తెలియజేశారు.

# నూతన చెత్త సేకరణ కేంద్రం నిర్మాణ పనులు ప్రారంభం

**సిబెళగల్ ఫిబ్రవరి 11 సూర్య న్యూస్ :** మండలంలోని పోలకల్ గ్రామంలో నూతన చెత్త సేకరణ కేంద్రం నిర్మాణం కొరకు మండల స్థాయి అధికారులు హాజరయ్యారు కాంట్రాక్టర్లకు చిత్త సేకరణ కేంద్రాన్ని కొలతల ప్రకారం నియమాలను పాటించి త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీడీవో రాణెమ్మ తెలిపారు. చెత్త సేకరణ కేంద్రాన్ని త్వరగా పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాణమ్మ, మండల విస్తరణ అధికారి ఈశ్వరయ్య స్వామి, పంచాయతీ సెక్రటరీ సునీల్ రాణి ఏపీవో రామన్న, జే ఈ రంగసామి, టెక్నికల్ అసిస్టెంట్ గోవర్ధన్, సీనియర్ మేట్ వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.





# నరకానికి రా దారి హొళగుంద – ధణాపురం ప్రధాన రహదారి

**నరకానికి నకళ్ళుగా మారిన హొళగుంద - ధణాపురం ప్రధాన రహదారి...రహదారి అవస్థతతో విద్యా, వైద్యం,రవాణాకు తప్పని తిప్పలు**

**గుంతలమయంగా మారిన రోడ్లు ప్రమాదాల బారిన పడుతున్న వాహన చోదకులు,ప్రజలు - పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**

**ఈ రహదారికి ఏర్పడిన గ్రహణం ఎన్నటికీ వీడేనో... మాజీ సొసైటీ చైర్మన్ వందవాగిలి ఎం.మల్లికార్జున**

**హొళగుంద ఫిబ్రవరి 11 సూర్య న్యూస్:** హొళగుంద ధణాపురం ప్రధాన రహదారి నరకానికి నకళ్లుగా మారింది. దీంతో పల్లెవాసులు రోడ్డుపై వెళ్లాలంటేనే








హడలిపోతున్నారు. ఇక వర్షాలు పడితే ఈ రోడ్డుపై దిచక్ర వాహనాలు సైతం వెళ్లడానికి వీలులేకుండా పోయిందని మాజీ సొసైటీ చైర్మన్ వందవాగిలి ఎం. మల్లికార్జున అన్నారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు ఈ రోడ్డు పూర్తిగా దెబ్బ తింది. గత 20సంవత్సరాలనుండి ఉన్న ప్రభుత్వాలు రోడ్లకు కనీసం మరమ్మతులు సైతం చేపట్టక పోవడంతో అవి మరింతగా గోతులు ఏర్పడి వాహనచోదకులు ఈ రోడ్డులో ప్రయాణించాలంటే అష్టకష్టాలు పడుతున్నారని ఆయన తెలిపారు. కొద్దిపాటి వర్షం కురిసిందంటే ద్విచక్రవాహన దారులు ఈ రోడ్డులో కిందపడి గాయాల పాలవుతున్నారు. అంతేకాకుండా గత పాలకులు ఈ రహదారిపై రోడ్డు నిర్మించలేదంటూ ప్రస్తుత పాలకులు కూడా గత పాలక పాలకులు చేసే తప్పిదాన్నే చేస్తున్నారని వీరి మాటల మధ్య సామాన్య ప్రజలు ఈ రహదారి వెంట వెళ్లాలంటే నరకయాతన పడుతూ అవస్థలు పడుతున్నారని ఆయన ఎద్దేవ చేశారు. అంతేకాకుండా ఈ రహదారి నిర్మాణం కోసం గతంలో పలు ప్రజాసంఘాల నాయకులు జేఏసీగా ఏర్పడి ఉద్యమాలు చేశారని, స్థానికంగా ఉన్న హొళగుంద గ్రామ మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ్ సైతం రహదారి నిర్మాణం చేపట్టాలని సంబంధిత శాఖ ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకో వెళ్లారని అయితే ఇన్ని చేసిన ఈ రహదారి నిర్మాణం మాత్రం ఓ వీడని గ్రహణంలా మారిందని ఈ రహదారికి ఈ గ్రహణం ఎప్పుడు వీడుతోందని ఆయన ఆవేదన చెందారు. ఈ రహదారి అవస్థతో ప్రస్తుతం ఈ రహదారి వెంట ఉండే గ్రామాలు నాగనాతనహళ్లి, హెబ్బటం, లింగదహళ్లి, వందవాగిలి, తదితర గ్రామాలలో విద్య, వైద్యంతో పాటు రైతన్నలు పండించిన పంటల ఎగుమతి దిగుమతి కూడా ఆందోళనకరంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు.

**రహదారి నిర్మాణం లేక విద్యభ్యాసానికి దూరమైన విద్యార్థులు:** రహదారి నిర్మాణం లేకపోవడంతో పలు గ్రామాల విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని మధ్యలోనే ఆపి పొలం పనులకు వెళ్లాల్సి వస్తుందని ఆయా గ్రామాలలో మధ్యలో మానేసిన విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ఎందుకంటే తమ గ్రామంలో ఎక్కడిదాకా విద్య అందుతుందో అక్కడిదాకా చదువుకొని ఉన్నత చదువుకు ఆదోని పట్టణానికి వెళ్లి చదవాలంటే రవాణా వ్యవస్థ బస్సు వ్యవస్థ లేక చేసేదేమీ లేక మధ్యలోనే మానేస్తున్నారు.

**నిర్ణీత సమయంలో వైద్య మందక గాల్లో కలుస్తున్న ప్రాణాలు:** ఈ రహదారి నిర్మాణం లేకపోవడం వల్ల పలు సమయాలలో గర్భిణీ స్త్రీలు నిర్ణీత సమయంలో వైద్యమందక ఎన్నోసార్లు ఇబ్బంది పడుతూ, ప్రాణాలు పోయిన సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

**రైతులు పండించిన పంటల రవాణాకు తప్పని తిప్పలు:** రహదారి నిర్మాణం లేకపోవడంతోనే మండలంలోని ఈ రహదారి వెంట ఉన్న పల్లెల్లోని గ్రామాల రైతులు కూడా తాము పండించిన పంటల దిగుబడిని ఆదోని పట్టణానికి చేర్చాలంటే, ఎన్నో అవస్థలు పడుతూ సరైన సమయంలో వాహనాలు రాక తీవ్ర ఇబ్బందులను సైతం ఎదుర్కొంటున్నామని రైతన్నలు వాపోతున్నారు.

**రహదారి అవస్థతో విద్య వైద్యం రవాణాకు దూరమవుతున్న ప్రజలు – మాజీ సొసైటీ చైర్మన్ ఎం. మల్లికార్జున**

హొళగుంద నుండి ధణాపురం మీదుగా ఆదోని వెళ్లాలంటే మొత్తం 32 కిలోమీటర్ల దూరం ఉంది. ఇందులో కేవలం 7 కిలోమీటర్లు ఆదోని టు ధణాపురం మాత్రమే రహదారి బేషుగ్గా ఉంది. కానీ అక్కడి నుండి హొళగుందకు రావాలన్నా, హొళగుంద నుండి ధనాపురంకు వెళ్లాలన్న ప్రయాణికులు పడే అవస్థలు ఇంత అంతా కావు. కానీ రహదారి నిర్మాణం లేక ఈ రహదారి వెంబడి ఉండే గ్రామాల్లో విద్య వైద్యం రవాణా కు దూరమవుటమే కాక, ముఖ్యంగా వైద్యం కోసం గర్భిణీ స్త్రీలు పడే అవస్థలు చెప్పుకోలేనివి. వైద్యం కోసం ఆంబులెన్సులను పిలిచిన ఈ రోడ్డును చూసి రామని ఇట్టే చెబుతున్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు లేక కూలీలుగా మారుతున్నారు. రైతన్నలు తమ సరుకులు రవాణా కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే ఇప్పటికైనా గత ప్రభుత్వాలు మాదిరి కూటమి ప్రభుత్వం ఈ రహదారి విషయంపై మీనమేషాలు లేక చేయకుండా ఆయా గ్రామాల ప్రజలు పడుతున్న ఆవేదనను గుర్తుంచుకొని ఈ రహదారికి మోక్షం చూపాలి.

# ఇసుక అక్రమ రవాణా కు చెక్

**జిల్లా బాస్ ఆదేశాలతో దొంగ దారులకు అడ్డంగా ట్రెంచ్ - సీఐ రవి కుమార్**

**మహబూబాబాద్ ఫిబ్రవరి 11 సూర్య న్యూస్:** మండల పరిధిలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని





గార్ల–బయ్యారం సీఐ రవి కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా పై పోలీసు శాఖ దాడులు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఎవరైనా ఇసుక రవాణా చేస్తే కఠిన సెక్షన్స్ కింద కేసులు పెట్టడం జరుగుతుంది అన్నారు. అలిగేరు బ్రిడ్జి దగ్గర అక్రమ ఇసుక అక్రమ రవాణా జరగకుండా జేసిబి తో ట్రెంచ్ తవ్వారు. ఇసుక అక్రమ రవాణాను నిరోధించేందుకు 100 కు డయల్ చేసి పోలీస్ కీ సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. మండలంలో ఎవరైనా, ఎక్కడైనా ఇసుకను అక్రమంగా తరలించినా,అధిక ధరలకు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు శాఖ సూచనలకు విరుద్ధంగా ఎవరైనా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి పొందిన వారికి మాత్రమే ఇసుక తరలించేందుకు, విక్రయించేందుకు అనుమతి ఉందన్నారు. ఇతరులు ఎవరైనా తాము ఇసుక సబ్ కాంట్రాక్టర్స్ అని, ఇతర పేర్లతో ఎటువంటి లావాదేవీలు జరిపినా అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీఐ రవి కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### రోడ్డు పనులు ప్రజలకు అసౌకర్యంగా

# కలిగించకుండా జరగాలి

**: కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి**





**డోన్ ఫిబ్రవరి 11 సూర్య న్యూస్** బేతంచెర్ల మండలం రంగాపురం గ్రామ ప్రజలు రైతుల అభ్యర్థులను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి నేషనల్ హైవే అథారిటీస్ అధికారులతో కలిసి బేతంచెర్ల మండలం, ఆర్.కొత్తపల్లి, రంగాపురం, హెచ్.కొట్టాల రహదారులను రహ దారులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ రహదారి క్రష్ చేయడానికి అవసరమైన తగు చర్యలు తీసుకోవాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రహదారులను నిర్మించాలని హైవే అథారిటీస్ అధికారులకు సూచించారు. అలాగే గోరకల్ రిజర్వాయర్ నుండి మెగా వాటర్ గ్రిడ్ పైపులై ద్వారా చేపట్టిన పనులు ఎంతవరకు పూర్తయ్యాయి అధికారులతో చర్చించి పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని సూచించారు.

### కంచర్ల వెంకన్నకు పదిహేను వేల రూపాయలు

# ఆర్థిక సహాయం అందజేసిన జన సైనికులు

**దేవరపల్లి ఫిబ్రవరి 10 సూర్య న్యూస్ :** పవన్ కళ్యాణ్ ఆశల మేరకు సేవే మార్గముగా అనారోగ్యంలో ఉన్న జన సైనికులు ఆదుకున్న గోపాలపురం నియోజవర్గం నల్లజర్ల



మండలం లోఇటీవల అనారో గ్యనికి గురి అయి ఆపరేషన్ చేయించుకున ఆనంతపల్లి గ్రామస్తులు, జనసైనికుడు కంచర్ల వెంకన్న పరామర్శించి 15.000 (పదిహేను వేలు)రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన గోపాలపురం జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు సూరినేడి కిషోర్,ఆలపాటి అఖిల్,తలారి సౌజన్య,రౌతు సాయి,నడికుర్తి నాగేశ్వరరావు, ఎడల చక్రవర్తి,గోకర కొండ శ్రీనివాస్,ఉన్నమట్ల సత్య,పూరెళ్ల సత్యనారాయణ,రాచమల్ల నాగరాజు,ఉన్నమట్ల ఇస్సాకు,గుండా బత్తుల వరుణ్ కుమార్,కొత్తపల్లి హరిబాబు, అయినపర్తి జాను మరియు నల్లజర్ల మండల జనసేన నాయకులు,జనసేన వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### బ్రహ్మోత్సవాలలో కట్టుదిట్టంగా

# ఏర్పాట్లు చేయాలి

**- రాష్ట్ర పౌర సరఫరా డైరెక్టర్ వేమిరెడ్డి**

**కొడవలూరు ఫిబ్రవరి 11 సూర్య న్యూస్** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఉదయ కాళేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం పలు శాఖ అధికారులతో సమీక్ష



సమావేశం రాష్ట్ర పౌర సరఫరా డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరా మిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ కట్టుదిట్టమైన బందోబస్తు, ఆరోగ్యం పట్ల వైద్యాధికారులు, విద్యుత్ సరఫరా, అగ్నిమాపక శాఖ, ఆర్ అండ్ బి, ఆర్టీసీ, సురక్షిత తాగునీరు శాఖ, ఇరిగేషన్, హౌసింగ్ శాఖల అధికారులు మండలం గండవరం గ్రామంలో జరుగునున్న ఉదయ కాళేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన సూచించారు. ఈనెల 22 తేదీ నుండి మార్చి2వరకు అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు అందరూ కలిసికట్టుగా వేడుకలను జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సారంగపాణి, ఆలయ నిర్వహణ అధికారి బండి శాంతయ్య, స్థానిక ఎస్సై కోటిరెడ్డి, సూపర్నెంట్ రాంప్రసాద్, ఇరిగేషన్ ఏఈ సురేష్,సర్పంచ్ రాజకుమారి,ఉప సర్పంచ్ మాలకొండయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హరిత,యల్లాయపాలెం ప్రభుత్వ వైద్యాధికారి కామేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణ చైతన్య జూనియర్ కళాశాలల వార్షికోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణ చైతన్య చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి**







**నెల్లూరు ఫిబ్రవరి 11 సూర్య న్యూస్ :** నెల్లూరు అనిల్ గార్డెన్స్ లో కృష్ణ చైతన్య జూనియర్ కళాశాలల యాన్యువల్ డే వేడుకలు కృష్ణ చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు మరియు చైర్మన్ డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి, విద్యాసంస్థల డైరెక్టర్ రాణా ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఆర్ వి కృష్ణారెడ్డి , ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, డైరెక్టర్ రాణా ప్రమోద్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు.. ఆటపాటలతో అలరించారు. విద్యార్థులు చేసిన డాన్సులు. ఎంతగానో ఆకట్టుకున్నాయి .ఆనంతరం విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ. తమ కళాశాల వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు.. కష్టపడి చదివి.. ఉన్నత లక్ష్యాలను చేరుకొని మంచి స్థాయిలో స్థిరపడాలని సూచించారు. రాబోయే రోజుల్లో డిగ్రీ ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన వారికి. గోల్డ్ మెడల్ అందిస్తామనితెలియజేశారు. విద్యార్థులు. అంకితభావంతో చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించే దిశగా కష్టపడాలన్నారు. తమ కళాశాల విద్యార్థులు.. ఉన్నత స్థాయిలో స్థిరపడి.. తిరిగి తమ కళాశాల వేడుకలకు అతిథులుగా రావాలని.. ఇది తన ఆకాంక్ష అని కోరారు. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 26 ఏళ్ల కిందట తన గురువు కృష్ణారెడ్డి గారితో కలిసి కృష్ణ చైతన్య విద్యా సంస్థలను ఏర్పాటు చేశామని తెలిపారు. 140 మంది విద్యార్థులతో.. కృష్ణ చైతన్య కళాశాలను ఏర్పాటు చేశామని.. నేడు కృష్ణ చైతన్య విద్యాసంస్థల్లో సుమారు 17 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. తమ కళాశాలలో చదువుకున్న వారి పిల్లలు నేడు తమ కళాశాలల్లో విద్య ను అభ్యసించడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. కృష్ణ చైతన్య విద్యాసంస్థల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ.. రాష్ట్రస్థాయిలో..తమ సంస్థ ఖ్యాతిని ఇనుమడింప చేయడం తనకి ఎంతో ఆనందాన్ని ఇచ్చే విషయం అన్నారు. విద్యార్థులు.. బాగా చదువుకొని.. వారి తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని.. లక్ష సాధన దిశగా అడుగులు వేసివిద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. అనంతరం కళాశాల చైర్మన్ డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డిని, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని, డైరెక్టర్ రాణా ప్రమోద్ రెడ్డి ని.. కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్లు రామాంజనేయులు రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, పాయసం రమేష్, ఏ ఒ హరి , చిరంజీవి సుధారాణి , మరియు అన్ని క్యాంపస్ ల ప్రిన్సిపల్స్, మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

### అమ్మవారి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన

# ఆలయ అధికారులు

**విజయవంతమైన అమ్మవారి అన్నదాన కార్యక్రమం**



**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 11 సూర్య న్యూస్** పెనుగంచిప్రోలు మండలం కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా విచ్చేసిన స్వాములకు, భక్తులకు దేవాలయం వారు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి ప్రారంభించి సాయంత్రం ఐదు గంటల వరకు వచ్చిన భక్తులందరికీ అందించడం జరిగింది. సుమారు 20 వేల మంది భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నట్టు సమాచారం సాయంత్రం ఐదు గంటల వరకు భక్తులకు అన్ని వంటకాలతో ఎటువంటి లోటు లేకుండా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పలువురు భక్తులు తెలిపారు. గత సంవత్సరము కంటే ఈ సంవత్సరం అన్నదాన కార్యక్రమం రుచికరమైన వంటకాలతో వడ్డించారని భక్తు స్వాములు తెలిపారు. అదే రకంగా అన్నదాన కార్యక్రమం వద్ద అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ స్వాములకు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నిరంతర అన్నదాన కార్యక్రమంలో ఘనంగా నిర్వహించాలని పలువురు గ్రామస్తులు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సేవకులు ఎవరికి వారే స్వచ్ఛందంగా పాల్గొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారి వంతు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు వారి విధులను సక్రమంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఇసుక టిప్పర్ ఢీకొనగా గుండ్రేవుల పెద్ద సోమన్న మృతి






**సి.బెళగల్ ఫిబ్రవరి 11 సూర్య న్యూస్** మండలంలోని పోలకల్ గ్రామంలో విషాదం చోటు చేసుకుంది ముడుమాల గ్రామం నుండి పోలకల్ మీదుగా ఇసుక ట్రిప్పర్ వెళ్తుండగా, పోలకల్ గ్రామానికి చెందిన గుండ్రేవుల పెద్ద సోమన్న అనే వ్యక్తిని, ఇసుక టిప్పర్ ఢీకొనగా అక్కడికక్కడే మరణించారు. సమాచారం తెలుసుకున్న సి.బెళగల్ ఎస్సై తిమ్మారెడ్డి తన సిబ్బందితో ఘటన స్థలానికి పెళ్లి సంఘటనను పరిశీలించారు. ఎస్ఐ తిమ్మారెడ్డి మాట్లాడుతూ మరణించిన వ్యక్తి పెద్ద కుమారుడు గుండ్రేవుల రంగస్వామి ఫిర్యాదు మేరకు ఇసుక టిప్పర్ %ూా02ఙు%2032 బండిని స్టేషన్కు తరలించామని , టిప్పర్ నుండి డ్రైవరు పరారి లో ఉన్నారని , కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

### ఆధ్యాత్మిక పట్టణం లో చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు

# సంకల్పం శుభ పరిణామం



**జగ్గయ్యపేట ఫిబ్రవరి 11 సూర్య న్యూస్** పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజు విగ్రహం ఏర్పాటు చేయాలని సంకల్పించడం శుభ పరిణామం అనితిరుమలగిరి దేవస్థాన ప్రధాన అర్చకులు, అర్చక జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ తిరునగరి రామకృష్ణమాచార్యులు అన్నారు. హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో విజయవాడ రోడ్లో 19వ తారీకు జరగబోయే విగ్రహ భూమి పూజ కార్యక్రమానికి రామకృష్ణమాచార్యులను కోర్ కమిటీ ప్రతినిధులు ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా హిందూ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పిన్నం వెంగళరావు, కోర్ కమిటీ ప్రతినిధులు పబ్బతి నరేంద్ర, సంక భాస్కర్, నోముల రఘు, తూములూరి అశోక్, అల్లి రవిచంద్ లు రామకృష్ణమాచార్యులకు విగ్రహ ఏర్పాటుకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణాచార్యులు మాట్లాడుతూ 101దేవాలయాలతో జగ్గయ్యపేట పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటుకు సంకల్పించిన హిందూ చైతన్య వేదిక , విగ్రహ కోర్ ప్రతినిధులు మంచి నిర్ణయం తీసుకున్నారని అభినందించారు. విగ్రహ భూమి పూజ కార్యక్రమం, విగ్రహ ఏర్పాటు దైవ అనుగ్రహంతో దిగ్విజయం అవుతుందని ఆశీర్వదించారు.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**గుంతకల్లు ఫిబ్రవరి 11 సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ మరియు గుంతకల్లు డిఎస్పి ఆదేశాలు మేరకు గుంతకల్లు పట్టణంలోని షికారి కాలనీకి చెందిన షికారి నాగరాజు 22 సం. తండ్రి లేట్ రమేష్. నాగరాజు అనే ముద్దాయి ఇంటి ముందర గుంతకల్లు ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.మనోహర్ ఒక కిలో గంజాయిని స్వాదినం చేసుకొని ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపడం జరిగినది.



ముద్దాయి అయిన షికారి నాగరాజు ఓడిస్సా రాష్ట్రము భువనేశ్వరి కి వెళ్లి అక్కడ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్ లో గుర్తు తెలియని వ్యక్తి నుంచి సుమారు 1000 గ్రాములు గంజాయిని 10,000/- రూ కొనుకొని తిరిగి గుంతకల్లు కు వచ్చి 1000 గ్రాములను చిన్న చిన్న ప్యాకెట్ లు గా సుమారు 250 ప్యాకెట్ లు చేసి ఒక్కొక్క ప్యాకెట్ ని 150 రూ అమ్ముతాడని పోలీసుల విచారణలో తెలిసినది ప్రస్తుతం కేసు విచారణలో ఉన్నది. గంజాయి మత్తు పదార్థము మానవ శరీరంపై విపరీతమైన దుష్ప్రభావాలు కలుగజేస్తుంది. గంజాయిని సేవించరాదు ఎవరైనా గంజాయిని అమ్మడం, కొనడం చట్టరీత్యా నేరము ఎవరైనా గంజాయి గురించి గానీ ఇతర అక్రమ చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించి సమాచారం అందజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

### చైన్ స్నాచర్స్ ఆట కట్టించేందుకు 4 ప్రత్యేక పోలీసు బృందాలు

# అంతర్రాష్ట్ర నేరస్తుల గుట్టురట్టు

**సుమారు 40 లక్షల రూ విలువ గల 50 కాసుల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్న జిల్లా ఎస్పీ డి నరసింహా కిషోర్ వెల్లడి**

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 11 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా పరిసర ప్రాంతాలలో వరుసగా జరుగుతున్న చైన్ స్నాచింగ్ కేసుల విషయాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లా ఎస్పీ చైన్ స్నాచర్స్ ఆట కట్టించేందుకు 4 ప్రత్యేక పోలీసు బృందాలను, రాజమండ్రి నగరం చుట్టూ ప్రత్యేక చెక్ పోస్ట్ లను, రాత్రి -పగలు నిరంతర పోలీస్ గస్తీ బృందాలను పెంచి, చైన్ స్నాచర్ల గురించి పటిష్ట నిఘా ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ సత్ఫలితాలను ఇచ్చిన జిల్లా ఎస్పీ చర్యలు. సాంప్రదాయ మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, ప్రత్యేక దర్యాప్తు బృందాలను పంపించి, ఒరిస్సా మరియు ఛత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దులలో ఉన్న మారుమూల గ్రామాలను సైతం జల్లెడ పట్టించిన జిల్లా ఎస్పీ ఆదేశాలచే ఏర్పాటు చేయబడిన కాతేరు గామన్ బ్రిడ్జి పోలీస్ చెక్ పోస్ట్ వద్దనే పట్టుబడిన ఒరిస్సా రాష్ట్రం కరియార్ రోడ్ గ్రామానికి చెందిన ఆరుగురు ఇరానీ గ్యాంగ్ ముఠా సభ్యులు. ప్రస్తుతం పట్టుబడిన ఇరానీ గ్యాంగ్ ఆంధ్ర, తెలంగాణ, ఒరిస్సా, మహారాష్ట్ర, ఛత్తీస్ఘడ్ రాష్ట్రాల పోలీసులకు మోస్ట్ వాంటెడ్ గా ఉన్నట్లు విచారణలో వెల్లడి. ప్రస్తుతం అరెస్టు అయిన ఆరుగురు సభ్యుల ముఠాలో గ్యాంగ్ లీడర్స్ అయిన జహీర్



హుస్సేన్, కిస్మత్ అలీలపై ఆంధ్ర, తెలంగాణ, ఒరిస్సా, మహారాష్ట్ర, చత్తీస్గడ్ రాష్ట్రాలలో పలు చైన్ స్నాచింగ్ మరియు దొంగతనాల కేసులు ఉన్నట్లు వెల్లడి గుట్టుచప్పుడు కాకుండా ఆంధ్రా–ఒరిస్సా సరిహద్దు గుండా దట్టమైన ఏజెన్సీ దారుల్లో మోటార్ సైకిల్స్ పై వందల కిలోమీటర్ల ప్రయాణించి, రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్ లకు పాల్పడిన ఇరానీ గ్యాంగ్ ముఠా సభ్యులు కొద్ది రోజుల క్రితం




గోకవరం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఏర్పాటు చేయబడిన చెక్ పోస్ట్ వద్ద, ఈ ముఠా సభ్యులను అడ్డుకునే ప్రయత్నం చేసిన పోలీసు సిబ్బందిని చంపాలనే ఉద్దేశంతో గుద్దుకుంటూ ఆగ కుండా వెళ్లిపోయిన ఇరానీ గ్యాంగ్ ముఠా మీడియా సమావే శం నిర్వహించి, ఇరానీ గ్యాంగ్ వివరాలు వెల్లడించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### గిరిజన ప్రాంతాలలో 1/70 చట్టాలను సవరించడం రద్దు చేసే
# ఆలోచన కూటమి ప్రభుత్వానికి లేదు

**మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహన కార్యదర్శి చిన్నం బాబు రమేష్**



**రంపచోడవరం ఫిబ్రవరి 11సూర్య న్యూస్:** నియోజవర్గం 1/70 చట్టాన్ని సవరించడం గానీ రద్దు చేసే ఆలోచన గాని కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి లేదని ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్న వైఎస్ఆర్సిపి గిరిజనులకు ఏం చేసిందని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు? అన్నదమ్ముల కలిసి ఉంటున్న గిరిజనులు గిరిజనేతలను మధ్య చిచ్చుపెట్టే ఆలోచన వైసిపి చేయడానికి ప్రయత్నిస్తుందని గిరిజన సోదరులను ఆదివాసి సంఘాలను రెచ్చగొట్టి ఈ విధంగా కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ఆలోచన మానుకోవాలని హితవు పలికారు.. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చవలం బాపన్న దొర పాల్గొన్నారు.

### ప్రశాంతంగా ముగిసిన...
# 17వ సామాజిక తనిఖీ





**కౌతాళం ఫిబ్రవరి 11 సూర్య న్యూస్:** మండల కేంద్రమైన కౌతాళంలో మంగళవారం రోజున మండల పరిషత్ కార్యాలయం నందు డ్వామా పిడి పి.వెంకట్రామయ్య ఆధ్వర్యంలో 17 సామాజిక తనిఖీ బృందం వారు తనిఖీ నిర్వహించారు. ఈ సామాజిక తనిఖీ బృందం వారు మండలంలోని గ్రామాలు ప్రకారంగా 2023 మరియు 2024 చేసిన ఉపాధి పనులపై గత నెల 30వ తేదీ నుండి తనిఖీ నిర్వహించారు. అందులో 30 పంచాయతీలకు 784 పనులు నిర్వహించారు. మొత్తం అమౌంటు 12 కోట్ల 38 లక్షలు జరిగింది. అందులో కూలీలకు 9 కోట్ల 18 లక్షలు మరియు మెటీరియల్ ఖర్చు 3 కోట్ల 10 లక్షలు జరిగిందని వారు తెలిపారు. గ్రామాలు వారిగా ఉపాధి హామీ పనుల నుండి సామాజిక తనిఖీ బృందం వారు వెలికి తీసిన మొత్తం 4 లక్షల 24 వేల రూపాయలు వచ్చిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి వెంకట్రామయ్య, అడిషనల్ పీడీ మాధవి లత, ఏపీడి లోకేష్, ఎస్ఆర్పి నాగార్జున, ఎంపీడీవో సుబ్బరాజు, ఏపీవో జుబేర అహ్మద్ మరియు బజారా, ఈసీలు రఫిక్,ఖాదర్ బాషా, టెక్నికల్ అసిస్టెంట్లు, తిరుమలేష్, చిన్న నాగన్న,ప్రభాకర్,మరియప్ప,నిర్మల,సుధాకర్, గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్,కంప్యూటర్ ఆపరేటర్లు అనంత పద్మనాభ రెడ్డి, తిప్పన్న, లంక రెడ్డి, రవికుమార్,విజయ్ శేఖర్ స్వామి, మరియు ఎఫ్ఏ లు, వివిధ గ్రామాల కూలీలు పాల్గొన్నారు.

### స్కానింగ్ సెంటర్ లపై తగు జాగ్రత్తలు
# ఆకస్మిక తనిఖీలు ఉండాలి: ఆర్డీవో మహేష్



**ధర్మవరం ఫిబ్రవరి 11 సూర్య న్యూస్** పట్టణం లో స్కానింగ్ సెంటర్ లపై తగు జాగ్రత్తలతో పాటు ఆకస్మిక తనిఖీలు చేస్తూ రోగులకు మరిన్ని సేవలు అందేలా చర్యలు చేపట్టాలని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆర్డిఓ కార్యాలయంలో పిసిపిఎన్ డిటి చట్టం అమలుపై డివిజనల్ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ పట్టణం లోని అన్ని స్కానింగ్ సెంటర్లు రిజిస్టర్ కావడం జరిగిందని వాటిపై ఎక్కడ ఫిర్యాదులు అందలేదని తెలిపారు. ప్రతి స్కాన్ సెంటర్ ను రెగ్యులర్గా అన్ని ప్రభుత్వ విభాగముల వారు తనిఖీలు తప్పనిసరిగా చేయాలని వారు తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు జరపరాదని, అందర్నీ కూడా తన ఆకస్మిక తనిఖీలో హెచ్చరించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా డేకాయ్ ఆపరేషన్ కూడా విధిగా జరపాలని తెలిపారు. చట్టముపై మహిళా సమైక్య సమావేశములలో ఉన్నత పాఠశాలలలో, జూనియర్, డిగ్రీ కళాశాలలో తప్పనిసరిగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. తదుపరి డిప్యూటీ డిఎంహెచ్వో సెల్వియా సాల్మన్ మాట్లాడుతూ ఆకస్మిక తనిఖీలు తప్పనిసరి అని, ప్రభుత్వ ఆదేశాలను తప్పక అమలు చేయాలని వారు తెలిపారు. తక్కువ వయసులోనే గర్భం దాల్చడం పై ఆందోళన కూడా తాము వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. ఐసిడిఎస్, పోలీస్, వాలంటరీ సంస్థలతో కలిగి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో బాబా ఫక్రుద్దీన్, డాక్టర్లు వెంకటేశ్వర్లు, డాక్టర్ వైష్ణవి, డాక్టర్ సురేష్ నాయక్, రోటరీ క్లబ్ ప్రతినిధి నరేందర్ రెడ్డి, అన్నమయ్య సేవా మండలి సభ్యులు పోతిరెడ్డి, అయ్యప్ప సేవా సమితి సభ్యులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై గ్రామాలలో అవగాహన

**గ్రామసభలు నిర్వహించిన యాడికి సి ఐ ఈరన్న**

**యాడికి ఫిబ్రవరి 11 సూర్య న్యూస్** జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు మరియు తాడిపత్రి ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి ఉత్తర్వులు మేరకు యాడికి ఇన్స్పెక్టర్ ఎం.



ఈరన్న మరియు సిబ్బంది తోటి ఫ్యాక్షన్ గ్రామాలైన నిట్టూరు, గుడిపాడు, కుందనకోట మరియు కమలపాడు గ్రామాలను సందర్శించి ఆయా గ్రామాలలో గ్రామ సభ నిర్వహించి



ప్రజలతో సమస్యలను తెలుసుకుని, ఏదైనా సమస్య ఉంటే ముందుగా పోలీసులకు తెలియజేయాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం అయినది. గ్రామ స%శీ%దర్శనలో భాగంగా ఆయా గ్రామ ప్రజలకు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్ , ట్రాఫిక్ అవేర్నెస్, డయల్ 100 మరియు సైబర్ వాలంటీర్ గురించి వివరించి ప్రజలు సైబర్ క్రైమ్ బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించడమైనది. ఈ కార్యక్రమంలో యాడికి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పులివెందుల మున్సిపాలిటీ లో వైసీపీకి షాక్

**వైసీపీ కౌన్సిలర్ షాహీదతో పాటు 20 కుటుంబాలు చేరిక ...రోజు రోజుకు పెరుగుతున్న వైసిపి వలసలు**

**పులివెందుల ఫిబ్రవరి11 సూర్య న్యూస్:** సొంత నియోజకవర్గంలోని పులివెందులలో వైసీపీ నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తొలి షాక్ తగిలింది. మంగళవారం మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధు సూధన్ రెడ్డి సమక్షంలో మున్సిపాలిటీ లో 30 వార్డు కు చెందిన వైసీపీ కౌన్సిలర్ షాహీద తో సహా 20 కుటుంబాలు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు.మున్సిపాలిటీలో వైసీపీ పార్టీ కి తొలి దెబ్బ తగిలింది. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధు సూధన్ రెడ్డి 30 వార్డు కౌన్సిలర్ షాహీద మరియు ఆమె భర్త మాజీ కౌన్సిలర్ సిద్దయ్యతో పాటు మరో ఇరవై కుటుంబాలు చెందిన వారికి తెదేపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మరో అరుమంది కౌన్సిలర్లు టీడీపీ పార్టీలో చేరే అవకాశం ఉన్నట్లు సమాచారం. వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు ఒక్క సబ్సిడీ లోనూ కూడా ఇవ్వలేదు అని బీసీలకు సరియైన న్యాయం జరగలేదు అని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ లకు సబ్సిడీ రుణాలు



ఇవ్వడం జరుగుతోంది అని కూటమి ప్రభుత్వం ద్వారా బీసీ లకు జరుగుతున్న లబ్ధిని చూసే తూగుట్ల మధు సూధాన్ రెడ్డి సమక్షంలో మా వర్గం అయిన ఇరవై కుటుంబాలు పార్టీలో చేరామని 30 వార్డు కౌన్సిలర్ షాహీద ఆమె భర్త సిద్దయలు అన్నారు. అనంతరం తూగుట్ల మధు సూధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వలన ప్రజలకు మేలు జరుగుతోంది అని ముఖ్యంగా గత ప్రభుత్వం బీసీల ఒరిగింది ఏమి లేదు అని కూటమి ప్రభుత్వం వచ్చినా ఆరు నెలల్లోనే సబ్సిడీపై బీసీలకు రుణాలు మంజూరు చేసిందని బీసీల సంక్షేమం తెదేపాతోనే సాధ్యమని ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని చేరికలు అనేవి నిరంతర ప్రక్రియని ఈ నెలాఖరులో చిన్న రంగాపురం పులివెందుల పట్టణంలోనూ మరిన్ని చేరికలు జరగనున్నాయన్నారు. ప్రజలకు మంచి చేసి పార్టీ బలోపేతాన్ని చేసి మున్సిపాలిటీ నందు పార్టీ గెలుపు వచ్చేలా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు తూగుట్ల సిద్ధారెడ్డి, రామచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాకు తోడుంటే దేన్నైనా సాధిస్తా


**- తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిన్నహ్యాట శేషగిరి**

**హొళగుంద ఫిబ్రవరి 11సూర్య న్యూస్:** కార్యకర్తలు అభిమానులు నాకు తోడుంటే దేన్నైనా సాధిస్తానని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిన్నహ్యాట శేషగిరి అన్నారు. ఈ



సంధర్భంగా మంగళవారం స్థానిక ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ పెట్రోల్ బంక్ వద్ద తనకు ఇంతవరకు తోడ్పాటునందించిన కార్యకర్తలు అభిమానులకు ఆయన శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి వారి సేవలు ఇలాగే మున్ముందు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో ఆయన తనకు పెట్రోల్ బంకు కోసం స్థలాన్ని కేటాయించి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ్కు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ, శాలువా పూలమాలతో సత్కరించారు. అనంతరం తాను ఎప్పుడూ పిలిస్తే అప్పుడు తన వద్ద వచ్చే అభిమానులు తోక వెంకటేష్, ఖాదర్, తిక్క స్వామి, మల్లికార్జున ,భాస్కర్, అలాగే తన బంకులో పనిచేసే సిబ్బందికి సైతం పూలమాలు సాలవాలతో సత్కారాన్ని అందించారు. తాను ఎంత ఎత్తు ఎదిగిన చేసిన మేలు మరువనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు యువత ఐటీడీపీ నాయకులు హనుమంతు నాగేంద్ర రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహరాజ్ జన్మదినం సందర్భంగా కబడ్డీ పోటీలు





**తూర్పుగోదావరి/ గోకవరం ఫిబ్రవరి 11 సూర్య న్యూస్ :** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జన్మదినం సందర్భంగా ఈనెల 13వ తేదీ నుంచి 19 తేదీ వరకు వారం రోజులు పాటు స్థానిక తంటికొండ రోడ్డులోని సీఎండీ ప్రాంగణంలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు సంబంధించిన ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. జగ్గంపేట, రాజనగరం రంపచోడవరం మూడు నియోజకవర్గాల పరిధిలో ఇప్పటివరకు 50 టీమ్ లు రిజిస్ట్రేషన్ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడాకారులు ఈ కబడ్డీ పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఈ పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. పోటీలు అనంతరం గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 25,000, రూపాయలు రెండవ బహుమతి 20,000, మూడోవ బహుమతి 15,000, నాలుగోవ బహుమతి 10,000 రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు.

## సీసీ కెమెరాల ఆధారంగా పర్సును అప్పజెప్పిన దేవస్థానం సిబ్బంది

**మహానంది ఫిబ్రవరి 11 సూర్య న్యూస్ :** మహానంది క్షేత్రంలో విష్ణు గుండం కోనేరు దగ్గర పర్సు పోయిందని భక్తుడు తెలుపగా సీసీ కెమెరాల ఆధారంగా పర్స్ అప్పజెప్పిన



దేవస్థానం సిబ్బంది. భక్తుడు తెలంగాణకు చెందిన నాగిరెడ్డి బాలంపేట వికారాబాద్ జిల్లా పురుషులకు కోనేరు వద్ద పైకం కవరు పోయినదని హెూంగార్డు కోటయ్యకు తెలుపగా వెంటనే సీసీ కెమెరాలు గదికి వెళ్లి కవర్ పడిపోయిన స్థలము నందు పరిశీలించగా విష్ణుగుండం దగ్గరకు వెళ్లి అక్కడ ఉన్న కవరను తెరచి చూడగా అందులో 35 వేల రూపాయలు ఉన్నాయి అనిఈవిషయమైకార్యాలయమునకు వచ్చి ఏ. ఈ ఓ . వై.మధు ఆధ్వర్యంలో పైకం అప్పగించడమైనది. ఏ ఈ ఓ మధు ఆలయ సూపర్డెంట్ అంబటి శశిధర్ రెడ్డి బలంపేటకు చెందిన నాగిరెడ్డి హెూంగార్డు కోటయ్యకు కృతజ్ఞతలు తెలపడం

### మండల తహాశీల్దార్...
# ఫుల్ ఛార్జి ఎప్పుడు వస్తారో

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 11 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణంలో ఉన్న మండల తహాశీల్దార్ కార్యాలయం నిర్వహణ అధికారి అయిన మండల తహాశీల్దార్ సుమారు గత సంవత్సర క్రితం నుండి సూపర్నెంటే ఇన్చార్జి గా కాలం వెల బుచ్చుతున్నారు. జగ్గయ్యపేట మండలం పారిశ్రామికంగా ఎంతో విశిష్ట సంతరించుకుంది, సిమెంట్ ఫ్యాక్టరీలు,కెమికల్ కంపెనీలు మరియు రాజకీయ.నాయకుల హవాలతో తహాశీల్దార్ కార్యాలయానికి ఫుల్ ఛార్జి గా



మండల తహాశీల్దార్ భయపడి రావటం లేదని పుకార్లు చెక్కర్లు చేస్తున్నాయి. తహాశీల్ధార్ కార్యాలయంలో ఇంటి దొంగలే ఉన్నారనే కారణం ఫుల్ ఛార్జి తహాశీల్దార్ రావకపోవడానికి మరొక కారణమై ఉండవచ్చనే అభియోగాలు మరియు భూ ఆక్రమణలు జరిగి ఉన్నాయనే ఆరోపణలు లేకపోలేదు. దీనితో జగ్గయ్యపేట మండలం,పట్టణ ప్రాంతాలలో ప్రజలకు ఇన్చార్జి తహాశీల్దార్ సేవలే అందుబాటులో ఉన్నాయి. దీనితో అసైన్డ్ కమిటీ మీటింగ్ లు సైతం గాలిలో వ్రాతలుగా మారాయి. ఇప్పుడుకైన ప్రభుత్వం ఫుల్ ఛార్జి తో మండలానికి తహాశీల్దార్ ని ఏర్పాటు చేయాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

### బిసి కార్పొరేషన్ సబ్సిడీ రుణాల
# యూనిట్లను పెంచాలి

**ధర్మ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు**

**గుంతకల్లు ఫిబ్రవరి 11 సూర్య న్యూస్ :** బిసి కార్పొరేషన్ సబ్సిడీ రుణాల యూనిట్లను పెంచాలనీ బిసి కార్పొరేషన్ నిర్వహణ అధికారి సుబ్రహ్మణ్యం కి ధర్మ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సంధర్భంగా ధర్మ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు మాట్లాడుతూ అనంతపురం జిల్లా వెనుకబడినటువంటి జిల్లా బీసీలు ఎక్కువ సంఖ్యలో ఉన్నటువంటి జిల్లా నిరుద్యోగులు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు. స్వయం ఉపాధి కల్పించాలన్న



ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్నటువంటి బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల యూనిట్లను మండలానికి 35 చొప్పున కేటాయించడం జరిగింది. ఈ యొక్క కేటాయింపుల వలన చాలామంది నిరుద్యోగులు ఈ అవకాశాన్ని కోల్పోయే అవకాశం ఉన్నది కావున బిసి కార్పొరేషన్ ద్వారా మంజూరైనటువంటి సబ్సిడీ రుణాల యూనిట్లను పెంచి ఒక్కొక్క గ్రామానికి 15 నుంచి 20 మంది లబ్ధిదారులకు సబ్సిడీ ద్వారా రుణాలు ఇచ్చే అవకాశం కల్పించాలని కోరడం జరిగింది. అలాగే ఈ సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు చేసుకోదలచినటువంటి నిరుద్యోగులు అందరూ కూడా కేవలం మూడు రోజులు మాత్రమే గడువు ఉన్నందువలన ప్రతి ఒక్కరు కూడా త్వరగా దరఖాస్తులు చేసుకోవాలని కోరడమైనది.

## పురం విద్యార్థిని జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపిక

**హిందూపురం ఫిబ్రవరి 11సూర్య న్యూస్** స్థానిక పట్టణానికి చెందిన బాలయేసు డిగ్రీ కళాశాలలో బీఎస్సీ రెండవ సంవత్సరం చదువుతున్న కుమారి సూరి సద్మ జాతీయ సమైక్యత శిబిరానికి అర్హత సాధించినట్లు శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్. సమన్వయాధికారి ఆచార్య. మురళీధర రావు తెలిపారు. ఈమె మహారాష్ట్ర లోని కొల్హాపూర్ శివాజీ విశ్వ విద్యాలయం లో ఫిబ్రవరి 16 నుండి 22 వరకు జరిగే జాతీయ సమైక్యత శిబిరంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము నుండి పాల్గొంటుంది.




ఇలాంటి అరుదైన అవకాశం అందుకున్న అమ్మాయిని అభినందిస్తూ కళాశాల ప్రెసిడెంట్ యం. బలరామి రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్. జియావుల్లా ఖాన్, ప్రోగ్రాం అధికారులు అశ్వర్థ నారాయణ, హరీష్ అధ్యాపకులు శివరామిరెడ్డి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పుట్టగొడుగుల్లా బెల్ట్ షాప్ లు..!

**గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు..?...చూసీ చూడనట్లు ఎక్సైజ్ అధికారుల తీరు..!... మద్యం మత్తులో నిరుపేద కుటుంబాలు చిన్నా భిన్నం..!**

**పెద్ద కడుబూర్ ఫిబ్రవరి 11 సూర్య న్యూస్ :** మండల పరిధి గ్రామాలలో బెల్ట్ షాపులు దందా జోరుగా సాగుతుంది. ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా జోరుగా సాగుతున్నాయి. రోజురోజుకు గ్రామాల్లో పుట్టగొడుగుల బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి నిబంధనలకు నిరుద్ధంగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వ షాపుల నుంచే వందల సంఖ్యలో మద్యం బాటిళ్లు బెల్ట్ "దుకాణాలకు తరలుతున్నట్లు నిఘవర్గాలు పేర్కొం టున్నాయి. నాటుసారా మానవేసిన వారికి ప్రభుత్వం స్వయం ఉపాధి మార్గాలతో జీవనోపాధి కల్పిస్తుంటే మరోవైపు బెల్ట్ షాపులు గ్రామాల్లో ప్రజలను మత్తులో ముంచె త్తుతున్నాయి .ఒక్కో గ్రామంలో రెండు నుంచి నాలుగు వరకు బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయి చిన్న గ్రామంలో రెండు నుంచి నాలుగు దుకాణాలు పెద్ద గ్రామాల్లో నాలుగు నుంచి ఆరు వరకు బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం అందచేసే మద్యం




పచ్చని సంసారంలో చిచ్చు పెడుతున్నాయి. దీంతో పొద్దంతా పనిచేసే సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలకు వీధిన పడేస్తున్నారు. అనేకమంది పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు సొంత ఇళ్ళలో పెద్ద ఫ్రిజ్లు పెట్టుకొని ఈ మరీ విక్రయిస్తున్నారు. వైన్ షాపులు యజమా నులు ఆటోల ద్వారా మధ్యాహ్న ఊరు రా సర ఫరా చేస్తున్నారు. మద్యం అధికంగా విక్రయిం చడానికి ప్రభుత్వ ఎక్సైజ్ అధికారుల ద్వారా మద్యం వ్యాపారులపై ఒత్తిడి తీసుకురావడంతో మద్యం వ్యాపారులు ఎక్కువ ధరలకు బెల్ట్ షాపులు పెట్టి అమ్ముతున్నారన్న విమర్శలు ఎక్కువగా వినిపిస్తున్నాయి . గ్రామాల్లో పనికి వెళ్లకుండా పట్టపగలే ఊళ్లో బెల్ట్ షాపులు ఏర్పాటు కావడంతో చాలామంది పనికి వెళ్లకుండా పట్టపగలే తాగుతున్నారు. దీంతో ఎన్నో కుటుంబాలు గొడవలు జరుగుతున్నాయి. రోజురోజుకు మండల పోలీస్ స్టేషన్లో కేసులు పెరిగిపోతున్నాయి .పట్టించుకోవాల్సిన అధికారులు పత్త లేకుండా పోయారు. దీంతో పరిస్థితి దారుణంగా మారింది ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని మండలంలోని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు రోజురోజుకు తనిఖీలు చేసి బెల్ట్ షాపులపై తగు చర్యలు తీసుకుంటారో మరి వేచి చూద్దాం..

సూర్య



# గాడి తప్పుతున్న పోలీస్ వ్యవస్థ..!

### అడ్డదారులు తొక్కుతున్న రక్షకబటులు..?...కాపాడాల్సిన పోలీసులే చిక్కుల్లో పడుతున్న వైనం..!

**నెల్లూరు బ్యూరో ఫిబ్రవరి 11 సూర్య న్యూస్** సైబర్ నేరగాళ్లు ఉన్నారంటూ ప్రచారం చేసే పోలీసులే స్కామ్ లో ఇరుక్కోవడం పై సర్వత్రా విమర్శలు నెలకొన్నాయి.. పదిమందికి చెప్పాల్సిన పోలీసులే పదిమంది పొట్ట కొట్టడం ఏంటి అంటూ పట్టణంలో చర్చకు దారి తీసింది. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం ముసునూరు గ్రామంలో షేర్ మార్కెట్ వ్యాపారం పేరుతో సుమారు 170 కోట్ల రూపాయలు అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఎట్టకేలకు తీగలాగితే డొంక కదిలినట్టు ఈ షేర్ మార్కెట్ వ్యాపారంలో భారీగా పోలీసులు చేతులు మారాయి అంటూ ప్రచారం జరుగుతుంది. ఈ స్కాం కు ప్రధాన సూత్రా దారులుగా మహమ్మద్ సుభాని అనే వ్యక్తి ని గుర్తించారు. డబ్బు పై వ్యామోహమో లేక అతి ఆశ తెలియదు గానీ పోలీసులు ఇందులో చేతులు కలపడం వీరికి సహాయ సహకారాలు అందించడంలో రక్షక బట్టలు లదే పై చెయ్యట.. వందలు కాదు వేల రూపాయలు కాదు లక్షల్లో లావాదేవులు జరిపించారు అనే విమర్శ లేకపోలేదు. కావలి పట్టణం కు చెందిన పోలీసులు ప్రధానంగా ఈ స్కామ్ లో డీఎస్పీ హోదా కలిగిన వ్యక్తులు కూడా ఉన్నారంటూ ప్రచారం ఆశ్చర్యానికి గురి చేసింది. సైబర్ నేరగాల పట్ల అప్రమత్తంగా ఉండాలి అంటూ చెప్పే రక్షకబటులు ఒక్కసారిగా ఈ స్కామ్ లో ఇరుక్కుపోవడంపై సర్వత్రా చర్చించనియంగా మారింది. వివరాల్లోకి వెళ్ళితే ముసునూరు మర్రిచెట్టు గిరిజన కాలనీలో మహమ్మద్ సుభాని అనే వ్యక్తి కోటి రూపాయల భవనంలో కావలి పట్టణము మరియు పరిసరాల ప్రాంతాల నుంచి సుమారు 150 కోట్ల రూపాయలు షేర్ మార్కెట్





వ్యాపారం చేస్తూ వస్తున్నారట. పెద్ద పెద్ద బడా బాబులే కాదు కింద స్థాయి బడ్డీ కొట్టు వ్యాపారాలను కూడా టార్గెట్ గా చేసుకొని లక్షల్లో వసూలు చేశారట. మరికొందరు ఆ నోట ఈ నోట వెళ్లి హీమ్ తరహాలో డబ్బులు వస్తాయి అంటే నమ్మి లక్షల్లో పెట్టుబడి పెట్టారట.. సుభాని అనే వ్యక్తి పోలీసులను టార్గెట్ చేసుకొని గిరిజన అమాయక ప్రజలను కూడా వదలలేదు.. షేర్ మార్కెట్ వ్యాపారం మీద పూర్తిగా అవగాహన ఉందని తాను గతంలో బాంబేలో దీనిమీద ప్రత్యేక కోర్సు నేర్చుకుని దానిలో పూర్తిగా నిష్టాతులై ఉన్నానని దానిలో అధిక ఆదాయాలు తనకు వస్తున్నాయని నమ్మబలికి లక్షల్లో కోట్లలో వ్యాపారం చేశారు. ఆ ఆదాయం మీకు కూడా పంచుతానని చెప్పి మనిషిని బట్టి ఒక్కొక్కరికి లక్ష రూపాయలకి ఐదు శాతం నుంచి 20 శాతం వరకు వ్యక్తిని బట్టి కొంత మందికి 15 రోజులకి కొంతమందికి నెల రోజులకి కొంతమందికి రెండు నెలలకి కొంతమందికి మూడు నెలలకి నగదును చెల్లిస్తున్నట్లు సమాచారం. గత వారం నుంచి కావలి పట్టణంలో హల్చల్ అవుతున్నా ఈ వార్తకు ఒక్కసారిగా బిత్తర పోయింది కావలి పట్టణం. ఇంతటి మనీ స్కాం కావలి పట్టణంలో ఉంది అంటే నమ్మశక్యంగా లేదంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు పట్టణ ప్రజలు . పోలీసులు మాత్రం ఎవరికి ఎటువంటి సమాచారం కూడా అందించడానికి ఇష్టపడటం లేదు.. పైగా ఈ వ్యాపారంలో ఇద్దరు పోలీసులు కీలక పాత్ర వహించినట్లు సమాచారం .గతంలో ఇటువంటి కేసులు ఎన్నో జరిగినా బాధితులకు రికవరీ చేసినట్లు ఎక్కడ కూడా సాక్షాలు లేవు. ఈ కేసులో బాధితులు కట్టిన నగదు ఏం చేస్తారు? కోర్టుకి కడతారా బాధితులకి పంచుతారా లేక ఎక్కడ డబ్బు అక్కడ ఎవరికి దొరికింది వారు రాజకీయ నాయకులు కానీ పోలీసులు కానీ తొక్కేస్తారా అనేది కావలి పట్టణ ప్రజలలో తీవ్ర చర్చినియాంశం అయింది. బాధితులు చూడటానికి సాధరణ వ్యక్తులు లాగా ఉన్నా ఒక్కొక్కరు పది లక్షలు 20 లక్షలు 50 లక్షలు కట్టామని రూరల్ స్టేషన్లో ఫిర్యాదులు ఇస్తుంటే ముక్కున వేలు వేసుకునే పరిస్థితి ఏర్పడింది. కావలి రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ రాజేశ్వరరావుకు ఈ కేసును అప్ప చెప్పినట్లుగా తెలుస్తుంది. ఏమేరకు బాధితులకు న్యాయం చేస్తారో వేచి చూద్దామని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటివరకు ఈ కేస్ పై జిల్లా ఉన్నత అధికారులు ఎవరూ స్పందించకపోవడంతో అనుమానా నెల్లూరు జిల్లాలోని కావలి పోలీసులకు సవాల్ గా మారినాయి కేసు ఏ విధంగా చేదిస్తారు అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు కావలి పట్టణ ప్రజలు.

## రంగ రాజన్ పై దాడి అమానుషం

**వీహెచ్ పీ అర్చక పురోహిత్ సహ ప్రముఖ్ ఓరుగంటి సురేష్ ఖండన**



**బూర్గంపాడు ఫిబ్రవరి 11 సూర్య న్యూస్ :** రామరాజ్యం పేరుతో చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్. రంగరాజన్ పై దాడి చేయడాన్ని విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్పీ) అర్చక పురోహిత్ సహ ప్రముఖ్ ఓరుగంటి సురేష్ కుమార్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం మండలంలోని సారపాక ప్రధాన కేంద్రంలో గల సాకేతపురి ఆంజనేయ స్వామి వారి ఆలయంలో విలేఖర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ... రామ రాజ్యం పేరుతో రౌడీయిజం చేస్తూ అరాచకాలకు పాల్పడుతోన్న వారిని ఉపేక్షించేదిలేదని చెప్పారు. రాముడి పేరును బద్నామ్ చేస్తూ అరాచక అనాగరిక కార్యక్రమాలకు పాల్పడటం దుర్మార్గమన్నారు. వారు చేసే ఆగడాలకు రాముడి పేరును వాడుకుంటూ రామ రాజ్యమని చెప్పడం క్షమించని నేరమని చెప్పారు. రాముడి భక్తుల మనోభావాలను దెబ్బ తీసే చర్య అన్నారు. కొందరు ప్రజల్లో ఉన్న హిందుత్వ భావాన్ని ఈ విధంగా దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఇలాంటి వారి పట్ల పోలీసులు, ప్రజలు రాజకీయ పార్టీలు అందరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇటువంటి దుర్మార్గపు చర్యలు, అరాచక శక్తుల పట్ల ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. రంగరాజన్ పై జరిగిన దాడిని దేవాలయ, అర్చక, సామాజిక సంస్కరణ వ్యవస్థలపై, యావత్ హిందూ సమాజంపై జరిగిన దాడిగా వీహెచ్పీ భావిస్తున్నదని తెలిపారు. దాడికి పాల్పడ్డ సంఘ విద్రోహక శక్తులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. సనాతన ధర్మ పరిరక్షకు అవమానం కలిగించిన దోషులను హిందూ సమాజం ఏనాటికి క్షమించదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల శ్రీ సీతారాముల పుణ్య క్షేత్రమైన భద్రాచలంలో పీడీఎస్ యు విద్యార్థి సంఘం నిర్వహించిన సమావేశానికి ఆంధ్రప్రదేశ్ కు చెందిన రమేష్ పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సభల్లో శ్రీరాముని, రామాయణాన్ని కించపరిచే విధంగా మాట్లాడితే నోరు మెదపక పోవడం బాధాకర విషయమన్నారు. రంగరాజన్ పై జరిగిన హత్యాయత్నంపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటుచేసి పూర్తి స్థాయి విచారణ జరిపించాలని, నిందితులను ప్రోత్సహిస్తోన్న సంఘ విద్రోహక శక్తులను చట్ట ప్రకారం ఉక్కు పాదంతో అణచివేసే చర్యలు పోలీసులు వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రంగరాజన్ కు తగిన భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని విశ్వ హిందూ పరిషత్ తరపున కోరారు.

## రోడ్డు ప్రమాదంలో యువకునికి గాయాలు

**చిప్పగిరి ఫిబ్రవరి 11 సూర్య న్యూస్** మండల కేంద్రమైన చిప్పగిరిలో ఆలూరు గుంతకల్ రోడ్డు నందు ఉన్న పెట్రోల్ బంక్ వద్ద జరిగిన ప్రమాదంలో యువకునికి గాయాలయ్యాయి. అందిన





సమాచారం మేరకు బిల్లోన గ్రామానికి చెందిన రమేష్ (31) అనే యువకుడు గుంతకల్ నుండి బిల్లోనకు వెళ్తున్న సమయంలో పెట్రోల్ బంక్ సమీపాన గొర్రెలు అడ్డు రావడంతో అదుపుతప్పి కింద పడ్డ యువకునికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ఒకే గొర్రె మృతి చెందింది. ప్రమాదాన్ని గమనించిన వారు 108కి కాల్ చేయడంతో గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రికి గాయపడిన యువకుడ్ని తరలించారు.

## పాణ్యం చెంచు కాలనీలో 167 గృహాలు మంజూరు

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ఫిబ్రవరి 11సూర్య న్యూస్** ప్రధానమంత్రి జన్‌మన్ పథకం కింద చెంచు గిరిజన లబ్ధిదారులు గృహాలు నిర్మించుకునేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం పాణ్యం మండల కేంద్రంలోని చెంచు కాలనీని స్థానిక శాసన సభ్యురాలు గౌరు చరిత రెడ్డి తో కలిసి కలెక్టర్ సందర్శించారు. హౌసింగ్ పీడీ హరిహర గోపాల్,



డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, హౌసింగ్ అధికారులు తదితర పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్‌మన్ పథకం కింద పాణ్యం చెంచు కాలనీలో 167 గృహాలు మంజూరు అయ్యాయని మంజూరైన లబ్ధిదారులు గృహాలు నిర్మించుకునేందుకు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. ఒక్కో గృహ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 2.39లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తోందన్నారు. పొదుపు లక్ష్మి గ్రూపుల్లో ఉన్న మహిళలకు 35,000 నుండి లక్ష రూపాయల వరకు గృహాలు నిర్మించుకునేందుకు రుణ సౌకర్యం కల్పిస్తుందని కలెక్టర్ తెలిపారు. పాణ్యం చెంచు కాలనీలో ఇప్పటికే 10 ఇళ్ల నిర్మాణాలు చేపట్టారని... మరో పది గృహాలకు ఎమ్మెల్యే గారితో కలిసి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గృహాలు మంజూరు అయిన ప్రతి ఒక్కరు ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. చెంచు కాలనీలో ఇల్లు నిర్మించుకుంటే రోడ్లు, కాలువలు, త్రాగునీటి వసతి, వీధిలైట్లు తదితర మౌలిక సదుపాయాలన్నీ కల్పించడం జరుగుతుందన్నారు. ఆధార్ లేని కాలనీవాసులకు ఆధార్ ఇప్పించే మార్గం ఏర్పాటు చేస్తానని కలెక్టర్ తెలిపారు.

## శ్రీమత్ చౌడేశ్వరి దేవి జ్యోతిర్మహోత్సవాలకు సర్వం సిద్ధం

**కృష్ణా /పెడన బ్యూరో ఫిబ్రవరి 11సూర్య న్యూస్ :** పట్టణంలో శ్రీ మత్ చౌడేశ్వరి దేవి జ్యోతిర్మహోత్సవాలు ఈ నెల 11 వ తేదీన తెల్లవారు జామున 4:30 నిముషములకు ఆన పూజతో మొదలుకుని 13 వ తేదీన అమ్మవారి నగరోత్సవంతో ఈ ఉత్సవాలు ముగుస్తాయి. ఈ జ్యోతిర్మహోత్సవాలను పురస్కరించుకొని చలువ పందిళ్ళను వేసి వాటికి వివిధ రకాల పూలతో



యువకులు ఉత్సాహంగా అలంకరణ చేయడం వలన ఉత్సవాలలో ఈ అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. అంతేకాకుండా శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారిని విద్యుత్ దీపాలతో అలంకరణ చేయడంతో ఉత్సవ శోభ మరింత ఆకర్షణగా నిలుస్తుంది. అనంతరం 11వ తేదీన తెల్లవారుజామున మంగళ వాయిద్యాలతో పూజ చేయు దంపతులు (ఊటుకూరి ఏక నాథ్ సుధీర్ కుమార్ మరియు హేమ కనకదుర్గ నాగరాణి దంపతులు),ఉత్సవ కమిటీ వారు, దేవ బ్రాహ్మణులు అందరూ కలిసి ఆన పూజా కార్యక్రమానికి బయలుదేరుతారు. ఈ ఆన పూజ ద్వారా ఉత్సవాలు ప్రారంభించడానికి సంకేతంగా పిలుస్తారు. ఈ ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు అతి ముఖ్యమైన ఘట్టం అలుగుసేవ. ఈ అలుగుసేవ అంటే అమ్మవారు మహిషాసుర సంహారం అనంతరం జ్యోతి రూపంలో దేవ బ్రాహ్మణలకు అమ్మవారు దర్శనం ఇస్తుందని ప్రగాఢ విశ్వాసం .ఐదుపడగల నాగాభరణంలో స్వచ్ఛమైన నేతితో వేద పండితులు, పూజ చేయు దంపతులు ఆ జ్యోతిని వెలిగిస్తారు. అనంతరం దేవ బ్రాహ్మణులు జ్యోతి రూపంలో ఉన్న అమ్మవారిని దర్శించిన పిమ్మట ఈ అలుగు సేవ మహోత్సవంలో దేవ బ్రాహ్మణులు కత్తులతో ఒళ్ళంతా కోసుకున్నట్లు మనకు కనిపిస్తారు. పరమాత్మ అయినా అమ్మవారికి ఆత్మర్పణ చేసుకోవడంగా భావిస్తారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇలా చేయడం వెనుక కూడా ఒక కథ ఉంది. ఆదిలో దేవాంగులు కొత్తవారికి యుద్ధ క్రీడాలలో భయాన్ని పోగొట్టడానికి ఈ అలుగు సేవను ఒక సంకేతంగా ఉపయోగించుకున్నారని చెబుతుంటారు. అమ్మవారికి స్వదేహ రక్త తర్పణం చేయడం అంటే యుద్ధంలో తగిలే దెబ్బలకు ఓర్పును కలగజేస్తుంది అని బావం. ఈ అలుగు సేవ ఒక రకంగా వీర పూజతో సమానం అని దేవ బ్రాహ్మణులు భావిస్తారు. ఈ అలుగు సేవా కార్యక్రమం ముగిసిన తరువాత రెండు రోజులు వేల మంది భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ వారు తెలియజేశారు. అన్న సమారాధన అనంతరం సాయంత్రం శ్రీ చౌడేశ్వరి దేవిని నగరోత్సవంలో భాగంగా అలంకరించి హంస వాహనంలో అమ్మవారు పట్టణమంతా వివిధ రకాల వేషాధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీత విభావరితో అత్యంత కోలాహాలంగా ఈ నగరోత్సవం నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అశేష భక్తజనులు పాల్గొని శ్రీ చౌడేశ్వరి దేవిని భక్తిశ్రద్ధలతో ఈకార్యక్రమాన్ని ముగిస్తారు.

### ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి

**పేరాబత్తుల విజయం ఖాయం :ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**22- 23 డివిజన్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం**

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 11 సూర్య న్యూస్:** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం



ఖాయమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ధీమా వ్యక్తం చేశారు. నగరంలోని 22 - 23 డివిజన్లలో పేరాబత్తులకు మద్దతుగా పరిశీలకులు బోళ్ల వెంకటకృష్ణ ప్రసాద్, కూటమి నాయకులు అత్తి సత్యనారాయణ తదితరులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్లలను కలుసుకుని కరపత్రాలు అందజేసి పేరాబత్తులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రాజశేఖర్ గెలిచి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. మీ అమూల్యమైన ఓటును ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజ్ఞానవంతుడు పేరాబత్తుల రాజశేఖరానికి వేయాలని గ్రాడ్యుయేట్లను కోరారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపునకు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా పోటీలో ఉన్న రాజశేఖర్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. అత్తి సత్యనారాయణ మాట్లాడుతూ రాజమండ్రి అర్బన్‌లో సుమారు 17280 ఓట్లు ఉన్నాయన్నారు. రాష్ట్ర విభజన రోజుల్లో కంటే గత వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ నష్టపోయిందన్నారు. గత పాలకులు చూపిన నష్టాల వలన అప్పు తీసుకొచ్చి అప్పు తీర్చే పరిస్థితి నేడు లేదన్నారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. ప్రచారానికి ముందుగా క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు.

## చేనేత కార్మికులు మోసపోవద్దండి

**అధికారిక సమాచారం లేనిది ఎవరికి ఎటువంటి జిరాక్స్ ఇవ్వవద్దు:ఏడి శ్రీనివాసరెడ్డి**

**యాడికి ఫిబ్రవరి 11 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని పలు కాలనీలలో సెంట్రల్ స్కీం ద్వారా అమౌంట్ వస్తుంది అని చెప్పి ఆధార్ జిరాక్స్, అకౌంటు జిరాక్స్,వీవర్ కార్డు జిరాక్స్



మరియు 100 రూపాయలు డబ్బులు తీసుకుని కలెక్ట్ చేస్తున్నారన్న సమాచారం మూడు రోజులుగా యాడికి లోని వివిధ వాట్సప్ గ్రూపులలో హల్చల్ చేస్తోంది. ఈ క్రమంలో అనంతపురం చేనేత జౌళి శాఖకు సూర్య న్యూస్ ప్రతినిధి ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి సమాచారం అడగగా అటువంటి స్కీం ఏదీ లేదని చేనేత కార్మికులు ఎవరు జిరాక్సు మరియు అమౌంటు ఇవ్వవద్దని అలా ఇచ్చిన వారు ఎవరైనా ఉంటే జిరాక్సు మరియు అమౌంటు వెనక్కి తీసుకోవాలని ఏడి శ్రీనివాసరెడ్డి తెలియజేయడం జరిగింది. అటువంటి పథకాలు ఏవైనా ఉంటే మేమే మీ ఊరికి వచ్చి సమాచారం తెలిపి డైరెక్ట్ గా మేమే జిరాక్స్ లు తీసుకుంటామని, అనధికారికంగా ఎవరికి ఎటువంటి జిరాక్సు మరియు అమౌంట్ ఇవ్వవద్దని ఏడిఓ పోలా శ్రీనివాసులు తెలియజేయడం జరిగింది. చేనేత కార్మికులు ఎవరూ కూడా అనధికారికంగా జిరాక్స్ లు ఇవ్వవద్దని ఏడి ఆఫీస్ తరపున తెలియజేశారు.

## ఇంటర్నెట్ ఆన్‌లైన్ లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సైబర్ మోసాల బారిన పడకుండా సురక్షితమైన ఇంటర్నెట్ పద్ధతులను వినియోగించాలి**

**విక్రమసింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య విజయభాస్కర్‌రావు**

**నెల్లూరు ఫిబ్రవరి 11 సూర్య న్యూస్** యువత ఇంటర్నెట్ లావాదేవీలను అత్యంత అప్రమత్తంగా సురక్షితంగా వినియోగించుకోవాలని విక్రమ సింహపురి యూనివర్శిటి ఉపకులపతి ఆచార్య యస్. విజయ భాస్కర్ రావు అన్నారు. మంగళవారం వెంకటాచలం మండలం కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ సూచనల మేరకు వి ఎస్ యు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, ఎన్ ఐసి సంయుక్త ఆధ్వర్యంలో సేఫర్ ఇంటర్నెట్ డే-2025 (సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగం)పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వీసీ ఆచార్య విజయ భాస్కర్‌రావు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ రోజురోజుకి పెరుగుతున్న ఇంటర్నెట్ ఆన్‌లైన్ వినియోగంతో ప్రయోజనాలతో పాటు సైబర్ నేరాలు కూడా ఎక్కువవుతున్నాయన్నారు. నేటి ఆధునిక సాంకేతిక ప్రపంచంలో ఇంటర్నెట్ అనేది మన జీవనగమనంలో ఒక భాగంగా మారిపోయిందన్నారు. ఇంటర్నెట్ వినియోగం వల్ల ప్రయోజనాలతో పాటు నష్టాలు కూడా





ఎక్కువగా వున్నాయని, ముఖ్యంగా ఆన్‌లైన్ నగదు లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రపంచంలోని అత్యంత ఎక్కువగా యూపిఐ నగదు లావాదేవీలు మన దేశంలోనే జరుగుతున్నాయన్న వీసీ, ఓటీపీ, డెబిట్, క్రెడిట్ కార్డుల సివివి నెంబర్లు, మన వ్యక్తిగత పాస్‌వర్డ్‌లు, యూజర్ ఐడిలు అత్యంత భద్రంగా ఉంచుకోవాలన్నారు. ఆన్‌లైన్ లావాదేవీలను పలుసార్లు ధ్రువీకరించుకున్న తరువాతనే చేయాలన్నారు. యువత అందరూ కూడా ఆన్‌లైన్ ద్వారా సులభంగా వచ్చే డబ్బులకు ఆశపడి సైబర్ మోసాల బారినపడుతున్నారని, వీటిపట్ల అవగాహనతో జాగ్రత్తగా వుండాలన్నారు. అన్ని లావాదేవీలను సురక్షితమైన పద్ధతుల్లోనే చేయాలని, వీటిపై అందరికి అవగాహన కల్పించాలని సూచించారు. తొలుత ఎన్ఐసి సమాచార అధికారి వి.సురేష్ బాబు సైబర్ మోసాల పట్ల విద్యార్థులకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఫేక్ వెబ్‌సైట్లు, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ యాప్‌లు, ఆన్‌లైన్ మోసాల బారినపడకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, సైబర్ మోసాలను ఎలా గుర్తించాలి, సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగ పద్ధతులు మొదలైన అంశాలపై క్లుప్తంగా విద్యార్థులకు వివరించారు. జిల్లా లీడ్‌బ్యాంకు మేనేజర్ పి.శ్రీకాంత్ ప్రదీప్‌కుమార్, సైబర్ క్రైం ఎస్ఐ పి.శ్రీనివాసరెడ్డి ఆన్‌లైన్ మోసాలను విద్యార్థులకు విపులంగా వివరించే ప్రయత్నం చేశారు. సైబర్ నేరగాళ్లు బ్యాంకు నుంచి మాట్లాడుతున్నట్లు ఫోన్ చేసి ఓటీపీలు, బ్యాంకు అకౌంటర్, సీవీవీ నెంబర్లు తెలివిగా అడుగుతారని, వీరిపట్ల జాగ్రత్తగా వుండాలని, వీటిని ఎవరికి చెప్పవద్దన్నారు. ఏదైనా అనుమానం వస్తే వెంటనే 1930 నెంబరుకు లేదా బ్యాంకును సంప్రదించాలని సూచించారు. ఫోన్‌చేసి లాటరీ వచ్చిందని, బహుమతి గెలుచుకున్నారని కొంతమొత్తం ట్యాక్సులు కడితే మీకు డబ్బులు ఇస్తామని జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా వుండాలన్నారు. యువత అందరూ సులభంగా వచ్చే డబ్బుకు ఆశపడితే ఊహించని పరిణామాలతో నష్టపోయి మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులుపడాల్సి వస్తుందన్నారు. అలాగే తెలియని నెంబర్ల ద్వారా వచ్చే కాల్స్ వల్ల ఇతరులతో వీడియోకాల్స్ మాట్లాడడం, వ్యామోహాలకు లోన్కైతే సైబర్‌నేరగాళ్లు మన జీవితాలను నాశనం చేస్తారని, వీటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కె. సునీత, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొ. అందె ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.విజయలక్ష్మి, అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఎం.హుస్సేనయ్య, జిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ అధికారి కె.సదారావు, జిల్లా నెహ్రూయువకేంద్రం అధికారి ఎ.మహేంద్రరెడ్డి, ప్రముఖ కవి పెరుగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నియోజవర్గంలో కొన్నాళ్ల పాటు గ్రామస్థులు చికెన్, గుడ్లు తినవద్దని సూచన

**కోళ్ల మృత్యువాత ఘటనలో ప్రజలెవరూ ఆందోళన పడొద్దు**

**కోళ్లకు వైరస్ సోకకుండా అధికార బృందం తగు జాగ్రత్తలు చేపట్టింది :శాసనసభ్యులు బత్తుల బలరాం**

**తూర్పుగోదావరి/ సీతానగరం ఫిబ్రవరి 11 సూర్య న్యూస్:** మండలం మిర్తిపాడు గ్రామంలో కోళ్లు మృత్యువాత పడ్డాయన్న ఘటనపై నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్పందించారు. ఈ అంశంపై కలెక్టర్ పి. ప్రశాంతి తో చర్చించానని ప్రజలెవరూ భయాందోళనకు గురవ్వాల్సిన అవసరం లేదని అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. చనిపోయిన కోళ్లను గొయ్యి తీసి పూడ్చి పెట్టే కార్యక్రమాన్ని అధికారులు పూర్తి చేశారని పేర్కొన్నారు. మిగిలిన కోళ్లకు వైరస్ సోకకుండా అవసరమైన ముందు జాగ్రత్తలను అధికారులు ఎప్పటికప్పుడు తీసుకుంటున్నారని భరోసానిచ్చారు. గ్రామంలో, ఫౌల్ట్రీ సంబంధిత ప్రదేశాల్లో అధికారులు శానిటేషన్ ప్రక్రియ చేపట్టారని తెలిపారు. ప్రాథమిక చికిత్స అందించేందుకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. దయచేసి కొన్నళ్ల పాటు గ్రామస్థులు చికెన్, గుడ్లు తినవద్దని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల సూచించారు. వైరస్ సోకిన కోళ్లను తగిన జాగ్రత్తలతో పూడ్చిపెట్టాలని, వాటి






తరలింపులో అత్యంత సురక్షిత మార్గాలను అనుసరించాలని ఆదేశించారు. చనిపోయిన కోళ్లను ప్రజలకు విక్రయించవద్దని హెచ్చరించారు. కోళ్లకు ఎలాంటి అనారోగ్య లక్షణాలు కనిపించినా వెంటనే వైద్య అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే, వైరస్ మరింత వ్యాప్తి చెందకుండా ఫారాలు, ఫీడ్ స్టోరేజీ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముందు జాగ్రత్తలు తీసుకుంటే నివారణ సాధ్యమన్నారు. త్వరలోనే ముందస్తు టీకాను వేసి కోళ్లలో వ్యాధి నిరోధక శక్తిని పెంచేందుకు ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటు న్నామని ఎమ్మెల్యే కోరారు.